సంగీత మేరు శిఖరాలు
రూ॥ 120/-
పేజీలు: 138


నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్), హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

జూన్‌లో 1.95 లక్షల కోట్లకు చేరిన జిఎస్‌టి వసూళ్లు
శ్రీరాముడు, రాజ్యాంగం రెండింటికీ బిజెపి ద్రోహం
వాణిజ్య ఎల్‌పిజి ధర తగ్గింపు
07

సంపుటి 09, సంచిక: 212 | గురువారం | 02-07-2026 | ఖమ్మం
Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## బద్లావ్ జరూరీ హై

● సెప్టెంబర్ 1న రామ్‌లీలా మైదానంలో సిపిఐ భారీ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ
● ఐక్యంగా మార్పు తెద్దామని సిపిఐ పిలుపు




**న్యూఢిల్లీ:** దేశంలో నాయకత్వంతో పాటు సామాజిక పరిస్థితుల్లో మార్పునకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పిలుపునిచ్చింది. ఉద్యోగాలు, ధరల తగ్గుదల, ఎంఎస్‌ఎస్‌పికి హామీ, నాణ్యమైన వైద్యం, విద్య, కార్మికుల హక్కులు, మహిళలకు రిజర్వేషన్, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఏకమవుదామంటూ పిలుపు ఇచ్చింది. మార్పు రావాల్సిందేనని, ఇందుకోసం కలిసి పనిచేద్దామని పేర్కొంది. మార్పు కోసం దేశవ్యాప్త ప్రచారోద్యమానికి సిద్ధమైంది. ఆగస్టు 6 నుంచి 15వ తేదీ వరకు పెద్దఎత్తున నిర్వహించబోతోంది. ఇందుకోసం ఢిల్లీలోని సిపిఐ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి 'బద్లావ్ జరూరీ హై' పోస్టరును సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అధికారికంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు పి.సంతోశ్ కుమార్, డాక్టర్ బాలచంద్ర కాంగో, డాక్టర్ గిరీశ్ శర్మ, అనీరాజా, కె.రామకృష్ణతోపాటు జాతీయ కార్యవర్గ సభ్యుడు దినేశ్ చంద్ర వర్షినే పాల్గొన్నారు. సెప్టెంబరు 1న రామ్ లీలా మైదానంలో బద్లావ్ జరూరీ హై ర్యాలీని నిర్వహించబోతున్నారు. ఈ ర్యాలీ దేశ నలు మూలల నుంచి అనేక వర్గాల వారిని ఒకే వేదికపైకి తేనున్నది. కార్మిక, కర్షక, యువజన, మహిళా లోకం ఏకతాటిపైకి వచ్చేలా ప్రచారోద్యమం సాగనున్నది. అధిక ధరలు, అదుపు కాని నిరుద్యోగం, పేట్రేగిన మత విభజన ప్రయత్నాలకు తోడు క్షీణిస్తున్న ప్రభుత్వ విద్య, ఆరోగ్య వ్యవస్థలు... ప్రశ్నపత్రాల లీకులు, ఎంఎస్‌పికి చట్టబద్ధత, మహిళా రిజర్వేషన్ల అమలు, దళిత ఆదివాసీలకు న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ విలువల పరిరక్షణ పునరుద్ధరణ తదితర అంశాలే అజెండాగా ప్రచారోద్యమాన్ని సిపిఐ సాగించబోతోంది. ఇదే క్రమంలో ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా తరువాయి 8లో



# ప్రతి ఇంటికీ పట్టా ప్రతి కుటుంబానికీ ఇల్లు

## రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షపార్టీల ధర్నాలు

● గుడిసెల కూల్చివేతలు ఆపాలి.. పేదలకు పట్టాలు, ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ ● నినాదాలతో దద్దరిల్లిన కలెక్టర్ కార్యాలయాలు ● జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాల అందజేత : హనుమకొండలో పలువురి అరెస్టు
● కార్యక్రమాల్లో పాల్గొన్న సిపిఐ, సిపిఐ(ఎం),సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎంసిపిఐయు, ఎస్‌యుసిఐ (సి) నేతలు, కార్యకర్తలు



భద్రాద్రి కలెక్టరేట్ వద్ద...

### కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం


హనుమకొండలో...

ప్రజాపక్షం/హైదరాబాద్/కొత్తగూడెం/హనుమకొండ

ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదల గుడిసెల కూల్చివేతలను తక్షణమే నిలిపివేసి, అర్హులైన వారందరికీ భూ పట్టాలు, పక్కా ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట భారీ ధర్నాలు నిర్వహించారు. పేదల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, గృహ హక్కును పరిరక్షించాలని, నిర్వాసితులైన కుటుంబాలకు వెంటనే న్యాయం చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వామపక్ష పార్టీల నేతలు ముక్త కంఠంతో ఖండించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గుడిసెవాసులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో కలెక్టర్ కార్యాలయాలు దద్దరిల్లాయి. ధర్నా అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్లకు వామపక్షాల నేతలు విజ్ఞాన పత్రాలు అందజేశారు. హన్మకొండ జిల్లా కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. కాగా, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పేదలకు గూడు కల్పించేవరకు లాల్ జెండా పార్టీలు ప్రారంభించిన పోరుబాట, లక్ష్యం నెరవేరేవరకు ఆగబోదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తరువాయి 8లో



## 10న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని . ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా తరువాయి 8లో


హనుమకొండ కలెక్టరేట్ వద్ద...


మహబూబాబాద్‌లో...

## 2 – 3 ఎకరాలకు రైతు భరోసా

10.68 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.1,590.02 కోట్లు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకం కింద రెండో విడత నిధులను బుధవారం విడుదల చేసింది. 2 నుంచి 3 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన 10.68 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,590.02 కోట్లను నేరుగా జమ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, తరువాయి 12లో

# ఊహాజనిత బడ్జెట్ వద్దు

● వాస్తవికత ఆధారంగా రూపొందించుకోవాలి ● అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన
● వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అను గుణంగా బడ్జెట్‌ను రూపొందించుకోవాలని, భూసేకరణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనని, ఆదాయ సమీకరణకు సంబంధించి 'చేజింగ్ సెల్'ను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రబడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలను సాధించాలంటే ఆదాయ తరువాయి 8లో



## 'బాబ్లీ' గేట్లు ఎత్తివేత

ప్రజాపక్షం / నిర్మల్

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరీవాహక ప్రాంతమైన మహారాష్ట్ర ధర్మాబాద్ తాలూకాలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లను అధికారులు ఎత్తివేశారు. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతీ ఏటా జులై 1వ తేదీ నుంచి అక్టోబర్ 28వ తేదీ వరకు నాలుగు నెలల పాటు బాబ్లీ ప్రాజెక్టు నీటిని దిగువన ఉన్న తరువాయి 8లో

## రైతు, నిరుద్యోగంపై చర్చకు ఎక్కడైనా సిద్ధమే

ఎవరొస్తారో.. రండి గణంకాలతో సహా తప్పులు బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా : కెటిఆర్




ప్రజాపక్షం/హైదరాబాద్

రైతు, నిరుద్యోగ విషయంలో వరంగల్ చౌరస్తా, హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తా ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని, ఈ చర్చకు సిఎం రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీ లేదా 'ఎవరొస్తారో ..రండి' గణంకాలతో సహా తప్పులను బయటపెట్టకపోతే, పరిపాలన వైఫల్యాలను నగ్నంగా నిలబెట్టకపోతే, తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని తరువాయి 12లో

## రాష్ట్రంపై నితిన్ నబీన్ విష బీజం

● తెలంగాణలో బిజెపికి గెలిచే అవకాశమే లేదు
● 'సర్' ఓట్ల తొలగింపు ప్రక్రియగా మారింది
● టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శ



ప్రజాపక్షం/హైదరాబాద్

ఓట్ల జత కోసం చేపట్టిన 'సర్' ప్రస్తుతం ఓట్ల తొలగింపు కార్యక్రమంగా మారిందని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. సిబిఐ, ఇడి, ఎన్నికల కమిషన్‌ను కేంద్రంలోని బిజెపి తన గుప్పిట్లో పెట్టుకుని ఆ సంస్థలను బిజెపి అనుబంధ సంస్థగా వాడుకుంటున్నదని మండిపడ్డారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ తరువాయి 12లో






## సిపిసి 105వ వార్షికోత్సవ వేడుకలు

11 కోట్లకు చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం

**బీజింగ్ :** చైనా కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించి 2026వ సంవత్సరం నాటికి 105 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా చైనాలో అన్ని ప్రాంతాలలో ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సారథ్యంలో కూడా బీజింగ్‌లో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లో ఒక ప్రత్యేకమైన ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను ఈ ఎగ్జిబిషన్‌లో కళ్ళకు కట్టినట్టు కనిపించాయి. గడచిన 105 సంవత్సరాలలో చైనా సాధించిన ప్రగతిని ఈ ఎగ్జిబిషన్‌లో కళ్ళకు కట్టారు. మార్క్స్, తరువాయి 12లో

# పేదవాడి జీవితానికి 'హామీ' ఎక్కడ?

గ్రామీణ భారతదేశంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంగా కాకుండా, కోట్లాది పేద కుటుంబాలకు ఆకలి, నిరుద్యోగం, వలసల నుంచి రక్షణ కల్పించే సామాజిక భద్రతా వ్యవస్థగా చూడాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ కుటుంబాలకు ఏడాది పొడవునా పని దొరకదు. అలాంటి సమయంలో ప్రభుత్వం కల్పించే ఉపాధి వారికి జీవనాధారంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో 'విబి జి రామ్ జి' బుధవారం (జులై ఒకటి) నుంచి అమల్లోకి వచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం ఉపాధి దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు దేశవ్యాప్తంగా కనీస వేతనాన్ని రూ.300గా నిర్ణయించింది. సగటు రోజువారీ వేతనం రూ.327.40కు పెరిగింది. రూ.95 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మార్పులు స్వాగతించదగినవే. అదనంగా 25 రోజుల ఉపాధి నిజంగా లభిస్తే గ్రామీణ కుటుంబాలకు కొంత ఆదాయం పెరుగుతుంది. మహిళలకు గ్రామ స్థాయిలోనే ఉపాధి లభించడం, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులు కొనసాగడం గ్రామాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుంది. అయితే పేదల జీవిత వాస్తవాలను పరిశీలిస్తే సమస్య పరిష్కారం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని స్పష్టమవుతుంది. నేటి పరిస్థితుల్లో రోజుకు రూ.300 లేదా రూ.327 వేతనం ఒక కుటుంబానికి సరిపోతుందా? గత కొన్నేళ్లలో నిత్యావసర వస్తువులు, వంట గ్యాస్, విద్యుత్, వైద్యం, విద్య, రవాణా ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి కొనుగోలు శక్తి క్రమంగా తగ్గిపోయింది. వేతనం పెరిగినప్పటికీ జీవన వ్యయం అంతకంటే వేగంగా పెరగడంతో పేదల ఆర్థిక పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించడం లేదు. రోజుకు సగటు రూ.327 చొప్పున 125 రోజులు పని చేసినా ఒక కుటుంబానికి సంవత్సరానికి సుమారు రూ.41 వేల ఆదాయం మాత్రమే లభిస్తుంది. మిగిలిన రోజుల ఉపాధి ఎలా లభిస్తుంది? భూమిలేని వ్యవసాయ కూలీలకు సీజన్‌లో మాత్రమే పని ఉంటుంది. మిగతా కాలంలో అప్పులు చేయడం, వలస వెళ్లడం లేదా నిరుద్యోగంతో ఉండడం తప్ప మరో మార్గం ఉండదు. అందువల్ల ఉపాధి దినాలు పెరగడం మాత్రమే గ్రామీణ పేదరికానికి పూర్తి పరిష్కారం కాదు.

ఇక్కడ మరో ముఖ్యమైన అంశం వేతనాల సకాల చెల్లింపు. గతంలో అనేక ప్రాంతాల్లో కార్మికులు పని చేసిన తరువాత నెలల తరబడి వేతనాల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. పేద కుటుంబం రోజువారీ ఆదాయంపైనే ఆధారపడి జీవిస్తుంది. వేతనాలు ఆలస్యం అయితే అప్పులు చేయాల్సి వస్తుంది. కాబట్టి ప్రభుత్వం ప్రకటించిన హామీలు ఆచరణలో కూడా సమర్థంగా అమలు కావాలి. కొత్త చట్టంలో పని కోరిన ప్రతి అర్హ కుటుంబానికి సమయానికి ఉపాధి లభించే విధానం కొనసాగాలి. గ్రామ పంచాయతీల పాత్ర బలహీనపడకుండా స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసే స్వేచ్ఛ ఉండాలి. అదే సమయంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు పనిస్థలాల్లో తాగునీరు, విశ్రాంతి, చిన్నపిల్లల సంరక్షణ వంటి సౌకర్యాలు కల్పించడం అవసరం.

ఉపాధి హామీ పథకం శాశ్వత ఉపాధికి ప్రత్యామ్నాయం కాదు. గ్రామీణ పరిశ్రమలు, పాడి పరిశ్రమ, చేపల పెంపకం, ఆహార ప్రాసెసింగ్, చేతివృత్తులు, సూక్ష్మ పరిశ్రమలు అభివృద్ధి చెందితేనే ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రతి ఏడాది వేతనాలను సవరించే విధానాన్ని అమలు చేయడం ద్వారా గ్రామీణ కార్మికుల కొనుగోలు శక్తిని కాపాడవచ్చు. ప్రభుత్వం చేపట్టిన వేతన పెంపు, ఉపాధి దినాల పెంపు, అధిక నిధుల కేటాయింపు వంటి చర్యలు గ్రామీణ సంక్షేమం దిశగా ఒక ముందడుగే. అయితే పెరుగుతున్న జీవన వ్యయం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, రూపాయి కొనుగోలు శక్తి క్షీణత వంటి సమస్యలతో పోలిస్తే ఇవి ఇంకా సరిపోవడం లేదు.

గ్రామీణ పేదలు కోరుకునేది కేవలం కొద్దిరోజుల ఉపాధి కాదు. గౌరవప్రదమైన జీవనం, స్థిరమైన ఆదాయం, పిల్లలకు విద్య, కుటుంబానికి ఆరోగ్య రక్షణ, అప్పులేని జీవితం. ఏటా కోటి ఉద్యోగాల హామీతో, యువతను ఆకర్షించి, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పుష్కర కాలంగా ఈ దిశగా కనీస ప్రయత్నాలు కూడా చేయడం లేదు. కొవిడ్ నుంచి కృత్రిమ మేధస్సు వరకూ అనేకానేక కారణాలతో ప్రైవేటు ఉద్యోగాలు సైతం ఆవిరవుతున్నాయి. చదువుకున్న వారు సైతం స్వగ్రామాలకు తెరలి వెళుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం వారికి అండగా ఉండాలి. గ్రామీణాభివృద్ధికి యువ శక్తిని వినియోగించుకోవాలి.

ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు ఉండాలి. పర్యావరణ మార్పుల కారణంగా వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు దెబ్బతింటున్న వేళ, కనీస ఉపాధి రోజులను కనీసం 200 రోజులకు పెంచాలి. ఇలాంటి చర్యలు తీసుకోకుండా, నామమాత్రపు పెంపు వల్ల ఒరిగేది ఏమీ లేదు. ఆర్భాటపు ప్రకటనలను విడిచిపెట్టి, లేని అభివృద్ధిని ఉన్నట్టు కనికట్టు చేయడం మానుకొని, వాస్తవాలకు అనుగుణంగా కేంద్రం చర్యలు చేపట్టాలి. ఉపాధి హామీ నిజంగానే 'జీవన హామీ'గా మారాలంటే వేతనాలను జీవన వ్యయానికి అనుగుణంగా నిర్ణయించడం, సకాలంలో చెల్లించడం, ఏడాది పొడవునా గ్రామీణ ఉపాధి అవకాశాలను విస్తరించడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అత్యంత అవసరం. అప్పుడే వికసిత్ భారత్ లక్ష్యం గ్రామీణ పేదల జీవితాల్లో కూడా నిజమైన అభివృద్ధిగా ప్రతిఫలిస్తుంది. ఇప్పుడు కంటితుడుపు చర్యలు కాదు... శాశ్వత పరిష్కారాలు అవసరం. కనీసం సుదీర్ఘ కాలానికి ఉపయోగపడే నిర్ణయాలు వెలువడాలి.

గ్రామీణ భారతాన్ని బలోపేతం చేయడానికి నిర్దిష్టమైన ప్రణాళికలు చేపట్టి, పటిష్టంగా అమలు చేయాలి. సూక్ష్మ స్థాయిలో మార్పులు లేకుండా, దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందనడం అతిశయోక్తి మాత్రమే. సగటు జీవికి భవిష్యత్తు శూన్యమే.




## వారి ప్రాణాలతో పోలిస్తే నా ఇబ్బందులు పెద్దవి కావు

నేను బాగానే ఉన్నాను, బిపి తక్కువగా ఉందని డాక్టర్ చెప్పారు, అందుకే నీళ్లు, ఉప్పు కొద్దిగా ఎక్కువ తీసుకుంటాను. షుగర్ స్థాయి 66కి పడిపోయింది. కీటోసిస్ ప్రక్రియ మొదలయ్యాక శరీరం కొవ్వులను ఇంధనంగా వాడుకోవడం ప్రారంభిస్తుంది. సుదీర్ఘ ఉపవాసంలో శరీరం కండరాలు, అవయవాలను కూడా వినియోగించుకోవడం వల్ల మరణం సంభవించే ప్రమాదం ఉంది, కానీ నా పరిస్థితి ఇంకా అంత తీవ్రమైన దశకు చేరలేదు. నా బరువు 2 కిలోలు తగ్గింది... అంటే రోజుకు సుమారు 650 గ్రాముల చొప్పున తగ్గడం సాధారణమే. తమ ప్రాణాలను అర్పించిన 20 మందికి పైగా విద్యార్థులు, గత సెప్టెంబర్‌లో లద్దాఖ్‌లో మరణించిన ఐదుగురు యువకులతో పోలిస్తే, నేను పడుతున్న ఇబ్బందులు ఏమాత్రం పెద్దవి కావు.

\- జంతర్‌మంతర్‌లో నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్




## అంతరిక్షంలో గుర్తించని ఎగిరే వస్తువులు ఉన్నాయా!

అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టివీ సీరియల్స్‌ను చూస్తున్న మనం ఎన్నడూ గుర్తించని వస్తువులను అంతరిక్షంలోంచి రావడం లేదా ఎగిరిపోవడం చూస్తున్నాం, ఉత్సుకతతో తిలకించి ఆశ్చర్య పోతున్నాం. అంతరిక్షంలో మానవ సంబంధం లేని గ్రహాంతరవాసులకు చెందిన ఫ్లయింగ్ సాసర్స్ లేదా డిస్కులను చూశామని చెప్పే వ్యక్తులను గూర్చి వింటున్నాం. ఇలాంటి మానవుడు ఇప్పటి వరకు 'గుర్తించని ఎగిరే వస్తువు'లను అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్ లేదా యుఎఫ్ఒ అని పిలుస్తూ, పలు పరిశోధనలు చేస్తున్నాం. 02 జూలై 1947 రోజున న్యూమెక్సికో సమీపాన రూజ్వెల్ యుఎఫ్ఒ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్ కావడం జరిగిందని, ఇది గ్రహాంతరవాసులకు చెంది ఉండవచ్చని ప్రచారం చేస్తూ ప్రతి ఏట 02 జూలై రోజున యుఎఫ్ఒ దినం పాటించుట ఆనవాయితీగా మారింది.

**ప్రపంచ యుఎఫ్ఒ దినం కార్యక్రమాలు:**

2020 ఏప్రిల్‌లో అమెరికన్ రక్షణ శాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని, భూమి ప్రమేయం లేని, అంతరిక్షంలో ఎగిరే వస్తువులను గురించి కొన్ని ఆసక్తికర విషయాలను బయట పెట్టడం జరిగింది. ప్రపంచ యుఎఫ్ఒ దినం వేదికగా గ్రహాంతరవాసులు లేదా వస్తువుల పట్ల అవగాహన కల్పించడం, వీటికి సంబంధించిన సినిమాలు లేదా టివీ సీరియల్స్ చూడడం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు/డాక్యుమెంటరీలను చూపడం, వాటి గురించి చర్చించడం, పరిశోధనలు కొనసాగించడం లాంటివి ఏర్పాటు చేయవచ్చు.

ఇప్పటికీ యుఎఫ్ఒల పట్ల కచ్చితమైన రుజువులు లేనప్పటికీ, అవి ఉన్నాయనే భావనలు మాత్రం ప్రచారంలో ఉన్నాయి. ఏలియన్, ఈటీ, మెన్ ఇన్ బ్లాక్, ది థింగ్ లాంటి సినిమాలను చూస్తే యుఎఫ్ఒ ల పట్ల కొంత అవగాహన కలుగవచ్చు.

**(02 జులై ప్రపంచ గుర్తించబడని ఎగిరే వస్తువుల (యుఎఫ్ఒ) దినం సందర్భంగా)**

# ఉద్యమాల ఉధృతికి
# 29న కార్మికులు, రైతుల జాతీయ సదస్సు



అమర్‌జీత్ కౌర్
ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) జనరల్ కౌన్సిల్ సమావేశం 2026 జూన్ 1 నుండి 3 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్‌లో జరిగింది. ఈ సమావేశానికి 22 రాష్ట్రాలు, వివిధ పారిశ్రామిక సమాఖ్యలు, సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 246 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచ పరిస్థితి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆర్‌ఎస్‌ఎస్ – బిజెపి ప్రభుత్వ విధానాల కారణంగా ఎదురయ్యే ప్రమాదాల గురించి కౌన్సిల్ నివేదిక పేర్కొంది.

భారతదేశం ఆర్థిక పరిస్థితి మొత్తంగా క్షీణించిందని కౌన్సిల్ పేర్కొంది. ప్రభుత్వ రుణం వేగంగా పెరుగుతోందని, ఆర్థిక వృద్ధి తగినన్ని ఉపాధి అవకాశాలను కల్పించడంలో విఫలమైందని విమర్శించింది. ముఖ్యంగా విద్యావంతులైన యువతలో నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో ఉందని నివేదిక సూచించింది. నిరుద్యోగులలో అధిక శాతం 20–29 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పట్టభద్రులే ఉన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో యువత నిరుద్యోగం చాలా తీవ్రంగా ఉంది.

కార్మిక శక్తి భాగస్వామ్యం గణనీయంగా తగ్గింది. పెరుగుతున్న జీవన వ్యయాల కారణంగా, కనీస జీవన ప్రమాణాలను పాటించడం కోసం చాలామంది కార్మికులు ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు చేయవలసి వస్తోందని, లేదా అధికంగా ఎక్కువ గంటలు పనిచేయవలసి వస్తోందని కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇంటి ఖర్చులకు వేతనాలు సరిపోకపోవడంతో, ఎక్కువ శాతం కార్మికులు రెండవ ఉద్యోగం కోసం వెతుకుతున్నారని సూచించే అధ్యయనాలను నివేదిక ఉటంకించింది. అర్హత కలిగిన యువతను నియమించుకోకుండా, మంజూరైన పోస్టులను ప్రభుత్వం తొలగిస్తుండడాన్ని ఎఐటియుసి కౌన్సిల్ తీవ్రంగా విమర్శించింది. రైల్వేరంగంలో పెద్ద ఎత్తున పోస్టులను రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వరంగ సంస్థలలో లక్షలాది ఖాళీలు ఉన్నాయని నివేదిక ఎత్తిచూపింది.

సురక్షితమైన ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు ఉద్యోగాలు, ఔట్‌సోర్సింగ్, నిర్ణీత కాల ఉద్యోగాలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపింది. అదే సమయంలో, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ. అమ్మకాలు కొనసాగుతూ, ఆర్థిక స్వావలంబనను బలహీనపరుస్తూ, స్థిరమైన ఉపాధి అవకాశాలను తగ్గిస్తున్నాయి. దేశవ్యాప్తంగా నోయిడా, మానేసర్, భివాడి, నీమ్రానా, పితంపూర్, బరౌని, పానిపట్, సూరత్, ఇతర పారిశ్రామిక ప్రాంతాలతో సహా పారిశ్రామిక కేంద్రాలలో ఇటీవల జరిగిన కార్మిక అశాంతికి సంబంధించి అత్యంత ముఖ్యమైన చర్చలు జరిగాయి.

క్షీణిస్తున్న జీవన పరిస్థితులు, స్తంభించిపోయిన వేతనాలు, పెరుగుతున్న ఇంధన ధరలు, అభద్రతతో కూడిన ఉపాధి, కార్మిక హక్కుల నిరాకరణ వంటి కారణాలతో ఈ నిరసనలు వెల్లువెత్తినట్లు కౌన్సిల్ భావించింది. పారిశ్రామిక కార్మికులలో అధిక శాతం మంది వలస కార్మికులు, వీరికి ప్రాథమిక సేవలు పరిమితంగా అందుబాటులో ఉండడంతో క్లిష్టపరిస్థితులలో జీవిస్తున్నారు.

అధిక వేతనాలు, ఎనిమిది గంటల పనిదినాలు, ఓవర్‌టైమ్ పరిహారం వంటి విషయాలపైనే ఎక్కువగా కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. పని ప్రదేశంలో భద్రత, సామాజిక భద్రతా సౌకర్యం, వేతనంతో కూడిన సెలవులు, జాబ్ కార్డులు, పేస్లిప్‌లు, పనిలో గౌరవం కోరుతున్నారు. కార్మికుల నిరసనలపై




అరెస్టులు, పోలీసు చర్యలు, చట్టపరమైన అణచివేత ద్వారా స్పందిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాల అధికారులను కౌన్సిల్ నివేదిక విమర్శించింది.

పారిశ్రామిక కేంద్రాలలో క్షీణిస్తున్న పని, జీవన పరిస్థితుల కారణంగా కార్మికులు తమ సొంత రాష్ట్రాలకు తిరిగి వెళుతున్నారని, తద్వారా రివర్స్ మైగ్రేషన్ (వెనక్కి వలస వెళ్తున్న) సంకేతాలు కనిపిస్తున్నాయని కౌన్సిల్ గుర్తించింది. దీనికి సూరత్ వస్త్ర పరిశ్రమను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో వలస కార్మికులు తమ ఉద్యోగాలను వదిలిపెట్టినట్లు నివేదికలు వచ్చాయి. కార్మికుల అంతర్లీన సమస్యలను పరిష్కరించకుండా వదిలేస్తే, ఇటువంటి పరిణామాలు విస్తృత ఆర్థిక అంతరాయాలను సృష్టించగలవని నివేదిక హెచ్చరించింది. ప్రభుత్వరంగ విమానయాన నిర్వహణ సేవల్లో పని చేస్తున్న ఫిక్స్‌డ్ టర్మ్ ఇంజనీర్లు ఇటీవల ఎదుర్కొంటున్న కష్టాల గురించి కౌన్సిల్ చర్చించింది. చాలా సంవత్సరాలుగా అత్యంత నైపుణ్యం, బాధ్యతాయుతమైన పని చేస్తున్నప్పటికీ, ఈ కార్మికులు శాశ్వత ఉద్యోగులతో పోలిస్తే తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు, నాసిరకమైన ఉపాధి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి వివక్ష ఆర్థిక వ్యవస్థ అంతటా కార్మికులను ప్రభావితం చేస్తున్న ఒక విస్తృత ధోరణిని ప్రతిబింబిస్తుందని కౌన్సిల్ పేర్కొంది.

నాలుగు కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలన్న డిమాండ్‌ను ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ పునరుద్ఘాటించింది. ఈ చట్టాలు సామూహిక బేరసారాల హక్కులను, కార్మిక రక్షణలను బలహీనపరుస్తాయని పేర్కొంది. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా భారత కార్మిక సదస్సును ఏర్పాటు చేసి, కార్మిక సంఘాలతో అర్థవంతమైన చర్చలు జరపాలని పిలుపునిచ్చింది. కార్మికులు, రైతులు, యువత, మహిళలు, ప్రజాస్వామ్యం, శాంతి, సామాజిక న్యాయానికి సంబంధించిన అనేక జాతీయ, అంతర్జాతీయ సమస్యలను చర్చించిన ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ 29 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

**ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాలు**


కార్మిక హక్కుల పరిరక్షణ, యుద్ధం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకత, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, ఉపాధి కల్పన, ప్రభుత్వ రంగ బలోపేతం, సార్వత్రిక సామాజిక భద్రత, రైతులు – వ్యవసాయ కార్మికులకు మద్దతు. విద్య– ఆరోగ్య సంరక్షణ విస్తరణ. లౌకిక, రాజ్యాంగ విలువల పరిరక్షణ.

కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రస్తుత పరిస్థితిలో సామూహిక పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని మండలి పిలుపునిచ్చింది. ఇది కార్మిక సంఘాల మధ్య ఐక్యత, కార్మికులు, రైతుల మధ్య బలమైన సమన్వయం ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ప్రస్తుత కాలంలోని అత్యంత ముఖ్యమైన సానుకూల పరిణామాలలో ఒకటి కార్మిక–రైతు ఐక్యత అని కౌన్సిల్ కొనియాడింది.

ఈ కూటమిని బలోపేతం చేసేందుకు, భవిష్యత్ పోరాటాల కోసం ఒక ఉమ్మడి వ్యూహాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో జులై 29న కార్మికులు, రైతుల జాతీయ సదస్సు కోసం ప్రణాళికలను మండలి ఆమోదించింది. కార్మికులు, రైతులు, యువత, మహిళలు, ప్రజాస్వామ్య శక్తుల మధ్య విస్తృత ఐక్యత కోసం పిలుపునిస్తూ ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ ముగిసింది.

ప్రజలు తమ హక్కులను కాపాడుకోవాలని, ప్రైవేటీకరణ, కార్పొరేట్ ఆధిపత్యాన్ని ప్రతిఘటించాలని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలని, సమానత్వం, గౌరవం, న్యాయం, శాంతి, సామాజిక పురోగతి కోసం పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని కోరింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కులు, ఆర్థిక సమానత్వం ఆధారంగా సమాజాన్ని నిర్మించాలనే తమ నిబద్ధతను మండలి పునరుద్ఘాటించింది.


# తప్పుదారి పడుతున్న సాంకేతిక పరిజ్ఞానం



సుంకవల్లి సత్తిరాజు
9704903463

విజ్ఞానాన్ని విచక్షణతో వినియోగించాలనే జ్ఞానం నశించడంతో సాంకేతిక ప్రపంచం అడ్డదారుల్లో పయనిస్తున్నది. అర్థవంతమైన విజ్ఞానమే ప్రపంచ మనుగడను పది కాలాల పాటు నిలబెడుతుంది. విజ్ఞానం వలన విధ్వంసం జరిగితే, ఇక అలాంటి విజ్ఞానాన్ని విస్మరించవలసిందే. అణ్వాయుధాల వలన ప్రపంచం ఎప్పుడు ఎలాంటి పరిస్థితుల్లోకి మారుతుందో చెప్పలేం. ప్రస్తుతం పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచాన్ని చమురు, గ్యాస్ సంక్షోభంలోకి నెట్టింది. రష్యా–ఉక్రెయిన్ల మధ్య సంవత్సరాల తరబడి జరుగుతున్న యుద్ధం వలన ఉభయ దేశాలు భారీగా నష్టపోవడమే కాకుండా, ప్రపంచం తీవ్రమైన ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటున్నది. పెరిగిన శాస్త్ర విజ్ఞానం ప్రజలకు మేలు చేయాలి.. కాని ఇలా ప్రజల జీవితాలను విధ్వంసం చేయకూడదు. గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని, సమాజాన్ని సంస్కరించుకోవాలి. అక్షరాలు దిద్ది, పుస్తకాలను చదివి, అహరహం శ్రమించి అనుభవాలను పాఠాలుగా నేర్చుకుని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా జీవిత సాగరాన్ని నెట్టుకొచ్చే ఓర్పు, నేర్పు గతించిన తరాలకు పుష్కలంగా ఉండేది. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో డబ్బుంటే చాలు సౌకర్యవంతమైన జీవితం మన స్వంతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జీవితాలను, భారంగా, అసౌకర్యంగా నెట్టుకొచ్చే కాలం గతించింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్ ఫలితాలు అరచేతిలో ప్రపంచాన్ని మనముందు సాక్షాత్కరింప చేస్తున్నాయి. నేటి ప్రపంచాన్ని సైన్స్ మరియు టెక్నాలజీ శాసిస్తున్నాయి. సైన్స్ ను టెక్నాలజీని విభజించి చూడలేము. సైన్స్ అనే మహా వృక్షానికి చెందిన ఫలమే టెక్నాలజీ.

నేడు ప్రపంచం ఇంతగా అభివృద్ధి చెందడానికి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానమే కారణం. అనేక రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు వ్యవస్థలన్నీ టెక్నాలజీ సాయంతో నడుస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీ అనేక అద్భుతమైన ఫలితాలకు ఆలవాలంగా మారింది. విద్య, వైద్య, ఇంజనీరింగ్, కళా సాంస్కృతిక రంగాలు టెక్నాలజీ వలన వినూత్నమైన రూపం సంతరించుకున్నాయి. అనేక వ్యాధులకు చికిత్స నందించడంలోను, శస్త్ర చికిత్సల్లోను సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగ పడుతున్నది. విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, ల్యాప్ టాప్‌లు అందుబాటులోకి రావడంతో నేర్చుకునే ప్రక్రియ సులభతరంగా మారింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో సరికొత్త మార్పులొచ్చాయి. నేర పరిశోధనలో టెక్నాలజీ పాత్ర కీలకంగా మారిం ది. సమాచార వ్యవస్థ స్వరూప స్వభావాలు మారిపోయాయి. ఇంటర్నెట్‌లో సకల సమాచారం లభ్యమవుతున్నది.




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యంత వేగంగా విస్తరించే అవకాశముంది. ఇప్పటికే ఎఐ ప్రకంపనలు మొదలయ్యాయి. అనేక అంతర్జాతీయ సంస్థలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ గడించడానికి కృత్రిమ మేథను ప్రవేశ పెడుతున్నాయి. సైన్స్ ను, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో మంచి చెడుల విచక్షణ అవసరం. ఇప్పటికే సాంఘిక మాధ్యమాలు హోరెత్తి పోతున్నాయి. విద్యార్థులు, యువతతో పాటు విద్యాధికులు, పెద్దలు సైతం సోషల్ మీడియా కబంధ హస్తాల్లో చిక్కుకుని, వాటికి దాసోహమై మానవ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ వలన అనేక యూట్యూబ్ ఛానళ్ళను ప్రజలు యథేచ్ఛగా చూడగలుగుతున్నారు. మెయిన్ స్ట్రీమ్ ఛానళ్ళ కంటే యూట్యూబ్ ఛానళ్ళ ప్రభావమే అధికంగా కనిపిస్తున్నది.

అసభ్యకరమైన కంటెంట్ యువత జీవితాలను నాశనం చేస్తున్నది. అనేక ఫోర్న్ సైట్లు అందుబాటులోకి వచ్చాయి. ధనార్జనే ధ్యేయంగా భావించి విలువలకు తిలోదకాలిస్తూ, నగ్న సంస్కృతిని ప్రోత్సహిస్తూ, బ్లాక్ మెయిలింగ్ పద్ధతులకు పాల్పడడం వలన సమాజంలో ఆటవిక ప్రవర్తన పెరిగి పోయే అవకాశాలు ఏర్పడ్డాయి. మహిళలను, బాలికలను బెదిరిస్తూ, బాధిస్తూ, మానసిక, లైంగిక హింసలకు గురిచేస్తున్న వారిని శిక్షించడం కష్టసాధ్యంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే మోసాలే మానవ నైజంగా మారి, హింసా ప్రవృత్తి పెరిగే పోయే అవకాశముంది. ఆన్‌లైన్ గేమింగ్ ప్రక్రియలు వ్యసనంగా మారిపోతున్నాయి. కల్పితాలతో కూడిన కంటెంట్‌తో మానవ జీవితాలు అల్లకల్లోలమయ్యే పరిస్థితులకు సైన్స్ అండ్ టెక్నాలజీ కారణం కారాదు.

ఎన్ని విజయాలు సాధించినా, ప్రపంచం వైజ్ఞానికంగా ఎంతగా ముందుకు దూసుకుపోతున్నా, శాస్త్రవేత్తల పరిశోధనలు ఆగలేదు. అనేక విషయాలపై నేటికీ విస్తృతంగా పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో మనిషి మృత్యువును కూడా జయించగలడేమో అనే నమ్మకం కలుగుతున్నది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ఈ నిజానికి బలం చేకూర్చుతున్నాయి. మనిషి ఆయుష్షును పెంచడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. 'ఏజ్ రివర్సింగ్ ప్రాసెస్' ఎలాంటి సత్ఫలితాలనిస్తుందో వేచి చూడాలి. మానవ కణాలను, శరీర అవయవాలను మార్చి, ఎలాంటి రోగాలు లేకుండా మనిషి వందలాది సంవత్సరాలు జీవించడం కోసం పరిశోధనలు జరుగుతున్నాయి. మనిషి మెదడులో మైక్రో చిప్ అమర్చడానికి జరుగుతున్న ట్రయల్స్ గురించి, చిప్ ట్రాన్స్ ప్లాంటేషన్ ప్రక్రియ గురించి వింటుంటే మానవ జీవితాలు భవిష్యత్తుల్లో ఎలాంటి మార్పులు సంతరించుకుంటాయో ఊహించుకోవడానికే భయం కలుగుతుంది. మానవ మేథస్సుకు కృత్రిమ మేథస్సు తోడుకావడం భవిష్యత్ పరిణామాలపై ఆసక్తితో పాటు,భయోత్పాతం కలగడం సహజం.

భూగోళంపై కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. భూఉపరితలం వేడెక్కి పోతున్నది. నదులు, ఇతర జలరాశులు అంతరించే ప్రమాదం పొంచి ఉంది. శీతల దేశాల్లో కూడా అధిక ఉష్ణోగ్రతల వలన తీవ్రమైన పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంది. రసాయనాలతో నిండిన ఆహారాన్ని భుజిస్తూ, కృత్రిమమైన జీవన శైలితో, అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, నిరంతరం ఔషధాలను ఉపయోగిస్తూ, జీవశ్చవాల్లా బ్రతుకీడ్చే పరిస్థితులకు కారణం ఏమిటి?విజ్ఞానం పెరిగి, వినాశనానికి దారితీస్తే, మానవ మనుగడ అసాధ్యం. మానవ అవసరాలకు కావలసిన సహజ వనరులు తరిగి పోతున్నాయి. భూగర్భ సంపదను విచక్షణారహితంగా వాడేస్తున్నాం. సముద్రాలను కలుషితం చేస్తున్నాం. ప్రయోగాల పేరుతో అంతరిక్షాన్ని ఒక డంపింగ్ యార్డ్‌లా మార్చేస్తున్నాం. ప్రకృతిని విధ్వంసం చేసి, భూగోళాన్ని మృతగోళంగా మార్చే విధంగా మన ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రోబోల శకం రాబోతున్నది. మానవ ప్రమేయం లేని 'మర మనుషుల లోకం' ఆవిర్భవించబోతున్నది. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలే.

కాలచక్ర పరిభ్రమణ ప్రక్రియలో భాగంగా ఈ ప్రపంచం అనేక మలుపులు తిరిగింది. అనేక మార్పులకు లోనై, నిరంతరం ఏదో ఒక కొత్తదనాన్ని తనలో ఇముడ్చుకుని, ముందుకు సాగుతున్నది. అయితే మనతో పాటు ఈ భూగ్రహంపై నివసిస్తున్న ఇతర జీవరాశులు మాత్రం కేవలం ఆహారం కోసం మాత్రమే అన్వేషిస్తూ, యథావిధిగా జీవిస్తూ, గతిస్తున్నాయి. మనకంటే భౌతికంగా బలమైన కొన్ని జంతువులు, బలహీనమైన పక్షిజాతులు, క్రిమి కీటకాలు, జలచరాలు, కంటికి కనిపించని సూక్ష్మ జీవులు, భూగ్రహంపై ఏర్పడుతున్న మార్పులను తట్టుకోలేకపోతున్నాయి. ఎన్నో జీవరాశులు ఇప్పటికే అంతర్ధానమై పోయాయి. మనుషుల మాదిరిగా కాలాలకతీతంగా నిలబడగలిగే శక్తి సామార్థ్యాలు ఇతర జీవుల్లో లేకపోవడమే వాటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారింది. మానవ ఆలోచనలు, మేథస్సు కారణంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం విస్తరించింది.

'సైన్స్ అండ్ టెక్నాలజీ' ప్రభావంతో నేడు మనమంతా ఎంతో సౌకర్యవంతంగా జీవిస్తున్నాం. ఇలాంటి అనుకూల పరిస్థితులను కాదనుకుని, జంతువుల్లా జీవించాలనుకోవడం జంతు ప్రవృత్తిని అలవరచుకుని, మానవ నాగరికతకు, మానవ జీవన విధానంలోని విశిష్టతకు దూరంగా జరగాలనుకోవడం, కేవలం ఏదో విధంగా బ్రతికేయడానికే మార్గాలను అన్వేషించడం దేనికి సంకేతం? పెరిగిన విజ్ఞానం మెరుగైన జీవితాలకు సోపానం కావాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ' వినియోగం మనతో పాటు మనతో మమేకమై జీవిస్తున్న ఇతర జీవరాశుల మనుగడకు ప్రమాదకరంగా పరిణమించకూడదు. ప్రస్తుత వైజ్ఞానిక ఆవిష్కరణలు మనిషిని మృత్యుంజయుడిగా మారుస్తాయో, మృత్యువుకు ఎరగా వేస్తాయో కాలమే సమాధానం చెప్పాలి.

## ఆగస్టు 6 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా

# సిపిఐ రాజకీయ ప్రచార కార్యక్రమం

- దేశం ఎదుర్కొంటున్న బహుముఖ సంక్షోభాలపై ప్రజాసమీకరణ
- సెప్టెంబరు 1వ తేదీన ఢిల్లీలో ఎర్ర జెండాలతో పార్టీ కార్యకర్తల ప్రధాన ర్యాలీ
- ప్రచార పోస్టర్ విడుదల



**న్యూఢిల్లీ :** రాజ్యాంగం,ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థలకు ఎదురవుతున్న బెదిరింపులు,ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచారం చేస్తుంది. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థకు ఎదురవుతున్న బెదిరింపులను ప్రతిఘటించేందుకు ప్రజాసమీకరణ చేస్తామని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా చెప్పారు. న్యూఢిల్లీలో బుధవారం ఆయన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, ఈ రాజకీయ ప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా గ్రామాలు,సెమీ–అర్బన్ ప్రాంతాలు,నగరాలలో ప్రదర్శనలు, బహిరంగసభలు,సదస్సులు,ప్రజాసమూహాతో సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,గ్రామీణ ప్రజల కష్టాలు, ఆవేదనలతోపాటు సమాఖ్య వ్యవస్థ, విద్య,ఎన్నికల సం స్కరణలు వంటి అంశాలకు సంబంధించి దేశం ఎదుర్కొంటున్న స మస్యలను ప్రధాన అంశాలుగా ఈ రాజకీయ ప్రచారంలో ప్రజలముందుకు తీసుకువస్తామన్నారు. సెప్టెంబరు ఒకటో తేదీన దేశ రాజధాని ఢిల్లీలో సిపిఐ కార్యకర్తలు,మద్దతుదారులు ఎర్ర జెండాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తారని ప్రకటించారు. సామాజికన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ,స్వాతంత్ర్యం,సౌభ్రాతృత్వం,లౌకిక ప్రజాస్వామ్యవ్యవస్థలపై పార్టీ వైఖరిని ఢిల్లీలో జరిగే ప్రధాన ర్యాలీలో ప్రధానాంశంగా ప్రజల ముందుకు తీసుకువస్తామన్నారు. ఈ ప్రచార ర్యాలీకి సంబంధించిన పోస్టరును కూడా పార్టీ విడుదల చేసింది. సిపిఐ రాష్ట్ర శాఖలు ప్రాంతీయ సమస్యలను కూడా ఈ రాజకీయ ప్రచారంలో ప్రజల ముందుకు తీసుకువస్తాయని డి.రాజా చెప్పారు. 'దేశానికి పెద్ద సవాలు,చాలా కలవరపరచే పరిస్థితి వచ్చింది, దేశం ఇప్పుడు బహుముఖ సంక్షోభాలను ఎదుర్కొంటోంది, వీటిల్లో ఆర్థిక సంక్షోభం,రాజకీయ సంక్షోభం, సామాజిక,సాంస్కృతిక సంక్షోభాలు ప్రధానమైనవి'' అని చెప్పారు. ''ఇప్పుడు మనం ప్రజలవద్దకు వెళ్ళి సమస్యలు వివరించడం, వారికి చేరువ కావడం, వారిని దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు వ్యతిరేకంగా సమీకరించడం అనివార్యమైన విషయం,ఇది తప్పని పరిస్థితి, వారికి అన్నీ వివరంగా తెలియజేయాలి, జాతిని,గణతంత్ర వ్యవస్థను,రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలకు సమస్యలు వివరించి వారిని సమీకరించాలి'' అన్నారు. ఈ పూర్వరంగంలో బిజెపి నాయకత్వంలోని కేంద్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆయన విమర్శలు చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేశాయన్నారు. దేశం లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, అదేసమయంలో ప్రజల కొనుగోలు శక్తి రాను రాను క్షీణిస్తోందన్నారు. ''మోదీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తున్నారు, గొప్పలు చెబుతున్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ దయనీయమైన స్థితికి చేరుకుంది, ముఖ్యంగా దేశంలో నిరుద్యోగం,యోగ్యతకు తగినవిధంగా ఉద్యోగాలు, ఉపాధి లభించకపోవడం ఆందోళన కలిగించే ప్రధానాంశంగా ముందుకు వచ్చింది, ప్రత్యేకించి యువతరం ఈ సమస్యను ఎదుర్కొంటోంది'' అని విమర్శించారు. గ్రామీణ ఉపాధి కూడా కొరవడిందని కేంద్రాన్ని విమర్శిస్తూ, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం బలహీన పరచిందన్నారు. పట్టణ ఉద్యోగ హామీ పథకం అమలు చేయాలని యువతరం నుండి డిమాండ్ వస్తోందని, ప్రస్తుతం ఉన్న గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాన్ని కేంద్రం బలహీనపరుస్తోందని అన్నారు. ''ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉపసంహరించింది, కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు దానిని అమలు చేసినాగానీ ఆ భారీన్ని స్థాని క ప్రభుత్వాలే భరించవలసి వస్తోంది, కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చకుండా చేతులు దులిపేసుకుంది,బాధ్యతల నుండి వైదొలగింది'' అని విమర్శించారు.

### రాష్ట్రాల అధికారాలు బలహీన పరుస్తున్న మోదీ

సమాఖ్య వ్యవస్థ గురించి డి.రాజా మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం రాష్ట్రాలకు ఉన్న అధికారాలను బలహీనపరుస్తోందన్నారు. సహకార–పోటీతత్వంతో కూడిన సమాఖ్య వ్యవస్థ గురించి మోదీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని, కానీ అవన్నీ ఇప్పుడు ఆచరణలో ఎక్కడా కనిపించడంలేదన్నారు. ''దేశంలో ఎక్కడా సహకారంగానీ, సమాఖ్య వ్యవస్థగానీ కనిపించడంలేదు'' అన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పన్నుల వసూళ్ళలో తమకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాను చెల్లించాలని రాష్ట్రాలు కోరుతున్నాయని, కానీ మోదీ రూపాయి కూడా ఇవ్వడంలేదన్నారు. అదేవిధంగా జ మ్మూ కశ్మీరుకు రాష్ట్రహోదాను పునరుద్ధరించాలన్న భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్‌ను ఆయన పునరుద్ఘాటించారు. అదేవిధంగా ఢిల్లీ,పుదుచ్చేరీల రాష్ట్ర హోదా గురించి కూడా ప్రస్తావించారు. విద్యారంగంపై మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో కేంద్రం తీవ్ర వివాదాల్లో చిక్కుకుందని, కీలకమైన పరీక్షల విధానాన్ని సక్రమం గా అమలు చేయలేకపోయిందన్నారు. దేశ విద్యారంగం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉందని, కానీ కేంద్ర ప్రభుత్వ మే దానిపై పూర్తిగా పెత్తనం చెలాయిస్తూ, రాష్ట్రాలకు అవకాశం ఇవ్వకుండా వాటి మాట చెల్లనీయకుండా చేస్తోందని విమర్శించారు. దేశంలో పరీక్షల విధానాన్ని వికేంద్రీకరించాలని, పరీక్షల నిర్వహణపై రాష్ట్రాలకు నిర్ణయాధికారం ఉండాలన్నారు. ఉమ్మడి పౌర చట్టం విషయంలో కూడా దేశంలో ఏకాభిప్రాయం లేదని, కానీ కేంద్ర ప్రభుత్వం దానిని ముందుకు తీసుకువచ్చి అందరిమీద రుద్దుతోందన్నారు. అంబేద్కర్ కూడా ఈ విషయాన్ని చెప్పారని గుర్తుచేశారు.

### మనదేశంపై ట్రంప్ పెత్తనం,మోదీ మౌనం


విదేశాంగ విధానంపై డి.రాజా మాట్లాడుతూ, రష్యా నుండి భారత్ చేసుకుంటున్న చమురు దిగుమతులపై ట్రంప్ వ్యాఖ్యలను విమర్శించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నిస్తున్నాయన్నారు. ''ఆయన అమెరికా అధ్యక్షుడు కావొచ్చు, మనది సార్వభౌమాధికారదేశం,కానీ ఆయన మనకు ఆదేశాలు జారీ చేస్తున్నాడు, మన ప్రధానమంత్రి నోరు తెరవకుండా మౌనం పాటిస్తున్నారు, ఆయన నోరు తెరచి నిరసన తెలియజేయడంలేదు'' అని విమర్శించారు. ఆగస్టు ఆరోతేదీన జపాన్ నగరం హిరోషిమా పై అమెరికా బాంబులు వేసిందని, ప్రస్తుత ప్రపంచం అల్లకల్లో పరిస్థితుల్లో ఉందని, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచ సంఘర్షణల ను కూడా గట్టిగా ఉద్ఘాటించి చెబుతూ, హిరోషిమా వార్షికోత్సవా న్ని పురస్కరించుకుని సిపిఐ దేశవ్యాప్తంగా ప్రజా సమీకరణకు రాజకీయ ప్రచారం ప్రారంభిస్తుందని చెప్పారు. ''ఇరాన్‌తో యుద్ధం కొనసాగితే, పాలస్తినా ప్రజల ఊచకోతలు కూడా కొనసాగితే ఏం జరుగుతుంది?ప్రజలు ఆందోళన చెందుతున్నారు, శాంతి కావాలనే డిమాండ్‌ను ప్రస్తావించడానికి ప్రజలకు ఇదే సరైన సమయం'' అన్నారు. దేశంలో దళితులు,ఆదివాసీలు,మహిళలు సమస్యలపై కూడా డి.రాజా ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అణగారిన,బలహీన వర్గాలపై దాడులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, అదేవిధంగా రిజర్వేషన్లు, ప్రైవేటీకరణ అంశాలు కూడా పెద్ద ప్రశ్నలు గా మారాయన్నారు. ఎన్నికల సంస్కరణలను ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం పనితీరును నిలదీశారు. ఇవిఎంల విశ్వసనీయత ఆందోళనకరంగా మారిందన్నారు. దేశంలో సమగ్ర ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమే భరించే విధానం ప్రవేశపెట్టాలని కోరారు.



కర్నాటక మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జూలై 1న (1843 జూలై 1వ తేదీన మొదటి కన్నడ భాషా పత్రిక వెలువడిన రోజు) 'ప్రెస్ డే' సందర్భంగా బెంగళూరు గాంధీభవన్‌లో 'డిజిటల్ యుగంలో నిజమైన జర్నలిస్ట్ ఎవరు?' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన కర్నాటక ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కర్నాటక మీడియా అకాడమీ అధ్యక్షురాలు అయేషా ఖానం, కన్నడ అభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పురుషోత్తమ బిలిమలే, 'వార్తాభారతి' పత్రిక ప్రధాన సంపాదకులు అబ్దుల్ సలాం పుట్టిగె, కర్నాటక వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు శివానంద తగడూరు తదితరులు.

## రైతు కమిషన్ చొరవతో ఆదివాసీ గిరిజన రైతులకు మరో మేలు

'పోడుభూములకు 'భూభారతి పోర్టల్'లో కొత్త మాడ్యూల్...



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆదివాసి గిరిజన రైతులకు రైతు కమిషన్ ద్వారా మరో మేలు జరిగింది. తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చొరవతో ఆర్‌ఒఎఫ్ఆర్ చట్టం ప్రకారం పోడు భూముల వివరాలు భూ భారతి పోర్టల్‌లో కనిపించేలా కొత్త మాడ్యూల్ ప్రవేశపెట్టారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల 30 వేల మందికి మేలు జరిగినట్టు కమిషన్ వెల్లడించింది. ఇక నుండి ఆదివాసి గిరిజన రైతులకు పంట రుణాలు, నష్టపరిహారం, బోర్లు, విద్యుత్ సరఫరా అందనుంది. గతంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి చేసి నష్టపోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేసిన 'వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్' కృషి చేసిన విషయం తెలిసిందే.మల్టీనేషనల్ విత్తన కంపెనీల నుండి దాదాపు రూ 4 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారాన్ని అందించింది. దీంతో రైతు కమిషన్‌పై మరింత నమ్మకం పెంచుకున్న గిరిజన రైతులు మరిన్ని సమస్యలు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ గిరిజన రైతులు పోడు పట్టాలు ఉండి కూడా పంట రుణాలు తీసుకోలేని పరిస్థితి ఉందని గిరిజన రైతులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. దాదాపు 2.3లక్షల మంది రైతులకు చెందిన 6,70,000 ఎకరాలు ఆర్‌ఒఎఫ్ఆర్ చట్టం కిందా పట్టాలు ఉన్నప్పటికీ ఆయా భూముల వివరాలు భూ భారతి పోర్టల్‌లో కనిపించడం లేదు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ లో కూడా చేర్చకపోవడంతో గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే వారికి పంటరుణాలు కూడా పొందలేకపోయారు. ఈ విషయాలన్ని గత ఏడాది కమిషన్ దృష్టికి వచ్చింది. ఈ అంశంతో పాటు పలు గిరిజన సమస్యలపైన హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఎస్ఎల్‌బిసి , రెవెన్యూ, ఐటిడిఏ, ఫారెస్ట్, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు గిరిజన రైతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వానికి రైతు కమిషన్ నివేదికను అందజేసింది. ఆర్‌ఒఎఫ్ఆర్ చట్టం ప్రకారం పోడు పట్టాలు ఉన్నప్పటికీ, భూభారతి పోర్టల్‌లో కనిపించకపోవడంతో పంటరుణాలు రావడం లేదని, బోర్లు వేసుకునేందుకు అనుమతులు రాకపోవడం, విద్యుత్ సరఫరా కూడా అందడం లేదని ప్రభుత్వానికి కమిషన్ వివరించింది. కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు విజ్ఞప్తి మేరకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివాసి గిరిజన రైతుల భూముల వివరాలు భూ భారతి పోర్టల్‌లో చేర్చారు. దీంతో పండిన పంట కూడా సులువుగా అమ్ముకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆదివాసి గిరిజన రైతులకు అనుకూలంగా సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నందుకు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భూమి సునీల్, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్ ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు.

## వైద్యులు సమాజానికి సేవ చేసే నిజమైన దేవుళ్ల

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన దేవుళ్లని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. రోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ప్రతి వైద్యుడి సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగం, సేవాస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైద్యులు ఇదే సేవా భావంతో మరింత ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ, అభినందనలు పొందాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు.

## రాముడి బాటలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన

### రావణుడి బాటలో బిజెపి నాయకులు : ఎంపి మల్లు రవి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాముడి ఆదర్శాలను అనుసరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాల న సాగిస్తోందని, అలాంటి ప్రభుత్వాన్ని ఓడించే శక్తి బిజెపికి లేదని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి పేర్కొన్నారు. బిజెపి నాయకులు తెలంగాణలో అధికారంలోకి రావాలని కలలు కంటున్నారని, రావణుడి బాటలో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో వచ్చే అవకాశం లేదని, రాష్ట్రం లో మత రాజకీయాలు చెల్లవని అన్నారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపి జాతీ య అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ప్ర జా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపా రు. అయోధ్య రామమందిరం పేరుతో బిజెపి దశాబ్దాలుగా రాజకీయాలు చేసిందని, ఇప్పుడు అదే అంశంపై విమర్శ లు ఎదుర్కొంటోందని మల్లు రవి పేర్కొన్నారు. అవినీతి, ని యంతృత్వ ధోరణులతో బిజెపి దేశాన్ని పాలిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం సా ధ్యం కాదని, దేశవ్యాప్తంగా కూడా ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని మల్లు రవి విశ్వాసం వ్యక్తం చేశారు.

## రామారావు హత్య కేసుపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి

### సిపిఐ(ఎం) జాతీయ నాయకురాలు బృందాకారత్





**ప్రజాపక్షం/ చింతకాని :** సిపిఎం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి ఎనిమిది నెలలు గడుస్తున్నా హంతకులను నేటి వరకు ప్రభుత్వం అరెస్టు చేయలేదని ఈ విషయంపై ప్రభుత్వం స్పందించాలని సిపిఎం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపి బృందాకారత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సామినేని రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూస్వాములు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్న రామారావును కాంగ్రెస్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేశారని ఈ హత్య వెనుక ఎవరు ఉన్నారో అందరికీ తెలుసన్నారు. ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు రామారావుకు వస్తున్న ప్రజాదరణను చూసి అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. ఈ ప్రాంత ఎంఎల్ఎ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజ్యాంగాన్ని కాపాడాల్సింది పోయి హంతకులకు అండగా నిలుస్తున్నారన్నారు. హోంమంత్రిగా రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. ఈ హత్యపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పి హంతకులను అరెస్టు చేసేంత వరకు సిపిఎం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు సోమయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర్లు, బండి రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు, సర్పంచ్ లక్ష్మి, రామారావు సతీమణి సామ్రాజ్యం, కుమారుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన షోరూమ్‌లపై ప్రత్యేక తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : రాష్ట్ర రవాణా శాఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలోని వాహన షోరూమ్‌లు, డీలర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులను రవాణా కమిషనర్ ఆదేశించారు. మోటారు వాహనాల చట్టం1988లోని సెక్షన్ 43 ప్రకారం తప్పనిసరిగా జారీ చేయాల్సిన టెంపరరీ రిజిస్ట్రేషన్ (టిఆర్) సర్టిఫికెట్లు లేకుండానే వాహనాలను డెలివరీ చేయడం, కొనుగోలుదారుల నుంచి అనధికారికంగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టారు. తనిఖీల్లో టిఆర్ సర్టిఫికెట్లు వాహన్ పోర్టల్ ద్వారా జారీ అయ్యాయా, వాహన యజమాని వివరాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించనున్నారు. అలాగే చట్టబద్ధమైన ఫీజులు, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్‌కు అదనంగా హ్యాండ్లింగ్, లాజిస్టిక్స్, డెలివరీ, డాక్యుమెంటేషన్ పేరిట అనధికార వసూళ్లు చేస్తున్నారా అనే విషయాన్ని కూడా తనిఖీ చేయనున్నారు. వాహనాల డెలివరీ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, టిఆర్ జారీ రిజిస్టర్ నిర్వహణ, డెలివరీకి ముందు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, రోడ్ ట్యాక్స్ చెల్లింపు, ఎక్స్‌షోరూమ్ ధరతో పాటు చట్టబద్ధమైన రుసుముల వివరాలను వినియోగదారులకు ప్రదర్శిస్తున్నారా అనే అంశాలను అధికారులు పరిశీలిస్తారు. సర్క్యులర్ జారీ అయిన తేదీ నుంచి 15 రోజుల్లోగా తనిఖీలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉల్లంఘనలు గుర్తిస్తే షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్లు 43, 192, 179 కింద కేసులు నమోదు చేయనున్నారు. తీవ్రమైన లేదా పునరావృత ఉల్లంఘనలపై సెంట్రల్ మోటార్ వెహికిల్స్ రూల్స్1989లోని రూల్ 42 ప్రకారం డీలర్ ట్రేడ్ సర్టిఫికెట్‌ను సస్పెండ్ చేయడం లేదా రద్దు చేసే చర్యలు తీసుకోనున్నారు. అదనంగా వసూలు చేసిన ఛార్జీలను కొనుగోలుదారులకు తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీల అమలును జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్) పర్యవేక్షించనున్నారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో వాలిడ్ టెంపరరీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌తో పాటు చెల్లించిన ప్రతి మొత్తానికి సంబంధించిన రసీదులను తప్పనిసరిగా తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు గమనిస్తే సమీప ప్రాంతీయ లేదా జిల్లా రవాణా కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని ప్రజలకు రవాణా శాఖ సూచించింది.

# మిడ్జిల్‌కు సిఎం కృతజ్ఞతా వందనం

- రాజకీయ జన్మనిచ్చిన నేలపై రేవంత్ రెడ్డి 'థాంక్స్ గివింగ్ సభ'
- ప్రజాప్రతినిధిగా 20 ఏళ్ల ప్రస్థానం, జూలై 4న మైలురాయి
- అనుచరులు, ఆనాటి పెద్దలతో మాట ముచ్చట.. ఆత్మీయ విందు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తనకు రాజకీయంగా జన్మనిచ్చిన మిడ్జిల్ మండలం రుణం తీర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ప్రజా ప్రతినిధిగా తన తొలి అడుగుకు అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞత లు తెలపాలని నిర్ణయించారు. జెడ్‌పిటిసి సభ్యుడి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయి వరకు సాగిన 20 ఏళ్ల రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన నేలపై ఆయన ఈ నెల 4వ తేదీన కృతజ్ఞత సభ నిర్వహించనున్నారు.

### మిడ్జిల్ ప్రస్థానం

రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేక స్థానం కలిగిన ప్రాంతం. 2006 పరిషత్ ఎన్నికల్లో మిడ్జిల్ జెడ్‌పిటిసిగా ఆయన తొలి విజయం సాధించారు. ఆగెలుపే ఆయన ప్రజాప్రతినిధి జీవితానికి పునాది వేసింది. ఆ తర్వాత ఎంఎల్‌సిగా, కొడంగల్ ఎంఎల్‌ఏగా, మల్కాజ్‌గిరి ఎంపిగా, చివరకు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. ఈ ప్రయాణంలో తన కు తొలి రాజకీయ పట్టం కట్టిన మిడ్జిల్ ప్రజలను ఆయన మరిచిపోలేదు. తన ను నడిపించిన మూలాలను గుర్తు చేసుకుంటూ రేవంత్ రెడ్డి పలుమార్లు ఆత్మీయుల వద్ద అనుభవాలను పంచుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

### గుడి, బడి, గెలిపించిన ప్రజలకు గుండెల్లో శాశ్వత స్థానం

తాను మొక్కిన గుడి, తన ప్రాంతంలో చదువు నేర్పిన బడి, తనను ప్ర జాప్రతినిధిగా తొలిసారి గెలిపించిన ప్రజ లు తన గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. వారికి ఎంత చేసినా ఆ రుణం తీర్చుకోలేననే భావనతోనే ఈ పర్యటనకు ప్ర త్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజా ప్రతినిధిగా రేవంత్ రెడ్డి ప్రయాణం మొదలై జూలై 4వ తేదీ నాటికి 20 ఏళ్లు పూర్తి కానున్నాయి. ఈ సం దర్భాన్ని సాధారణ రాజకీయ కా ర్యక్రమంగా కాకుండా కృతజ్ఞత కార్యక్రమంగా నిర్వహించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. 'మీ బిడ్డ ను మళ్లీ వస్తున్నా. మీ ఆశీర్వాదం, ఆదరణతోనే రాష్ట్రానికి సేవ చేసే అవకాశం వచ్చింది' అనే భావంతో మిడ్జిల్ ప్రజల ముందుకు సిఎం వెళ్లనున్నారు. ఈ పర్యటనలో సిఎం ముందుగా ఊరుకొండ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. అనంతరం తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన అనుచరులు, ఆత్మీయులు, ముఖ్య నేతలు, ఆనాటి పెద్దలతో ఆత్మీయంగా మధ్యాహ్న భోజనం చేస్తారు. మిడ్జిల్ సమీపంలో ఆనాటి లీడర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. చివరగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు.



### విద్యార్థి దశ నుంచి సిఎం వరకూ...

విద్యార్థి దశలో ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా ఉన్న రేవంత్ రెడ్డి, ప్రత్యక్ష రాజకీయాల్లో స్వతంత్రంగానే అడుగుపెట్టారు. మిడ్జిల్ జెడ్‌పిటిసిగా గెలుపొందిన తర్వాత 2007లో మహబూబ్‌నగర్ స్థానిక సం స్థల ఎంఎల్‌సి ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించా రు. ఆ తర్వాత టిడిపిలో చేరి కొడంగల్ నుంచి 2009, 2014 ఎన్నికల్లో ఎంఎల్‌ఏగా గెలిచారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాం గ్రెస్‌లో చేరిన ఆయన, మల్కాజ్‌గిరి ఎంపిగా గెలిచి జాతీయ స్థాయి లో గుర్తింపు పొం దారు. తర్వాత టిపిసిసి అధ్యక్షుడిగా పార్టీని నడిపించి, 2023లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చారు. డిసెంబరు 7న తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

### మిడ్జిల్ నుంచే 20 ఏళ్ల ప్రజాప్రస్థానం ప్రారంభం

రేవంత్ రెడ్డి మొత్తం రాజకీయ ప్రజా ప్రస్థాన ప్రయాణానికి మిడ్జిల్ నుంచే ప్రారంభమైంది. అందుకే సిఎం రేవం త్ రెడ్డి తన 20 ఏళ్ల ప్రజాప్రస్థానం ప్రారంభమైన నేలపై గుర్తు చేసుకోవాలని సిఎం నిర్ణయించారు. రాజకీయంగా తనకు జన్మనిచ్చిన ప్రజలకు నమస్కరించేందుకు, తన వెన్నంటి నడిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ సభను వేదికగా చేసుకోనున్నారు. మిడ్జిల్ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే తనను రాష్ట్ర సేవకు తీసుకొచ్చిందనే భావనతో సిఎం ఈ పర్యటనకు బయలుదేరనున్నారు. తొలి గెలుపునిచ్చిన నేలపై నిలబడి కృతజ్ఞతలు చెప్పబోతున్న ఈ కార్యక్రమం, రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో భావోద్వేగ ఘట్టంగా నిలవనుంది.

**CHANGE OF NAME**

I, **CHALAMALA ASHWINI, W/o. Chalamala Ravikumar** (After marriage), H.No: 2-334, Nehru Nagar, Madikonda (vill), Kazipet (Mandal), Hanamakonda (Dist). TG. I have changed my name **BOMMALA SRI DEVI, D/o. Kattaiah** to **CHALAMALA ASHWINI, W/o. Chalamala Ravikumar** for all future purpose.

**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్**
ఫోన్ నెం. 0878-2243438, ఫ్యాక్స్ నెం. 0878-2240624, ఇ-మెయిల్: knrcmnr@rediffmail.com

సీల్డ్ కొటేషన్ నోటీసు

No.E1/MCK//Quotations/materials/2026-27 Date: 01.07.2026

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నర్సరీలు, పార్కులు మరియు సెంట్రల్ మీడియన్ నిర్వహణ పనుల కోసం '**వనమహోత్సవం**' సామాగ్రిని కొనుగోలు చేయడానికి, SoR పరిధిలోకి రాని అంశాలకు సంబంధించిన సీల్డ్ కొటేషన్ల ఆహ్వాన ప్రకటన. **కొటేషన్లు సమర్పించడానికి చివరి తేదీ:** 04.07.2026, సాయంత్రం 4:30 గంటలు. మరిన్ని వివరాలకు 9849907521 నంబర్ను సంప్రదించండి.

సం/- కమిషనర్,
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్.

DIPR R.O. No. : 5225-PP/CL/ADVT/2026-27, Date: 01-07-2026

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ : బోడుప్పల్ సర్కిల్-10, ఉప్పల్ జోన్.**

తేది: 30.06.2026

| NIT No. | పని పేరు | అంచనా మొత్తం | బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం | అధికారి పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 11/EE/Boduppal Circle-10/MMC/ Tenders/2026-27, Dt: 01.07.2026 | GHMC, ఉప్పల్ జోన్, బోడుప్పల్ సర్కిల్-10 పరిధిలోని పీర్జాదిగూడ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద పేరుకుపోయిన మున్సిపల్ ఘన వ్యర్థాలను, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌లోని HIMSW లిమిటెడ్‌కు తరలించే (తృతీయ స్థాయి రవాణా) ప్రక్రియ కోసం టిప్పర్లను వినియోగించడం. | 50.00 లక్షలు | 04.07.2026 @ 4:30 PM | శ్రీ కె.రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బోడుప్పల్ సర్కిల్-10, ఎంఎంసి. |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.Tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
బోడుప్పల్ సర్కిల్-10, ఎంఎంసి.

DIPR R.O. No. : 5232-PP/CL/ADVT/2026-27, Date: 01-07-2026

5వ పేజీ తరువాయి

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | హేమలత భర్త చెన్న కిష్టంరాజు (0.01/2)<br>బట్టు పుష్పలత భర్త చెన్న కిష్టంరాజు (0.01/2)<br>వరకవి విజయభారతమ్మ భర్త భూపాలురాజు (0.03 1/4)<br>అసాంగిక శ్రీనివాసరాజు తండ్రి నాగరాజు (0.01)<br>కరకవి భార్గవి భర్త బి. శ్రీనివాసరాజు (0.06)<br>పాపకంటి మల్లిక భర్త పి. విజయరామ రాజు (0.01) | | | | | | | | |
| 128 | 421 | పట్టా | తరి | 1.00 | చాకలి దసరాజు తిరుపతయ్య తండ్రి ఈదన్న (0.20)<br>పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.02)<br>పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య(0.02)<br>గుడేల్లి ఎర్రయ్య తండ్రి లింగయ్య (0.16) | 422 | 420 | 419 | 422 | లేవు | లేవు | లేవు | లేవు |
| 129 | 422 | పట్టా | తరి | 1.23 | మాధవరం మాదవరావు తండ్రి చంద్రయ్య (0.11)<br>మాదవరం లలితమ్మ భర్త కేశవరావు (0.11)<br>మాదవరం పాండురంగ రావు తండ్రి నారాయణరావు (0.15)<br>మాదవరం భూపతిరావు తండ్రి నారాయణరావు (0.15)<br>అవిరినేని నిర్మల భర్త శ్రీపతిరావు (0.11) | 428 | 401 | 419 | 423 | లేవు | లేవు | లేవు | లేవు |
| 130 | 423 | పట్టా | తరి | 2.39 | తలకంటి నారాయణరెడ్డి తండ్రి బిచ్చి రెడ్డి(0.06)<br>తలకంటి నారాయణమ్మ భర్త అంబయ్య (0.02)<br>గుజ్జు నారమ్మ భర్త నారయ్య (0.03)<br>తలకంటి మాధవరెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.01)<br>జగత్పల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.05)<br>తలకంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి అంబయ్య(0.01)<br>తలకంటి శ్యాంసుందర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (0.02)<br>తలకంటి సుధాకర్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.02)<br>బత్తుల తిరుపతయ్య తండ్రి బాల్ చంద్రయ్య (0.06)<br>తలకంటి నర్సింహ్మారెడ్డి తండ్రి అంబారెడ్డి (0.01)<br>తలకంటి రఘుమారెడ్డి తండ్రి బిచ్చి రెడ్డి (0.07)<br>ఇందుర్తి రాజేశ్వరి భర్త ఇ. అశోక్ రెడ్డి (0.04)<br>జగత్పల్లి వెంకట రెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.06 1/2)<br>జగత్ పల్లి బచ్చిరెడ్డి తండ్రి చిన్న వెంకటనారాయణ రెడ్డి (0.17)<br>జగత్పల్లి పర్వత్ రెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.06 1/2)<br>జగత్పల్లి సీతారాంరెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.07)<br>జగత్ పల్లి జయమ్మ భర్త జె.కృష్ణారెడ్డి (0.13)<br>పుట్ట నిరంజనమ్మ భర్త పి.లింగమయ్య (0.04)<br>కల్లు అరుంధతి భర్త కె.జైపాల్రెడ్డి (0.20)<br>పట్టాదార్లు లేరు (0.05) | 428 | 347 | 422 | 424 | లేవు | లేవు | లేవు | లేవు |
| 131 | 424 | పట్టా | తరి | 2.08 | పెద్ద వెంకటనారాయణ రెడ్డి తండ్రి బాల్రెడ్డి (0.02)<br>జగత్పల్లి భగవాన్ రెడ్డి తండ్రి బక్కయ్య (0.22)<br>జగత్పల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.05)<br>జగత్పల్లి సుదర్శన్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.05)<br>జగత్పల్లి ఇంద్ర సేన రెడ్డి తండ్రి బాల్ రెడ్డి (0.08)<br>జగత్పల్లి జయమ్మ భర్త జె.కృష్ణా రెడ్డి (0.22)<br>మాది రెడ్డి మహేష్ రెడ్డి తండ్రి యం. కరీంరెడ్డి (0.14)<br>జగత్పల్లి జంగమ్మ భర్త జె. వెంకటనారాయణరెడ్డి (0.05)<br>జగత్పల్లి సునీత భర్త జె.శ్రీనివాస్ రెడ్డి (0.05) | 425 | 396 | 428 | 391 | లేవు | లేవు | లేవు | లేవు |
| 132 | 425 | పట్టా | తరి | 2.12 | కల్లు కళావతమ్మ భర్త మోహన్ రెడ్డి (0.10)<br>కల్లు విమలమ్మ భర్త వెంకట రెడ్డి (0.09)<br>జగత్పల్లి జయమ్మ భర్త జె.కృష్ణా రెడ్డి (1.06)<br>కల్లు రాజేందర్ రెడ్డి తండ్రి కె.తిరుపతిరెడ్డి (0.09)<br>కల్లు అరుంధతి భర్త కె. జైపాల్ రెడ్డి (0.09)<br>కె. అరుణ భర్త కె. సుకుమార్ రెడ్డి (0.09) | 426 | 424 | 428 | 390 | లేవు | లేవు | లేవు | లేవు |
| 133 | 426 | పట్టా | తరి | 2.37 | పార్వతమ్మ భర్త చెన్న కిష్టంరాజు (0.06)<br>బట్టు లక్ష్మణ్ రాజు తండ్రి నర్సింహ్మారాజు (0.29)<br>లక్ష్మి దేవమ్మ భర్త చెన్న కిష్టంరాజు (0.07)<br>తండ్రి చెన్న కిష్టంరాజు శ్రీనివాసరాజు (0.12 1/2)<br>భట్టు సరస్వతమ్మ భర్త చెన్న కిష్టంరాజు (0.02)<br>హేమలత భర్త చెన్న కిష్టంరాజు (0.02)<br>బట్టు పుష్పలత భర్త చెన్న కిష్టంరాజు (0.02)<br>వరకవి విజయభారతమ్మ భర్త భూపాలురాజు (0.13 1/2)<br>వరకవి వంశీకృష్ణ తండ్రి వి. శ్రీనివాసరాజు (0.29)<br>అసాంగిక శ్రీనివాసరాజు తండ్రి నాగరాజు (0.07)<br>పాపకంటి మల్లిక భర్త పి. విజయరామ రాజు (0.07) | 436 | 425 | 427 | 437 | లేవు | లేవు | లేవు | లేవు |
| 134 | 427 | పట్టా | తరి | 1.28 | మాధవరం సతీష్ తండ్రి సుకుమార్ రావు (0.17)<br>మాధవరం మధుసుదన్ రావు తండ్రి వెంకటేశ్వరరావు (0.17)<br>వడ్డె శ్రీనివాసులు తండ్రి శంకరయ్య (0.34) | 435 | 428 | 429 | 436 | లేవు | లేవు | లేవు | లేవు |
| 135 | 428 | పట్టా | తరి | 2.15 | మాధవరం విమలమ్మ భర్త కేశవరావు (1.07)<br>మాధవరం లలితమ్మ భర్త నర్సింహ్మారావు (1.08) | 430 | 417 | 416 | 428 | లేవు | లేవు | లేవు | లేవు |
| 136 | 429 | పట్టా | తరి | 2.05 | మాధవరం నర్సింహ్మారావు తండ్రి రాఘవరావు (1.03)<br>మండల మనోజ్ కుమార్ తండ్రి వెంకటయ్య (1.02) | 432 | 416 | 237 | 435 | లేవు | లేవు | లేవు | లేవు |
| 137 | 431 | పట్టా | మెట్ట | 2.01 | తుమ్మల ధర్మారెడ్డి తండ్రి రాంరెడ్డి (0.05)<br>తుమ్మల దామోదర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి (0.05)<br>మాదవరం విమలమ్మ భర్త కేశవరావు (0.03)<br>వడ్డె ప్రణయమ్మ భర్త రుక్మారెడ్డి (0.20)<br>మాదవరం మాదవరావు తండ్రి చంద్రయ్య (0.01)<br>తుమ్మల లక్ష్మారెడ్డి తండ్రి రాంరెడ్డి (0.05)<br>మాదవరం లలితమ్మ భర్త కేశవరావు (0.01)<br>మాదవరం సురెందర్ రావు తండ్రి నర్సింహ్మారావు (0.03)<br>మాదవరం లలితమ్మ భర్త నర్సింహ్మారావు (0.03)<br>మాదవరం పాండురంగరావు తండ్రి నర్సింహ్మారావు (0.04)<br>అవిరినేని నిర్మల భర్త శ్రీపతిరావు (0.01)<br>మాదవరం దేవేందర్ రావు తండ్రి యం.రఘుపతిరావు (0.05)<br>జగత్పల్లి జయమ్మ భర్త జె. కృష్ణారెడ్డి (0.25) | 237 | 237 | 237 | 432 | లేవు | లేవు | లేవు | లేవు |
| 138 | 432 | పట్టా | మెట్ట | 1.10 | తుమ్మల దామోదర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి (0.04)<br>మాదవరం విమలమ్మ భర్త కేశవరావు (0.02)<br>వడ్డె ప్రణయమ్మ భర్త రుక్మారెడ్డి (0.14)<br>తుమ్మల లక్ష్మారెడ్డి తండ్రి రాంరెడ్డి (0.04)<br>మాదవరం లలితమ్మ భర్త కేశవరావు (0.01)<br>మాదవరం సురెందర్ రావు తండ్రి నర్సింహ్మారావు (0.02)<br>మాదవరం పాండురంగరావు తండ్రి నర్సింహ్మారావు (0.02)<br>అవిరినేని నిర్మల భర్త శ్రీపతిరావు (0.01)<br>మాదవరం రఘుపతిరావు తండ్రి సింగయ్య(0.04)<br>జగత్పల్లి వెంకట రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.04)<br>జగత్పల్లి పర్వత్ రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.04)<br>జగత్పల్లి సీతారాం రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.08) | 446 | 413 | 431 | 433 | లేవు | లేవు | లేవు | లేవు |
| 139 | 433 | పట్టా | తరి | 1.38 | తలకంటి నారాయణ రెడ్డి తండ్రి బిచ్చిరెడ్డి (0.20)<br>ప్రత్యూష భర్త రఘునందన్ (0.06)<br>శ్రీహరి తండ్రి శ్రీనివాసచారి (0.07)<br>పావని భర్త రఘునందన్ (0.07)<br>శ్రీకర్ తండ్రి శ్రీనివాసచారి (0.06)<br>వర్ధం రాజు తండ్రి కృష్ణామచారి (0.13)<br>తలకంటి రఘుమారెడ్డి తండ్రి బిచ్చిరెడ్డి (0.19) | 446 | 435 | 432 | 444 | లేవు | లేవు | లేవు | లేవు |
| 140 | 434 | పట్టా | తరి | 0.09 | ప్రత్యూష భర్త రఘునందన్ (0.01)<br>శ్రీహరి తండ్రి శ్రీనివాసచారి (0.02)<br>పావని భర్త రఘునందన్ (0.02)<br>శ్రీకర్ తండ్రి శ్రీనివాసచారి (0.01)<br>వర్ధం రాజు తండ్రి కృష్ణామచారి (0.03) | 445 | 435 | 433 | 443 | లేవు | లేవు | లేవు | లేవు |
| 141 | 435 | పట్టా | తరి | 1.32 | తాండ్ర బాలకాశన్న తండ్రి (0.04)<br>పంజుగుల మారయ్య తండ్రి బాలయ్య (0.09)<br>తాండ్ర ఎర్ర బాలయ్య తండ్రి టి. ఎర్ర బాలయ్య (0.09)<br>తాండ్ర బాలస్వామి తండ్రి బాలమశన్న (0.05)<br>పంజుగుల ముసిలయ్య తండ్రి బాలయ్య (0.09)<br>బొట్క మారయ్య తండ్రి (0.09)<br>ఆక వెంకటయ్య తండ్రి కాశన్న (0.09)<br>తాండ్ర సాయిలు తండ్రి బాలమశన్న (0.04)<br>పంజుగుల తిమ్మయ్య తండ్రి బాలయ్య(0.01)<br>బల్మూరు మల్లేష్ తండ్రి పరుశరాములు (0.09)<br>పంజుగుల బాలస్వామి తండ్రి పి.తిమ్మయ్య (0.04) | 444 | 436 | 430 | 443 | లేవు | లేవు | లేవు | లేవు |
| 142 | 436 | పట్టా | తరి | 2.14 | కసుబ రాజేశ్వర రావు తండ్రి రాంచందర్‌రావు (2.14) | 435 | 426 | 427 | 437 | లేవు | లేవు | లేవు | లేవు |
| 143 | 438 | పట్టా | తరి | 1.16 | తలకంటి నారాయణమ్మ భర్త అంబయ్య(0.03)<br>తలకంటి మాధవరెడ్డి తండ్రి వెంకట రెడ్డి(0.02)<br>జగత్పల్లి శ్రీనివాస్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి(0.01)<br>తలకంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి అంబయ్య(0.03)<br>తలకంటి శ్యాంసుందర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి (0.02)<br>జగత్పల్లి సుదర్శన్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.01)<br>తలకంటి సుధాకర్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.02)<br>పుట్ట లింగమయ్య తండ్రి నారయ్య(0.0010)<br>బత్తుల తిరుపతయ్య తండ్రి బాల్‌చంద్రయ్య (0.10)<br>తలకంటి రేణమ్మ భర్త రాంరెడ్డి (0.02)<br>తలకంటి నర్సింహ్మారెడ్డి తండ్రి అంబారెడ్డి (0.03)<br>తలకంటి రఘుమారెడ్డి తండ్రి బిచ్చిరెడ్డి (0.06)<br>జగత్పల్లి వెంకటరెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.03)<br>జగత్పల్లి పర్వత్ రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.03)<br>జగత్పల్లి సీతారాం రెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.03)<br>పుట్ట నిరంజనమ్మ భర్త పి. లింగమయ్య (0.04)<br>తలకంటి వెంకటరెడ్డి తండ్రి టి. కృష్ణా రెడ్డి (0.07)<br>జగత్పల్లి సునీత భర్త జె.శ్రీనివాస్ రెడ్డి (0.01) | 435 | 438 | 436 | 442 | లేవు | లేవు | లేవు | లేవు |
| 144 | 444 | బైరాతి ఇనాం | తరి | 2.08 | తలకంటి నారాయణ రెడ్డి తండ్రి బిచ్చి రెడ్డి (0.22)<br>ప్రత్యూష భర్త రఘునందన్ (0.09)<br>శ్రీహరి తండ్రి శ్రీనివాసచారి (0.06)<br>పావని భర్త రఘునందన్ (0.06)<br>శ్రీకర్ తండ్రి శ్రీనివాసచారి (0.09)<br>వర్ధం రాజు తండ్రి కృష్ణామచారి (0.14)<br>తలకంటి రఘుమారెడ్డి (0.22) తండ్రి బిచ్చి రెడ్డి | 445 | 435 | 433 | 443 | లేవు | లేవు | లేవు | లేవు |
| 145 | 445 | పట్టా | తరి | 1.28 | కల్లు విమలమ్మ భర్త వెంకటరెడ్డి (0.14)<br>కల్లు రాజేశ్వర్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి (0.06)<br>కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.13)<br>కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.14)<br>కల్లు ఇందిర భర్త సురెందర్ రెడ్డి (0.06)<br>కల్లు విజయ భర్త రాజేశ్వర్ రెడ్డి (0.02)<br>కల్లు రాజేందర్ రెడ్డి తండ్రి కె.తిరుపతి రెడ్డి (0.14) | 447 | 444 | 446 | 447 | లేవు | లేవు | లేవు | లేవు |
| 146 | 446 | పట్టా | మెట్ట | 2.03 | వంజ కాశిరెడ్డి తండ్రి రాజ లింగయ్య(0.18)<br>తలకంటి నారాయణ రెడ్డి తండ్రి బిచ్చిరెడ్డి (0.03)<br>పెద్ద వెంకటనారాయణరెడ్డి తండ్రి బాల్ రెడ్డి (0.02)<br>జగత్పల్లి వెంకట రెడ్డి తండ్రి శీతయ్య (0.02)<br>తలకంటి రఘుమారెడ్డి తండ్రి బిచ్చిరెడ్డి (0.34)<br>జగత్పల్లి వెంకట రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (0.01/2)<br>జగత్పల్లి పర్వత్ రెడ్డి తండ్రి చిన్ననారాయణ రెడ్డి (01/2)<br>జగత్పల్లి సీతారాం రెడ్డి తండ్రి చిన్న నారాయణ రెడ్డి (0.1/2)<br>గుండాల ఉమాదేవ భర్త తిరుపతయ్య(0.12)<br>అనంత సాయి కుమార్ రెడ్డి తండ్రి ఎ.నరెందర్ రెడ్డి (0.06) | 454 | 432 | 237 | 447 | లేవు | లేవు | లేవు | లేవు |
| 147 | 447 | పట్టా | తరి | 2.02 | కల్లు శంకరమ్మ భర్త నారాయణ రెడ్డి (0.13)<br>కల్లు విమలమ్మ భర్త వెంకటరెడ్డి (0.14)<br>కల్లు రాజేశ్వర్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి (0.07)<br>కల్లు సుకుమార్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.14)<br>కల్లు జైపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.13)<br>కల్లు ఇందిర భర్త సురెందర్ రెడ్డి (0.07)<br>కల్లు రాజేందర్ రెడ్డి తండ్రి కె.తిరుపతిరెడ్డి (0.14) | 448 | 445 | 446 | 449 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం : 929.15 | | | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, **ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ -1 నాగర్‌కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్ ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సెక్షన్ 26 (3) ననుసరించి నిర్దేశిత నష్టపరిహరము సంబందిత భూ నిర్వాసితులు మరియు అధికారుల సంప్రదింపుల అనంతరం విర్ణయం తీసుకోవడం జరిగినది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1 నాగర్‌కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్ -1 నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే),
యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి.,
నాగర్‌కర్నూల్

సం/-
అదనపు కలెక్టరు
నాగర్‌కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్,
నాగర్‌కర్నూల్

DIPR RO NO. 384/LA/PP/Advt/Pub/2026-27

# అమ్రాబాద్ అడవుల్లో పులుల గర్జన

● 42కి చేరిన పులుల సంఖ్య ● విజయవంతంగా అఖిల భారత పులుల అంచనా–2026



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణలోని ప్రతిష్ఠాత్మక అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ( ఎటిఆర్)లో అఖిల భారత పులుల అంచనా–2026 కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. దేశవ్యాప్తంగా ప్రతి నాలుగేళ్లకోసారి నిర్వహించే ఈ ప్రతిష్ఠాత్మక అంచనాలో భాగంగా అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృతంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు.నవంబర్ 2025 నుండి జూన్ 2026 వరకు అటవీ శాఖ అధికారులు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సర్వేను నిర్వహించారు. ఏకంగా 2611 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో, 2240 అత్యాధునిక కెమెరా ట్రాప్‌లను అమర్చి, నిరంతరం పులుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ సర్వేలో మొత్తం 42 పులులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 18 ఆడ పులులు, 14 మగ పులులు, 2 ఉపవయోజన పులులు, చిన్నారులైన 8 పులి పిల్లలు ఉన్నాయి. కేవలం పెద్ద పులులే కాకుండా, పులి పిల్లల ఉనికిని గుర్తించడం అనేది అక్కడ పులుల సంతానోత్పత్తి అద్భుతంగా జరుగుతోందనడానికి ఒక బలమైన నిదర్శనమని అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అటవీ శాఖ అధికారులు చేపట్టిన రక్షణ చర్యలు, క్రమబద్ధమైన పర్యవేక్షణ వల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఇప్పుడు పులులకు సురక్షితమైన ఆవాసంగా మారిందని వన్యప్రాణి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అడవిలో పులుల సంఖ్య పెరగడం పర్యావరణ సమతుల్యతకు పెద్ద శుభసూచకం. పులుల సంచారం, వాటి ఆవాసాలు, ఆహార జంతువుల లభ్యత, జీవ వైవిధ్యం, అటవీ పరిస్థితులు వంటి అంశాలపై అటవీ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సమాచారాన్ని సేకరించారు. పులుల అడుగుజాడలు, విసర్జన నమూనాలు, గోళ్ల గుర్తులు, కెమెరా ట్రాప్ చిత్రాలు, జిపిఎస్ ఆధారిత డేటాను నమోదు చేశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని అన్ని అటవీ రేంజ్‌లలో వేలాది కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేసి పులులు, చిరుతలు, ఇతర వన్యప్రాణుల కదలికలను నమోదు చేశారు. సేకరించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టిసిఎ), వైల్డ్‌ఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఐఐ) నిపుణులకు విశ్లేషణ కోసం పంపనున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ దేశంలోనే అతిపెద్ద పులుల ఆవాసాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. నల్లమల అటవీ ప్రాంతంలో విస్తరించి ఉన్న ఈ రిజర్వ్ పులులతో పాటు చిరుతలు, అడవి కుక్కలు, ఎలుగుబంట్లు, సాంబార్, చీతల్, అడవి పందులు వంటి అనేక అరుదైన వన్యప్రాణులకు ఆశ్రయంగా ఉంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ అంచనా ద్వారా లభించే సమాచారం పులుల సంరక్షణ, ఆవాసాల అభివృద్ధి, అక్రమ వేట నియంత్రణ, వన్యప్రాణుల నిర్వహణకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడంలో కీలకంగా ఉపయోగపడుతుంది. అఖిల భారత పులుల అంచనా–2026 తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ప్రకటించనున్నాయి.

## కెటిఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్

అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర అప్పులపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. సిఎల్‌పి కార్యాలయంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, డా. రాజేష్ రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ నుంచి రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. ఇప్పుడు అదే విషయాన్ని దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.తాను చెప్పిన అప్పుల లెక్కలు అబద్ధమని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని జూపల్లి ప్రకటించారు. బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికే వచ్చి చర్చిస్తానని, తన లెక్కలు తప్పని నిరూపిస్తే స్పీకర్‌కు రాజీనామా లేఖ ఇస్తానని కెటిఆర్‌కు బహిరంగ సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన జూపల్లి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.20,157 కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్‌ఎస్ మాత్రం రుణమాఫీకి నాలుగేళ్లు తీసుకుందని విమర్శించారు. ప్రగతి భవన్, కొత్త సచివాలయం నిర్మాణం పేరుతో సీఎం క్యాంపు కార్యాలయంపై రూ.200 కోట్ల వ్యయం చేశారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని, బిఆర్‌ఎస్ నేతలు ఆధారరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు.

## ఆపరేషన్ ‘అమానత్’తో ప్రయాణికులకు ఊరట

-ఆరు నెలల్లో రూ.2.24 కోట్ల విలువైన
-వస్తువులు అప్పగించిన ఆర్‌పిఎఫ్ సికింద్రాబాద్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రయాణికులు రైళ్లలో, రైల్వే స్టేషన్లలో మరిచిపోయిన విలువైన వస్తువులను గుర్తించి యజమానులకు అప్పగించడంలో సికింద్రాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) విశేష ఫలితాలు సాధించింది. ‘ఆపరేషన్ అమానత్’ కింద 2026 జనవరి నుంచి జూన్ వరకు 658 కేసులను పరిష్కరించి, రూ.2,24,12,510 విలువైన నగదు, బంగారు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ముఖ్యమైన పత్రాలు తదితర వస్తువులను సంబంధిత యజమానులకు అందజేసింది. 2024 జనవరి నుంచి 2026 జూన్ వరకు మొత్తం 2,747 కేసులను పరిష్కరించి రూ.7.28 కోట్లకు పైగా విలువైన పోగొట్టుకున్న వస్తువులను స్వాధీనం చేసుకుని యజమానులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. 2025లో 1,111 కేసుల్లో రూ.2.53 కోట్ల విలువైన ఆస్తులు, 2024లో 978 కేసుల్లో రూ.2.50 కోట్ల విలువైన వస్తువులను తిరిగి అందజేసినట్లు వెల్లడించారు. ఆపరేషన్ అమానత్ విజయానికి 700కుపైగా సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, రిజర్వేషన్ వివరాలు, ప్రయాణ సమాచారం, గుర్తింపు పత్రాల ఆధారంగా యజమానులను వేగంగా గుర్తించడం, స్వాధీనం చేసుకున్న వస్తువులను పారదర్శక విధానంలో భద్రపరచి ధృవీకరణ అనంతరం అప్పగించడం వంటి చర్యలు కీలకంగా నిలిచాయని అధికారులు తెలిపారు.

## ‘ప్రజాపాలన’ సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు

నోడల్ అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ‘ప్రజాపాలన’లో ప్రభుత్వం దృష్టికి వచ్చిన సమస్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో చర్చించి,వాటి పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని నోడల్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’ అమలు తీరుపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ’ అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలను, సవాళ్లను సంజయ్ జాజుకు వివరించారు. జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుకూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని వారు సూచించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని కూడా ఆయన వివరించారు. ఈ సమీక్షాసమావేశంలో వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు,కార్యదర్శులు,నోడల్ అధికారులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ ఆర్థిక, ఆర్థికేతర అంశాలను వేర్వేరుగా గుర్తించి, ఆయా సమస్యల తీవ్రతను బట్టి ప్రధాన్యత క్రమంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## జాతీయ వారసత్వ జాబితాలో మధ్యప్రదేశ్‌కు అరుదైన గౌరవం

● మైహార్ బ్యాండ అగారియా ఇనుము కరిగింపు కళ.. ● నిమారి వంటకాలకు జాతీయ గుర్తింపు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారతీయ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో మధ్యప్రదేశ్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. రాష్ట్రానికి చెందిన మైహార్ బ్యాండ అగారియా గిరిజనుల సాంప్రదాయ ఇనుము కరిగించే కళ, నిమారి సంప్రదాయ వంటకాలు భారతదేశ జాతీయ అమూర్త (అరూప) సాంస్కృతిక వారసత్వ (ఐసిహెచ్) జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ గుర్తింపు రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి జాతీయ స్థాయిలో ముద్ర వేయడమే కాకుండా, భవిష్యత్తులో యునెస్కో అపూర్వ సాంస్కృతిక వారసత్వ జాబితాలో స్థానం పొందేందుకు బలమైన పునాది వేసింది.ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ నాయకత్వంలో మధ్యప్రదేశ్ తన సజీవ సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతున్న నేపథ్యంలో ఈ విజయాన్ని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించింది. భార త ప్రభుత్వ నోడల్ సంస్థ సంగీత నాటక అకాడమీ ఈ మూడు సంప్రదాయాలను జాతీయ వారసత్వ జాబితాలో చేర్చింది.మధ్యప్రదేశ్ పర్యాటక శాఖ కార్యదర్శి, టూరిజం బోర్డు ఎండి డాక్టర్ ఇళయరాజా టి. మాట్లాడుతూ ఈ గుర్తింపు రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. యునెస్కో స్థాయి గుర్తింపుకు ఇది మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న అగారియా గిరిజనుల ఇనుము కరిగించే సంప్రదాయం దేశీయ లోహ శాస్త్ర నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుండగా, ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్ స్థాపించిన మైహార్ బ్యాండ భారతీయ శాస్త్రీయ సంగీతానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. అలాగే నిమార్ ప్రాంతానికి చెందిన సంప్రదాయ వంటకాలు ఆ ప్రాంత వ్యవసాయ, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ తరతరాలుగా కొనసాగుతున్నాయి. ఈ మూడు సంప్రదాయాలకు లభించిన జాతీయ గుర్తింపు మధ్యప్రదేశ్ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేయడంతో పాటు, రాష్ట్రంలో వారసత్వ మరియు సాంస్కృతిక పర్యాటక రంగాల అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యా సంస్థలకు వాహనాల విరాళం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సామాజిక బాధ్యతకు పెద్దపీట వేస్తూ 71వ బ్యాంక్ డే వేడుకలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్ సర్కిల్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యా, సంక్షేమ సంస్థలకు వాహనాలను విరాళంగా అందజేయడంతో పాటు జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టర్డ్ అకౌంటెంట్స్ డేను పురస్కరించుకుని వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లను ఘనంగా సత్కరించింది. ఆర్థిక సేవలతో పాటు సమాజాభివృద్ధికి ఎస్‌బీఐ కట్టుబడి ఉందని బ్యాంకు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నీలేశ్ ద్వివేది ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు సతీష్ కుమార్, రణ్‌విజయ్ ప్రతాప్, ఆర్. గణేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 71వ బ్యాంక్ డే ప్రతిజ్ఞ చేశారు. సిఎస్‌ఆర్ కార్యక్రమాల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని సాధన ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పెషల్ చిల్డ్రన్కు ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల రవాణా కోసం మినీవ్యాన్‌ను, హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్కు విద్యార్థులు, అధ్యాపకుల రాకపోకల కోసం 52 సీట్ల బస్సును విరాళంగా అందజేశారు. అనంతరం వాహనాలను బ్యాంకు ఉన్నతాధికారులు ప్రారంభించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎస్‌బిఐకి సేవలందిస్తున్న 11 మంది వైద్యులను సన్మానించారు. అలాగే చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా బ్యాంకు ఆడిటర్లు సిఎస్‌ఆర్ మూర్తి, డి. విజయ్ కుమార్లను చీఫ్ జనరల్ మేనేజర్ నీలేశ్ ద్వివేది ఘనంగా సత్కరించారు.డిప్యూటీ జనరల్ మేనేజర్, సిఎస్‌డిఒ సురజిత్ త్రిపాఠి కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది. బ్యాంకింగ్ సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఎస్‌బిఐ అధికారులు తెలిపారు.

## 4 వ రోజుకు చేరిన
# విద్యార్థి నేతల నిరాహార దీక్ష



**న్యూఢిల్లీ :** పదే పదే పరీక్షా పత్రాల లీక్, పరీక్షల్లో అవకతవకలపై బాధ్యాతాయుతంగా ఉండాలని, విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోజ్ జనతా పార్టీ (సిజెపి) గత 12 రోజుల నుంచి నిరసన ప్రదర్శన కొనసాగిస్తోంది. అయితే ప్రధాన వేదికకు దూరంగా, నిరసన స్థలంలోని ఒక ప్రత్యేక వేదికపై కూర్చున్న 'ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్' (ఐసా)కు చెందిన ఆరుగురు విద్యార్థులు కూడా నాలుగు రోజుల నుంచి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారు. వారిలో నేహా (ఐసా– అఖిల భారత అధ్యక్షురాలు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పిహెచ్‌డి స్కాలర్), డానిష్ (జెఎన్‌యుఎస్‌యు జాయింట్ సెక్రటరీ), మనీష్ (ఐసా ఉత్తరప్రదేశ్ అధ్యక్షుడుష అలహాబాద్ యూనివర్సిటీలో పిహెచ్‌డి స్కాలర్), దీపక్ కుమార్ వర్మ (ఐసా ఢిల్లీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు), హృషికేష్ (జెఎన్‌యులోని బరాక్ హాస్టల్ అధ్యక్షుడు), ఆమీన్ (ఎయుడి స్టూడెంట్స్ కౌన్సిల్ మాజీ సిసి సభ్యుడు, అంబేద్కర్ యూనివర్సిటీ ఢిల్లీలో పిహెచ్‌డి స్కాలర్). కాగా, జెఎన్‌యుఎస్‌యు జాయింట్ సెక్రటరీ డానిష్ రక్తంలో చక్కెర స్థాయి 61 ఎంజి/డిఎల్‌కు పడిపోయిందని, అలాగే ఆరోగ్య కారణాల దృష్ట్యా దీక్షను విరమించాలని వైద్యులు ఆమీన్, దీపక్ కుమార్ వర్మలకు సూచించారని ఐసా తెలిపింది. అయినప్పటికీ, ఆ విద్యార్థులు తమ నిరాహార దీక్షను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. 'సోనమ్ వాంగ్‌చుక్ లధాఖ్', ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనే రెండు అంశాలపై నిరాహార దీక్ష చేశారు. కానీ ప్రధాన్ రాజీనామా కోసం మా పోరాటం ఈ రోజు మొదలైంది కాదు. ఆయన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, వరుసగా ప్రశ్నపత్రాల లీకేజీలు మొదలైన 2021 నుండే తాము ఈ సమస్యలను లేవనెత్తుతున్నామను అని నేహా అన్నారు. 'కేవలం మాకు మాత్రమే ఎదురవుతున్నాయని తాము భావించిన అనుభవాలకు రాజకీయాలు ఒక భాషను (అవగాహనను) అందించాయి. వ్యక్తిగతమని తాము భావించిన అనేక విషయాలు వాస్తవానికి ఒక పెద్ద వ్యవస్థలో భాగమని అవి మాకు తెలియజేశాయి' అని ఆమె అన్నారు. మునుపటి తరాలు సృష్టించిన అవకాశాలను కాపాడుకోవడానికి నేటి విద్యార్థులు కృషి చేస్తున్నారని ఆమె నొక్కి చెప్పారు.

## జూన్‌లో 1.95లక్షల కోట్లకు చేరిన
# జిఎస్‌టి వసూళ్లు

- 14శాతం పెరుగుదల నమోదు
- ప్రభుత్వ గణాంకాలు వెల్లడి




**న్యూఢిల్లీ :** దిగుమతులు, దేశీయ సరఫరాల నుంచి అధిక పన్నుల వసూళ్ల కారణంగా జూన్‌లో వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు 14శాతం పెరిగి సుమారు 1.95లక్షల కోట్లకు చేరాయి. బుధవారం ఈ విషయాన్ని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. స్థూల వస్తు సేవల పన్ను రాబడులు మే నెలలో 1.94 లక్షల కోట్లకు పైగా, 2025 జూన్‌లో 1.71లక్షల కోట్లుగా ఉన్నాయి. డేటా ప్రకారం, దేశీయ లావాదేవీల నుంచి స్థూల వసూళ్లు 6.5 శాతం పెరిగి 1.35లక్షల కోట్లకు చేరాయి. వీటిలో కేంద్ర జిఎస్‌టి (సిజిఎస్‌టి), రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి), సమీకృత జిఎస్‌టి (ఐజిఎస్‌టి) వసూళ్లు కూడా వరుసగా రూ.378,376 కోట్లు, రూ.45,116 కోట్లు, రూ.52,282 కోట్లుగా ఉన్నాయి. దిగుమతులపై జిఎస్‌టి ఆదాయం 34.6 శాతం పెరిగి రూ. 32,436 కోట్లకు చేరాయి. రీఫండ్స్‌ను సర్దుబాటు చేసిన తర్వాత నికర వసూళ్లు 11.2శాతం పెరిగి జూన్‌లో 1.62లక్షల కోట్లకు పైగా చేరాయి. ఎకెఎం గ్లోబల్, లీడ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్, ఇకేష్ నాగ్‌పాల్ మాట్లాడుతూ మే 2026తో పోలిస్తే వసూళ్లు దాదాపు స్థిరంగా ఉన్నాయని, ఇది జిఎస్‌టి రాబడులు అకస్మాత్తుగా పెరుగుదలల వల్ల కాకుండా నిలకడగా అధికస్థాయిలో స్థిరపడుతున్నాయని సూచిస్తోందని అన్నారు. 'అనిశ్చితి వాతావరణం ఉన్నప్పటికీ దిగుమతి కార్యకలాపాలు నిలకడగా కొనసాగడాన్ని ప్రతిబింబిస్తూ, దేశీయ వసూళ్లలోని 6.5శాతం వృద్ధిని మించి, స్థూల దిగుమతి రాబడిలో 34.6శాతం వృద్ధి నమోదు కావడం విశేషం.అంతే ప్రోత్సాహకరమైన విషయం ఏమిటంటే, ఈ వృద్ధి రీఫండ్‌లలో 29.1శాతం పెరుగుదల తో పాటు వచ్చింది. వ్యాపారాలకు ద్రవ్య లభ్యతపై ప్రభావం చూపకుండానే బలమైన రాబడి వృద్ధిని సాధించవచ్చని ఇది సూచిస్తుంది' అని నాగ్‌పాల్ చెప్పారు. 2017జులై 1న ప్రవేశపెట్టబడిన జిఎస్‌టి 17 కేంద్ర, రాష్ట్ర పన్నులు,13 సెస్సులతో కూడిన సంక్లిష్టమైన వ్యవస్థ స్థానంలో ఏకీకృత పరోక్ష పన్నుల విధానాన్ని తీసుకువచ్చింది. ఈ నెలతో జిఎస్‌టి అమలులోకి వచ్చి 9ఏళ్లు పూర్తి అయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో, స్థూల జిఎస్‌టి వసూళ్లు 8.4శాతం పెరిగి, సుమారు రూ.6.36లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందులో దేశీయ లావాదేవీల ద్వారా నుంచి వచ్చే పన్ను ఆదాయంలో 2.8శాతం వృద్ధి, దిగుమతులలో 26.2 శాతం వృద్ధి ఉన్నాయి. పశ్చిమ ఆసియా పరిస్థితుల కారణంగా ఆరు అంతరాయాలు ఎదురైన నెలలో జిఎస్‌టి నెలవారీ వసూళ్లు రూ.2లక్షల కోట్లకు చేరువవుతున్నాయని, ఇది దేశ స్థితి స్థాపకతకు నిజమైన ప్రతిబింబమని డెలాయిట్ భారతదేశ భాగస్వామి ఎం.ఎస్. మణి చెప్పారు. జిఎస్‌టి రీఫండ్‌లను వేగవంతం చేయడం అనేది వ్యాపార ద్రవ్యత పట్ల ప్రభుత్వ చురుకైన నిబద్ధతను నొక్కిచెబుతుందని, పరిశ్రమ వృద్ధికి వర్కింగ్ క్యాపిటల్ పరిమితులు ఆటంకం కలుగకుండా చూస్తుందని ఇవై ఇండియా ట్యాక్స్ పార్ట్‌నర్ సౌరభ్ అగర్వాల్ చెప్పారు. జూన్‌లో బలమైన జిఎస్‌టి వసూళ్లు ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు పెరుగుతున్న నిబంధనల పాటింపు అవగాహనకు మరొక సూచిక అని బిడిఓ ఇండియా భాగస్వామి, పరోక్ష పన్ను, పన్ను, నియంత్రణ విభాగాధిపతి మౌలిక్ మనాకివాలా తెలిపారు.

## మోటారు వాహన ప్రమాద బాధితులపై
# సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ



**న్యూఢిల్లీ :** మోటారు ప్రమాద పరిహారం విషయంలో ఏకరూపత తీసుకురావడమే లక్ష్యంగా, మరణించిన బాధితులు లేదా క్లెయిమ్‌దారుల వార్షిక ఆదాయాన్ని ఆదాయపు పన్ను రిటర్న్‌ల ఆధారంగా ఎలా నిర్ధారించాలనే దానిపై బుధవారం సుప్రీంకోర్టు ఒక కీలకమైన తీర్పు వెలువరించింది. ఈ తీర్పులో దీనికి సంబంధించి మార్గదర్శకాలను నిర్దేశించింది. జీతం తీసుకునే వ్యక్తులకు వార్షికాదాయాన్ని చూపించడానికి గత సంవత్సరపు ఆదాయపు పన్ను రిటర్న్స్ (ఐటిఆర్) మాత్రమే సరిపోతుందని, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు గత మూడు సంవత్సరాల వరకు ఐటిఆర్‌లలో వెల్లడించిన సగటు ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానం మార్గదర్శకాలను నిర్దేశించింది. మోటార్ వెహికిల్స్ చట్టం కింద వార్షికాదాయాన్ని లెక్కించడానికి కఠిన మైన సూత్రం ఉండకూడదని, అయితే వారి ఐటిఆర్‌ఎస్ ఆధారంగా పరిహారాన్ని మదింపు చేసే ప్రయోజనం కోసం జీతభత్యాలు పొందే ఉద్యోగులు, స్వయం ఉపాధి వ్యక్తుల మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపుతూ న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది.'ఈ కోర్టు పరిశీలనాత్మక అభిప్రాయం ప్రకారం, మరణించిన వ్యక్తి /దావాదారుడి ఆదాయాన్ని లెక్కించడానికి కచ్చితమైన సూత్రం ఏదీ ఉండదు. మోటారు వాహన చట్టం కింద పరిహారం కోసం ఒకరి ఆదాయాన్ని అంచనా వేసే విషయంలో, ఐటిఆర్‌లు చట్టబద్ధమైన పత్రాలుగా ఉండి, ఒక ముఖ్యమైన సూచనగా ఉంటాయి' అని తీర్పు రచించిన జస్టిస్ కరోల్ చెప్పారు. వార్షికాదాయాన్ని అంచనా వేసే విషయంలో జీతభత్యాలు పొందే వ్యక్తులు, స్వయం ఉపాధి వ్యక్తుల మధ్య విభజన చేయాలని సీనియర్ న్యాయవాది జె.ఆర్.మిధా చేసిన వాదనలతో తీర్పు ఏకీభవించింది.దేశ వ్యాప్తంగా వివిధ కోర్టులు అనుసరిస్తున్న విభిన్న విధానాలను గుర్తించిన ధర్మాసనం, కొన్ని కోర్టులు కేవలం తాజా ఐటిఆర్‌లపైనే ఆధారపడగా, మరికొన్ని గత సంవత్సరాల రిటర్న్స్‌లలోని ఆదాయాన్ని సగటున లెక్కించాయని, ఇది అస్థిరమైన అవార్డులకు దారితీసిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'మా అభిప్రాయం ప్రకారం, జీతం తీసుకునే వ్యక్తులకు వారి ఐటిఆర్ మాత్రమే జీతం ద్వారా వచ్చే వార్షికాదాయాన్ని చూపించడానికి గత సంవత్సరం సరిపోతుంది. కేవలం గత ఏడాదిని మాత్రమే పరిగణనలోనికి తీసుకోవడానికి కారణం ఏమిటంటే పదోన్నతుల ఆర్థిక ప్రభావం గణనీయంగా ఉంటుంది. అది ఆ సంవత్సరానికి సంబంధించిన ఐటిఆర్‌లో మాత్రమే ప్రతిబింబించవచ్చు' అని బెంచ్ పేర్కొంది.అయితే ప్రమాదానికి కొద్ది కాలం ముందు పదోన్నతి లేదా జీతం సవరణ జరిగి తాజా రిటర్న్‌లో పూర్తిగా ప్రతిబింబించని సందర్భంలో, న్యాయస్థానాలు పదోన్నతి లేఖలు, ఇతర ధృవీకరణ ఆర్థిక రికార్డులను కూడా పరిగణలోనికి తీసుకోవచ్చని ధర్మాసనం తెలిపింది.వ్యాపార ఆదాయం హెచ్చుతగ్గులకు లోనయ్యే స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, వ్యాపార యజమానుల విషయంలో సాధారణంగా గత మూడు సంవత్సరాల వరకూ ఐటిఆర్‌లలో వెల్లడించిన సగటు ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని ధర్మాసనం పేర్కొంది.నిర్మాణవ్యాపారవేత రష్మీ రేఖ త్రిపాఠి తరపు న్యాయవాది శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌పై దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ దావాదారులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని కూడా సుప్రీంకోర్టు పెంచింది.

# ఓట్ల కోసం బిజెపి రామభజన చేస్తోంది

## 'ఆప్' నిజమైన సనాతనవాది : కేజ్రీవాల్




**న్యూఢిల్లీ :** రాజకీయ లబ్ధి కోసం బిజెపి శ్రీరాముడి పేరును వాడుకుంటోందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. ఆప్ నిజమైన సనాతనవాది అని, తన విలువలకు నిజమైన అంకితభావంతో పనిచేసిందని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిజెపి తన ప్రసంగాలలో, ఎన్నికల ప్రచారాలలో తరచుగా శ్రీరాముడిని, రామ మందిరాన్ని ప్రస్తావిస్తున్నప్పటికీ, ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆలయాన్ని సందర్శించి ప్రార్థనలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బిజెపి శ్రీరాముడి పేరుతో ఓట్లు అడుగుతుంది, కానీ వారు ఆయనను దేవుడిగా పరిగణించరని విమర్శించారు. రామ మందిరంలో విరాళాల దొంగతనం వల్ల దేశంలోని సనాతనులందరూ బాధపడ్డారని, కేంద్రంలోనూ, యుపిలోనూ బిజెపి అధికారం కోల్పోతుందని జోస్యం చెప్పారు. రామ మందిర ప్రతిష్ఠ జరిగి రెండేళ్లకు పైగా గడిచినా, ఒక్క బిజెపి సీనియర్ నాయకుడు కూడా ఆలయాన్ని సందర్శించినట్లు బహిరంగ రికార్డు ఏదీ లేదని కూడా కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ వాదన చేసే ముందు తాను బహిరంగంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని పరిశీలించానని, ఉత్తరప్రదేశ్‌లోని పాత్రికేయులతో కూడా మాట్లాడానని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని తాను ఒక్కడినే లేవనెత్తడం లేదని, చాలా మంది భక్తులు దీనికి సమాధానం కోరుకుంటున్నారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అన్నారు. ఆలయ విరాళానికి సంబంధించిన అవకతవకల ఆరోపణలపై వివాదాన్ని ప్రస్తావిస్తూ, ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా భక్తులు కలత చెందారని కేజ్రీవాల్ పేర్కొన్నారు. నిజమైన బాధ్యులను రక్షిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో మరిన్ని వివరాలు వెలుగులోకి రావచ్చని చెప్పారు. తమ పార్టీ చేపట్టిన మత, సంక్షేమ కార్యక్రమాలను కేజ్రీవాల్ ప్రముఖంగా ప్రస్తావించారు. పంజాబ్‌లో నిర్వహిస్తున్న భజన కార్యక్రమాలు, ఆలయ పునరుద్ధరణ ప్రయత్నాలు, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన యాత్రా సౌకర్య కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు.

## శ్రీరాముడు, రాజ్యాంగం
# రెండింటికీ బిజెపి ద్రోహం

- లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు రాజ్యాంగాన్ని రక్షించుకున్నారు
- ప్రతిపక్ష ఎంపిల ఫిరాయింపుతో దాన్ని ఇప్పుడు బిజెపి బలహీనపరుస్తోంది : అఖిలేశ్ యాదవ్





**న్యూఢిల్లీ :** ఒకవైపు శ్రీరాముడికి, మరోవైపు రాజ్యాంగాన్ని రెండింటికీ బిజెపి ద్రోహం చేసిందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. అయోధ్యలోని రామమందిరంలో భక్తులు సమర్పించిన కానుకల చోరీ ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ, ఆ విలువైన వస్తువులన్నీ తిరిగి రావాలని తాను కోరుకుంటున్నట్లు యాదవ్ చెప్పారు. 'నిజం బయటకు వచ్చినా రాకపోయినా, కనీసం వెండి, బంగారం, వజ్రాలు, ఆభరణాలు తిరిగి ఇవ్వాని, బంగారు, వెండి పాదుకలను కూడా తిరిగి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలేశ్ మాట్లాడారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు రాజ్యాంగాన్ని కాపాడిన తర్వాత, ఇప్పుడు ప్రతిపక్ష ఎంపిలను ఫిరాయించేలా చేయడంతో బిజెపి దానిని బలహీనపరచడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 'మర్యాదకు మొదటి పేరు శ్రీరాముడు, రెండవ పేరు రాజ్యాంగం. బిజెపి ఈ రెండింటికీ ద్రోహం చేసింది. శ్రీరాముడిని, రాజ్యాంగాన్ని రెండింటినీ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. ప్రజలు తమ ఓటు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడారు. ఇప్పుడు బిజెపి ప్రతిపక్ష ఎంపిలను తమ వైపు తిప్పుకోవడం ద్వారా రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకుంటోంది. ఇది చాలా తీవ్రమైన విషయమని అఖిలేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. రామమందిరానికి సంబంధించిన ఇటీవలి పరిణామాలు బిజెపిని రాజకీయంగా బట్టబయలు చేశాయని ఎస్‌పి అధినేత పేర్కొన్నారు. బిజెపి రాజకీయ నిధుల గురించి ఆందోళన చెందుతోందని ఆరోపించిన యాదవ్, ప్రజలకు నమ్మకం పోతే విరాళాలు ఆగిపోతాయని ఆ పార్టీ భయపడుతోందన్నారు. ఎన్నికలకు విరాళాలు, చందాలు ప్రధాన బలంగా మారాయి కాబట్టి, అవి ఆగిపోతాయేమోనని వారు ఆందోళన చెందుతున్నారన్నారు. అవినీతి వనరులే ప్రభుత్వాల ఏర్పాటుకు ఆధారంగా మారాయని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందిదన్నారు. బిజెపి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, రాజ్యాంగం, విశ్వాసం,భక్తితో చెలగాటం ఆడిందని దుయ్యబట్టారు. 'భారతదేశంలో ఈ సంప్రదాయం లేని సనాతన కుటుంబం అంటూ ఏదీ లేదు. కానీ ఈ రోజుల్లో ప్రజలు ఎప్పుడు ఆలయాన్ని సందర్శించాలి, తమ విశ్వాసాన్ని ఎలా వ్యక్తపరచాలి అనే విషయాలను కూడా బిజెపినే నిర్ణయించాలనుకుంటోంది. ఇది మన సంప్రదాయం కాదు' అని ఆయన అన్నారు.

## సబ్జెక్టు కమిటీకి పంపకుండానే కేరళ ఆర్థికబిల్లు
# సభ నుంచి ప్రతిపక్షాలు వాకౌట్



**తిరువనంతపురం :** మద్యం ఉత్పత్తులపై పన్నులకు సంబంధించి కేరళ అసెంబ్లీలో వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. కొన్ని రకాల మద్యం ఉత్పత్తులపై పన్నులను భారీగా తగ్గించాలని ప్రతిపాదించే 'కేరళ ఆర్థిక బిల్లు'ను సబ్జెక్ట్ కమిటీకి పంపకుండానే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రతిపక్ష ఎల్‌డిఎఫ్ బుధవారం అసెంబ్లీ కార్యకలాపాలను బహిష్కరించింది. ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ ఈ బిల్లును పరిశీలన కోసం సభలో ప్రవేశపెట్టిన తర్వాత ఈ నిరసన చోటుచేసుకుంది. సభ ముందుకు తీసుకురావడానికి ముందే ఈ బిల్లును సబ్జెక్ట్ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి ఉండాల్సిందని ఎల్‌డిఎఫ్ పేర్కొంది. ఈ బిల్లును అత్యంత తొందరపాటుతో తీసుకువచ్చారని, ఇది ప్రధానంగా మద్యం విధానానికి సంబంధించినదని పేర్కొంటూ మాజీ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. సాధారణంగా, ఇటువంటి స్వభావం కలిగిన ఆర్థిక బిల్లును సబ్జెక్ట్ కమిటీకి పంపాలి, కానీ ఈ విషయంలో అలా జరగలేదని ఆయన అన్నారు. అందుల్లో దాదాపు అన్ని ముఖ్యమైన అంశాలు మద్యం గురించే ఉన్నాయని, ఇతర ముఖ్యమైన అంశాలు ఏమీ లేవు అని ఆయన అన్నారు. ఇంతటి ముఖ్యమైన ప్రతిపాదనను సమగ్ర చర్చల తర్వాతే అమలు చేస్తామని సభ్యులకు హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. కమిటీని పక్కన పెట్టడం శాసనసభ పాత్రను బలహీనపరుస్తుందని బాలగోపాల్ అన్నారు. 'సబ్జెక్ట్ కమిటీకి పరిశీలించే అవకాశం ఇవ్వకుండానే ఈ ఆర్థిక బిల్లును నేరుగా సభ ముందుకు తీసుకురావడం శాసనసభ హక్కులను దెబ్బతీస్తుందని, ఇది చర్చను ప్రోత్సహించడానికి బదులుగా నిరుత్సాహపరిచే విధానాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన చెప్పారు. కేరళ జిఎస్‌టి చట్టానికి సవరణలు ప్రతిపాదించడం (కొన్ని వర్గాలపై 120 శాతం పన్ను విధించడంతో సహా), దాదాపు మూడేళ్లుగా చర్చలో ఉన్న విధానానికి సంబంధించినది కావడంతో, ఈ బిల్లులోని సారాంశంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. కాగా, విధానపరమైన అభ్యంతరాన్ని స్పీకర్ తిరస్కరించిన తర్వాత, తగినంత చర్చ లేకుండానే ప్రభుత్వం ఒక కీలక విధానపరమైన మార్పును ముందుకు తీసుకువస్తోందని ప్రతిపక్ష నాయకుడు పినరయి విజయన్ ఆరోపించారు. బిల్లులో ఎటువంటి పెద్ద మార్పులు ఉండవని సమాచారం అందడంతో, బిఎసి సమావేశంలో ప్రతిపక్షం మొదట ఆ ప్రతిపాదనకు అంగీకరించిందని విజయన్ తెలిపారు. అంతటి కీలకమైన అంశాన్ని ఈ విధంగా తీసుకువస్తున్నారని మాలో ఎవరికీ తెలియదు అని ఆయన అన్నారు. రైతులు, చిన్న పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చేలా స్థానికంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులతో తయారు చేసే 'ఫ్రూట్ వైన్' (పండ్ల వైన్) ప్రోత్సాహం గురించి మాత్రమే గతంలోని ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం చర్చించిందని, కానీ ఎప్పుడూ తుది నిర్ణయం తీసుకోలేదని విజయన్ చెప్పారు.

# వాణిజ్య ఎల్‌పిజి ధర తగ్గింపు

- 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర రూ. 183.50 తగ్గించిన చమురు సంస్థలు
- ఎటిఎఫ్ ధర లీటరుకు రూ. 5 తగ్గింపు
- నయారా పెట్రోల్ లీటర్‌కు రూ. 5, డీజిల్‌పై రూ. 3 తగ్గింపు



**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఇంధన సరఫరా నిలిచిపోవడంతో వాణిజ్య సిలిండర్ ధరను భారీగా పెంచిన కేంద్ర ప్రభుత్వం తాజాగా కాస్త తగ్గించింది. అక్కడి పరిస్థితులు కొద్దిగా సద్దుమణిగి ఎల్‌పిజి సరఫరా మెరుగుపడుతున్న క్రమంలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఉపయోగించి 19 కిల్లోల వాణిజ్య ఎల్‌పిజి సిండర్‌పై ధరపై రూ. 183.50 పైసలు తగ్గిస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. అయితే ఈ ఏడాదిలో ధరలు తగ్గించడం ఇదే తొలిసారి. తాజాగా ధర తగ్గింపుతో ప్రస్తుతం 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధర రూ. 2,930గా ఉందని చమురు కంపెనీలు తెలిపాయి. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో, గత నెలలో వాణిజ్య ఎల్‌పిజి ధరలు 19 కిలోల సిలిండర్‌కు రూ. 3,113 అనే గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. వాణిజ్య ఎల్‌పిజి ధరలను ప్రతి నెలా 1వ తేదీన, అంతకుముందు నెలలోని సగటు ప్రామాణిక ధరల ఆధారంగా సవరిస్తారు. అయితే, గృహ వినియోగ 14.2 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర రూ. 942 వద్ద ఎలాంటి మార్పు లేకుండా అలాగే ఉంది. దీని ధరలను చివరిసారిగా జూన్ 7న రూ. 29 మేర పెంచారు. ఇక ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ప్రైవేట్ ఇంధన విక్రయ సంస్థ 'నయారా ఎనర్జీ' పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించింది. గత రెండేళ్లలో పంప్ ధరలను తగ్గించిన మొదటి విక్రయ సంస్థగా ఇది నిలిచింది. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం ఎటిఎఫ్ ధరలను లీటరుకు సుమారు రూ. 5 తగ్గించారు. దీంతో ఢిల్లీలో ధర లీటరుకు సుమారు రూ. 110కి చేరింది. వాణిజ్య 19 కిలోల ఎల్‌పిజి సిండర్ ధర తగ్గింపుతో పాటు 5 కిలోల 'ఫ్రీ ట్రేడ్ ఎల్‌పిజి' (ఎఫ్‌టిఎల్) సిలిండర్ ధరను కూడా రూ. 13 తగ్గించి, రూ. 808.50కి నిర్ణయించారు. గత నెలలో ప్రభుత్వం ఎటిఎఫ్ ధరల స్థిరీకరణ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని కింద, పాల్గొనే విమానయాన సంస్థలు మూడేళ్ల వరకు లీటరుకు రూ. 115 స్థిర ధరకే జెట్ ఇంధనాన్ని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకాన్ని ఎంచుకోని విమానయాన సంస్థలు మాత్రం అప్పటి మార్కెట్ ధరలనే చెల్లిస్తూ ఉంటాయి. మరోవైపు, నయారా ఎనర్జీ తన 7,000కు పైగా ఇంధన కేంద్రాల నెట్‌వర్క్‌లో పెట్రోల్ ధరలను లీటరుకు రూ. 5, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 తగ్గించినట్లు వర్గాలు తెలిపాయి. ఇరాన్ సంఘర్షణ చెలరేగి అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన తర్వాత ఇంధన ధరలను పెంచిన తొలి రిటైలర్లలో నయారా ఒకటి. మార్చి 26న, ఇది పెట్రోల్ ధరలను లీటరుకు రూ. 5, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 పెంచింది.

## విరాళాల చోరీ కేసులో 'సిట్' దర్యాప్తు గడువు పొడిగింపు



**న్యూఢిల్లీ :** అయోధ్యలోని రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ ఆరోపణలను దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 15 రోజుల గడువు పొడిగింపును మంజూరు చేసింది. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేయడానికి, దర్యాప్తు పరిధిని విస్తరించడానికి సిట్ పదవీకాలాన్ని పొడిగించినట్లు అధికారులు పేర్కొన్నారు. 'అయోధ్యలో విరాళాలకు సంబంధించిన కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ గడువును ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈనెల 15 వరకు పొడిగించారు. ఈ కేసులోని వివిధ అంశాలపై సమగ్ర విచారణ జరపడానికి సిట్ ముఖ్యమంత్రిని అదనపు సమయం కోరింది. వారి అభ్యర్థనను అంగీకరిస్తూ, 15 నాటికి నివేదికను సమర్పించాలని ముఖ్యమంత్రి సిట్ ఆదేశించారు' అని యుపి ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి జూన్ 13న ముగ్గురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో దర్యాప్తు కోసం వారికి 15 రోజుల సమయం ఇచ్చారు. జూన్ 23న సిట్ ప్రాథమిక నివేదిక సమర్పించిన తర్వాత, 25న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అలాగే అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామశంకర్ యాదవ్ (అలియాస్ తిన్ను యాదవ్) అనే ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ సిట్‌లో లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ (ఐఎఎస్), ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఎస్ (ఐపిఎస్), ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి నీల్ రతన్ సభ్యులుగా ఉన్నారు.

# హిమాచల్‌లో భారీ వర్షాలు

- రాష్ట్రమంతా విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- అనేక ప్రాంతాల్లో రోడ్లను ముంచెత్తిన వరదలు

**సిమ్లా :** నైరుతి రుతుపవనాలు హిమాచల్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. మంగళవారం ప్రవేశించిన రుతుపవనాలు, బుధవారం రాష్ట్రమంతటా విస్తరించాయి. ఈనెల 4వ తేదీ మినహా 2 నుండి 6వ తేదీ వరకు వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందని సిమ్లాలోని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఆ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. సిమ్లా, మనాలి, ధర్మశాల వంటి ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల రోడ్లు దిగ్బంధనానికి గురయ్యాయి. నదీ జలాలు పెరగడం, విద్యుత్ అంతరాయాలు ఏర్పడటం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో, మండి జిల్లాలోని 'అట్' సమీపంలో ఒక మహిళ బండరాయి తగలడంతో మరణించినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల చంబా జిల్లాలోని లనోట్, ఫాగ్‌డోగ్ గ్రామాల్లో వరద పరిస్థితులు ఏర్పడ్డాయి. కొండచరియల నుండి జారిపడిన శిథిలాలు రెండు ఇళ్లలోకి చొచ్చుకురావడంతో గోడలకు పగుళ్లు ఏర్పడి తీవ్ర నష్టం వాటిల్లింది. సంబంధిత అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, బాధితులకు సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జ్ ఎస్‌డిఎం, తహసీల్దార్ అభిరాయ్ సింగ్ ఠాకూర్ తెలిపారు. అధిక వేడి కారణంగా మూసివేసిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం తిరిగి తెరుచుకున్నప్పటికీ, భారీ వర్షాల కారణంగా విద్యార్థుల హాజరు తక్కువగా నమోదైంది. మంగళవారం సాయంత్రం నుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. కాంగ్రా జిల్లాలోని నగ్రోటా సూరియన్‌లో అత్యధికంగా 102.5 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత ఘుమ్రూర్ (95.2 మి.మీ), గులేర్ (87.2 మి.మీ), పాలంపూర్ (74.4 మి.మీ), సలోని (68.2 మి.మీ), జోగిందర్‌నగర్ (48 మి.మీ), కహు (44.5 మి.మీ), దేహ్రా గోపీపూర్ (38.3 మి.మీ), బెర్తిన్ (37.4 మి.మీ),సుజన్‌పూర్ తిరా (36 మి.మీ) ప్రాంతాల్లో వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కొండచరియలు విరిగిపడటంతో షిమ్లా–మతౌర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో షిమ్లా, మండి, బిలాస్‌పూర్, హమీర్‌పూర్ వెళ్లే ప్రయాణికుల కోసం పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల వివరాలను ప్రకటించారు. అనేక నదులు , వాటి ఉపనదులలో నీటి మట్టాలు పెరిగాయి. ఉనా జిల్లాలోని స్వాన్ నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో, ప్రజలు నదికి దగ్గరగా వెళ్లవద్దని అధికారులు సూచించారు.



# వెనెజులాలో 6,461 మంది సజీవుల వెలికితీత

వృద్ధురాలిని కాపాడిన భారత సైన్యం
మూడేళ్ళబాలుడు సురక్షితంగా బయటకు



**కారకస్:**వెనెజులాలో ఏడు రోజులుగా సహాయ బృందాలు 6,461 మందిని శిథిలాలలోంచి సజీవంగా వెలికితీశాయి. వీరిలో మూడు సంవత్సరాల బాలుడు,79 ఏళ్ళ వయసుగల వృద్ధురాలు కూడా ఉన్నారు. సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న భారత సైనికులు ఈ వృద్ధురాలిని కాపాడారు.ఆపరేషన్ అమిస్తాద్‌లో భాగంగా వెనెజులాలో భారత సైన్యం, వైద్యులు, సహాయ బృందాలు శిథిలాలను తొలగించే ప్రక్రియలో పాల్గొంటున్నాయి. రెండు విమానాలలో భారత ప్రభుత్వం సంచార వైద్యశాలలను, మందులను వెనిజులాకు తరలించింది. ప్రస్తుతం శిథిలాల్లోంచి భారత సైనికుల వల్ల విముక్తి పొందిన వృద్ధురాలు ఆర్మీ ఫీల్డ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎక్స్ వేదికగా ఇండియన్ ఆర్మీ ప్రకటించింది.

# హోర్ముజ్ జలసంధిపై హక్కు మాదే:ఇరాన్

- ఇవన్నీ పర్షియన్ ఎత్తుగడలు:వాన్స్ విమర్శ
- మధ్యవర్తి ఖతార్ ద్వారా పరస్పర చర్చలు

**దోహా:**హోర్ముజ్ జలసంధిపై హక్కు మాదేనని దోహా సమావేశంలో ఇరాన్ పునరుద్ఘాటించింది.ఇరాన్ ఈ చర్చల్లో తనదైన పర్షియన్ ఎత్తుగడలు ప్రదర్శిస్తోందని చర్చల్లో పాల్గొంటున్న అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ విమర్శించారు. ''హోర్ముజ్ మా ప్రాదేశిక జలాలు, ఈ జలాలలో హక్కులు మాకే ఉంటాయి, దీనిపై సర్వాధికారాలు మావే, ఈ జలసంధిలో రాకపోకల వ్యవహారాలను మా దేశం మాత్రమే సొంతంగా నిర్వహిస్తుంది'' అని ఇరాన్ స్పష్టం చేసింది. జలమార్గాల విషయంలో అమెరికా-ఇరాన్ మధ్య కొత్త వివాదం తలెత్తిన నేపథ్యంలో ఈ అంశాలు మరోసారి ప్రముఖంగా తెరమీదకు వచ్చాయి. అమెరికా ప్రతినిధులతో ఖతార్ మధ్యవర్తుల ద్వారా ఇరాన్ ప్రతినిధులు బుధవారం ఒప్పంద అమలుపై సాంకేతిక చర్చలు జరిగాయి. తమ అభిప్రాయాలను మధ్యవర్తుల ద్వారా అమెరికా ప్రతినిధులకు తెలియజేస్తున్నారు. అమెరికా తరపున జె.డి.వాన్స్,పశ్చిమాసియాలో ట్రంప్ ప్రత్యేకదూత స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నెర్ చర్చల్లో పాల్గొంటున్నారు. యురేనియంను శుద్ధి



చేసే హక్కు మాకు ఉందని, దానిని ఎవ్వరూ కాదనలేరని, దేశ శాంతియుత ప్రయోజనాలకోసం యురేనియంను తాము శుద్ధిచేసుకుంటామని కూడా ఇరాన్ తరపు ప్రతినిధులు స్పష్టం చేశారు. అదేవిధంగా ఇరాన్ క్షిపణి కార్యక్రమాలపై బేరసారాలుగానీ, చర్చల లావాదేవీలకుగానీ ఎట్టిపరిస్థితుల్లో అవకాశం లేదని కూడా ఇరాన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఒకదేశానికి క్షిపణులు ఉండటాన్ని, ముస్లిం దేశం ఇరాన్‌కు క్షిపణులు ఉండకుండా చేయాలను కోవడం వివక్షతో కూడుకున్న అంతర్జాతీయ విధానంగా మారుతుందని ఇప్పటికే ఆ దేశం స్పష్టం చేసింది. జె.డి.వాన్స్ తొలుత మాట్లాడుతూ, సాంకేతిక చర్చల్లో ఇరాన్ పర్షియన్ ఎత్తుగడలు ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ సాంకేతిక సంభాషణలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఇరాన్ కంటే అమెరికా చర్చల్లో,బయట అన్నివిధాలుగా బలమైన స్థానంలో ఉందని అన్నారు. అదేవిధంగా లెబనాన్‌లో యుద్ధ నియంత్రణకు వీలుగాఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా, దోహా చర్చల తర్వాత ట్రంప్ ఆంద్రూస్‌లో ఎయిర్‌ఫోర్స్ ఒన్ విమానం ఎక్కేముందు పాత్రికేయుతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరవడం, రాకపోకల పునరుద్ధరణ, పశ్చిమాసియాలో శాశ్వత కాల్పుల విరమణ సాధించడం వంటి విషయాలపై ఇరు దేశాల ప్రతినిధులు ఈ చర్చల్లో ఒక అంగీకారానికి రావడానికి ప్రయత్నం చేశారని చెప్పారు. దోహాలో చాలా మంచి సమావేశం జరిగిందని అన్నారు. మేం ఇరాన్‌పై మూడు రాత్రులు తీవ్రస్థాయిలో దాడులతో విరుచుకుపడ్డామని, కానీ ఇప్పుడు సంబంధాలు సజావుగానే ఉన్నాయని ట్రంప్ చెప్పారు.

# పెరూలో శాంతి భద్రల పునరుద్ధరణ ఫుజిమొరి

**లిమా:** దేశంలో శాంతి భద్రతలను పునరుద్ధరిస్తానని దక్షిణ అమెరికా దేశం పెరూ కొత్త అధ్యక్షురాలు కీకో ఫుజిమొరి (51) ప్రజలకు భరోసా ఇచ్చారు. జూన్ ఏడో తేదీన జరిగిన రెండో విడత రన్నాఫ్ ఎన్నికలలో వామపక్ష అభ్యర్థిపై అత్యల్పమైన ఓట్ల తేడాతో ఆమె విజయం సాధించారు. ఇప్పటికే ఆమె నాలుగుసార్లు అధ్యక్ష ఎన్నికల్లో



రన్నాఫ్ పోటీ వరకూ వచ్చి ఓడిపోయి ఎట్టకేలకు ఈసారి గెలిచారు.దీంతో పెరూలో మితవాద ప్రభుత్వం మళ్ళీ ఆవిర్భవించింది. ఫుజిమొరి సాధించిన వి జయానికిగాను ప్రపంచ మితవాదశక్తుల నాయకుడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దక్షిణాఫ్రికాలో వలస వ్యతిరేక ప్రదర్శనలు

- దాడుల భయంలో వేలాదిమంది పరారీ
- ప్రదర్శనలకు ఆమ్నెస్టీ ఖండన



**జోహన్నెస్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో వలస వ్యతిరేక ప్రదర్శనలు పెద్దస్థాయిలో కొనసాగుతున్నాయి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వలస ప్రజల వల్లనే నిజమమైన ఆఫ్రికన్లకు ఉద్యోగాలు, ఉపాధి లభించడం లేదని, వలస ప్రజలు జూన్ 30వ తేదీ లోపు దేశం విడిచి వెళ్ళిపోవాలని కొన్ని సంస్థలు అనధికారికంగా గడువు నిర్దేశించాయి. ఈ గడువు మంగళవారంనాటితో ముగిసింది. కానీ ప్రభుత్వం మాత్ర ఈ గడువును తిరస్కరించింది. ఐతే గడువు తర్వాత విదేశీ వలస ప్రజలపై దాడులు జరుగుతాయని భయాలు సర్వత్రా ఆవరించుకున్నాయి. దీంతో ఎలాంటి అధ కారిక పత్రాలు లేని వేలాదిమంది వలస ప్రజలు ఇప్పటికే దక్షిణాఫ్రికాను వదిలి వెళ్ళిపోయారు. దేశంలో హింసాత్మక ఘటనలు జరుగుతాయని భయాందోళన వ్యక్తమవుతున్న తరుణంలో వరుసగా బుధవారం కూడా దేశవ్యాప్తంగా అనేకచోట్ల ననిరసన ప్రదర్శనలు జరిగాయి. మార్చ్ అండ్ మార్చ్, ఆపరేషన్ దుదులా,ప్రోగ్రెసివ్ ఫోర్సెస్ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలకు పిలుపు ఇచ్చాయి. ప్రదర్శనల సందర్భంగా పోలీసులు అనేక మందిని అరెస్టు చేశారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, నేరాలు, అవినీతి, అక్రమాలకు వలస ప్రజలే కారణమని ఈ సంస్థలు విమర్శించాయి. ప్రజాస్వామ్యం వచ్చినప్పటినుండీ దేశంలో అక్రమ వలసలు పేట్రేగాయని, స్థానిక దక్షిణాఫ్రికా ప్రజలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సంఘాలు డిమాండ్ చేశాయి. ఐతే దేశాధ్యక్షుడు సిరిల్ రామఫోసా ఈ సంధాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శలను సవాలు చేశారు. ఈ సంఘాలకు చెందిన నాయకులతో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించి శాంతియుతంగా ప్రదర్శనలు జరపాలని కోరారు.అదుపుతప్పి ప్రవర్తిస్తే దండిస్తామని హెచ్చరించారు. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సౌత్ ఆఫ్రికా మాత్రం ఈ నిరసన ప్రదర్శనలను వ్యతిరేకించింది. దేశంలో అసమానతలు, నిరుద్యోగం, నేరాలకు పొట్టకూటికోసం వచ్చిన వలస ప్రజలను నిందించకూడదని పేర్కొంది. ఈ ప్రదర్శనలు ప్రశాంతంగా పూర్తికావడంపట్ల దేశ న్యాయశాఖామంత్రి మ్మామలోకో కుబయి ప్రశంసించారు. హింస,నేరాలకు పాల్పడితే ప్రదర్శకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. విదేశీయులను బలిపశువులను చేయడం ప్రభుత్వ బాధ్యతల నుండి పక్కతోవ పట్టించడం అవుతుందని హెచ్చరించింది. ఐతే బయటవారి జోక్యాన్ని సహించబోమని, గడువు ముగిసింది గనుక ఈ సమస్యను మా దేశాధ్యక్షుడితోనే తేల్చుకుండాలని నిరసన ప్రదర్శకుల తరపున నకెలె థెబ్ అన్నారు.

# గాజా,సిరియా,లెబనాన్‌లో బఫర్ జోన్లు కొనసాగిస్తా: నెతన్యాహూ



**టెల్అవీవ్:**గాజా, సిరియా, లెబనాన్ సరిహద్దు ప్రాంతాలలో బఫర్‌జోన్లు కొనసాగిస్తామని, కొత్త గా ఆక్రమించిన ప్రాంతాలలో సెక్యూరిటీ జోన్లలో తమ సైన్యం కొనసాగుతుందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ చెప్పారు. శత్రు భూభాగాలలో బఫర్ జోన్ల కొనసాగింపే తనకు ఎంతో కీలకమైన విషయమన్నారు. కానీ ఈ ప్రాంతాలలో ఇరాన్ పెంచిపోషిస్తున్న ఉగ్రవాద సైనిక మూకలను అడ్డుకోవడంలో ఈ బఫర్ జోన్లు చాలా పరిమితమైన ఫలితాలనే సాధించాయన్నారు. ప్రాంతీయ సంఘర్షణలకు దౌత్యపరమైన పరిష్కారాలను ముందుకు తీసుకువెళ్ళాలన్న అమెరికా ప్రయత్నాలకు ఈ ఉగ్రవాద ముఠాలు ఆటంకాలు కలిగిస్తున్నాయన్నారు.అమెరికా-ఇరాన్ ఒప్పందం తర్వాత సాంకేతిక చర్చల్లో ఇజ్రాయెల్ సైన్యాన్ని అదుపు చేయడానికి, దక్షిణ లెబనాన్‌లో లెబనాన్ సైన్యం ఆధిపత్యం క్రమంగా కొనసాగించడానికి ఒక ఒప్పందం కుదిరింది. దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ దశలో నెతన్యాహూ 'ద పేట్రియాట్స్'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. గాజాలో హమాస్‌పై యుద్ధం ప్రారంభించినప్పటినుండీ ఇప్పటివరకూ మీలో వచ్చిన మార్పు ఏమిటి? అని పాత్రికేయుడు ప్రశ్నించగా ''కొద్దిగా బరువు తగ్గాను'' అని చమత్కరించారు. ఈ వ్యాఖ్యల తర్వాత దేశంలో ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో నెతన్యాహూపై విరుచుకుపడ్డాయి. ఆయన దేశ కీలక సమస్యలను చాలా తేలిగ్గా తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ సామూహిక దండయాత్రతో తనదేశ భద్రతా సిద్ధాంతంలో పెద్ద మార్పురావాల్సిన అవసరం ఉందని తాను భావించానని నెతన్యాహూ చెప్పారు. శత్రురాజ్యాలలో కొత్తగా విస్తరించుకున్న బఫర్ జోన్లలో ఇజ్రాయెల్ సైన్యం కావాల్సినంత కాలం కొనసాగుతుందని చెప్పారు. లెబనాన్‌లో తిష్ఠవేసిన హెజ్బొల్లాను నిరాయుధుల్ని చేసినప్పుడే శాంతి సుస్థిరత సాధ్యపడుతుందన్నారు. ''మూడేళ్ళక్రితం హమాస్ దాడి తర్వాత నేను పాఠాలు నేర్చుకున్నాను, దేశం పాఠాలు నేర్చుకుంది, వాస్తవాలకు అనుగుణంగా మనం ముందుకు సాగాలి, ఈ విషయంలో నేను నిర్ధారణలకు వచ్చాను'' అని చెప్పారు. శత్రభూభాగంలో బఫర్ జోన్లను కొనసాగించడమే తనకు అత్యంత ముఖ్యమైన విషయమని అన్నారు.

# గాజాలో కొనసాగుతున్న మానవతా సంక్షోభం

36 శాతంమందికి ఇంకా ఒంటిపూట భోజనమే
పిల్లల హత్యలు సామూహిక హత్యాకాండలో భాగమే

**గాజా:** గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టించి జూన్ చివరివారం నాటికి 1000 రోజులు గడిచాయి. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరి తొమ్మిది నెలలు గడిచాయి. ఐనప్పటికీ ఇజ్రాయెల్ సైన్యం గాజాలో నియంతృత్వం చెలాయిస్తోంది. గాజా ప్రజల స్వేచ్ఛను,హక్కులను హరిస్తోంది. గాజాలో నేటికీ 36 శాతం మంది ప్రజలు ఒంటిపూట భోజనంతోనే కాలక్షేపం చేస్తున్నారు. గాజాలోకి రోజుకు 600 ట్రక్కుల ఆహారం,మానవతా సహాయాన్ని అనుమతించాలని కాల్పుల విరమణ ఒప్పందంలో ఉన్నప్పటికీ ఆ నిబంధనలు అమలు కావడంలేదు. పాలస్తినా ప్రజలు కుటుంబాలను పోగొట్టుకున్నారు. స్కూళ్ళను కోల్పోయారు. సమాజాన్ని కోల్పోయారు. తల్లిదండ్రుల ఆప్యాయతకు దూరమయ్యారు. మంచి ఆహారాన్ని, ఆరోగ్యాన్ని పోగొట్టుకున్నారు. 95 శాతం ఆసుపత్రులను పథకం ప్రకారం ఇజ్రాయెల్ సైన్యం ధ్వంసం చేసింది. ఒక పథకం ప్రకారం ఈ ప్రక్రియ అంతా కొనసాగింది. యుద్ధం ముగిసిపోయిన తర్వాత అప్పటికీ ఇప్పటికీ పరిస్థితుల్లో తేడా రోజువారీ మరణాలు లేకపోవడం ఒక్కటే. పాలస్తీనియన్ల మౌలిక హక్కులను ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్ తిరస్కరిస్తోంది. గత ఏడాది అక్టోబరులో హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత వేలసార్లు ఐడిఎఫ్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. సైనికుల దాడుల్లో ఈనాటివరకూ 1,045 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మూడేళ్ళ మొత్తం యుద్ధంలో 73000 మంది ప్రాణాలు కోల్పోగా, స్వతంత్ర దర్యాప్తు సంస్థలు ఈ సంఖ్యను 75,000గా ప్రకటించాయి. మరో 1.75 లక్షలమంది గాయపడ్డారు. పాలస్తినా ప్రాంతంలో ఉన్న కాసిని మౌలిక సదుపాయాలు కూడా ధ్వంసమయ్యాయి.పాలస్తినా పిల్లలపై ఇజ్రాయెల్ చేసిన నేరాల నివేదికను కూడా ఐక్యరాజ్యసమితి విడుదల చేసింది.పాలస్తినాలో ఇజ్రాయెల్ దురాక్రమణ హింసాకాండవల్ల 21,289 మంది పిల్లలు హతులయ్యారు. మరో 44,500 మంది గాయపడ్డారు. ఐదేళ్ళలోపు పిల్లలు 5,031 మంది మరణించగా, ఏడాది లోపు పసిబిడ్డలు మరో 1,029 మంది మరణించారు. అప్పుడే పుట్టిన పసికందులు 420 మంది మరణించారు. 2023 అక్టోబరు ఏడో తేదీ నుండి 2025 అక్టోబరు ఏడో తేదీ వరకూ రెండేళ్ళకాలంలో 58,554 మంది పిల్లలు తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయారు. 30 శాతం పిల్లలు మరణించగా, 26 శాతం పిల్లలు గాయపడ్డారు.

# షరతులు అమలు చేయకుండా విద్యుత్తు కనెక్షన్లా?

**ప్రజాపక్షం/హైదరాబాద్:**కోర్టు విధించిన షరతుల ఆధారంగా విద్యుత్తు కనెక్షన్లు పొందిన తర్వాత వాటిని అమలు చేయకుండా కొనసాగించడం కోర్టును మోసం చేసినట్లేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) సమర్పిస్తామని హామీ ఇచ్చి విద్యుత్తు కనెక్షన్లు పొందిన వారు తర్వాత ఆ షరతులు పాటించకపోయినా విద్యుత్తు శాఖ చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ఈ అంశంపై పూర్తి నివేదిక సమర్పించాలని టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్లను ఆదేశించింది. సిద్ధిపేటకు చెందిన నీరుమల్ల కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు. మున్సిపల్ అనుమతులతో నిర్మాణం చేపట్టినా ఓసీ లేదన్న కారణంతో విద్యుత్తు కనెక్షన్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ 2017లో పిటిషన్ దాఖలైంది. రాజేంద్ర కుమార్ బర్జాత్యా వర్సెస్ ఉత్తరప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను ప్రస్తావించిన హైకోర్టు, ఓసీ జారీ అయిన తర్వాతే విద్యుత్తు, నీరు, మురుగునీటి కనెక్షన్లు ఇవ్వాలని, అక్రమ నిర్మాణాలకు ఎలాంటి వాణిజ్య అనుమతులు మంజూరు చేయరాదని గుర్తు చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోర్టుకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని వారిపైనా చర్యలు అవసరమని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలతో విద్యుత్తు కనెక్షన్లు పొందిన తర్వాత ఓసీలు సమర్పించిన కేసులు ఎన్ని, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని, షరతులు ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యల వివరాలతో జూలై 15లోగా నివేదిక ఇవ్వాలని రెండు విద్యుత్తు పంపిణీ సంస్థల చైర్మన్లను ఆదేశించింది. విచారణను కూడా అదే తేదీకి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా 2017 ఏప్రిల్ 17న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను న్యాయమూర్తి గుర్తు చేస్తూ, ఓసీ సమర్పిస్తామని పిటిషనర్ ఇచ్చిన హామీ ఆధారంగానే అప్పట్లో విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించామని పేర్కొన్నారు. దాదాపు పదేళ్లు గడిచినా ఓసీ సమర్పించిన ఆధారాలు లేకపోయినా విద్యుత్తు సరఫరా కొనసాగుతోందని, కోర్టుకు హామీ ఇచ్చి దానిని అమలు చేయకపోవడం కోర్టును మోసం చేయడమేనని, అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సమర్థనీయం కాదని వ్యాఖ్యానించారు.

# మీడియా అకాడమీ చైర్మన్ కొనసాగింపుపై పిటిషనా?

పిటిషనర్‌ను ప్రశ్నించిన హైకోర్టు



**ప్రజాపక్షం/హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవీకాలాన్ని రెండేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్‌కు ఉన్న అర్హత ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. సొసైటీల నమోదు చట్టం కింద చైర్మన్ పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగింపు నిర్ణయాన్ని రాజ్యాంగంలోని 226వ అధికరణం కింద రిట్ పిటిషన్ ఎలా చేస్తారనే ప్రశ్న వేసింది. ప్రభుత్వం శాసన సభ రూపొందించిన చట్టం కింద కాకుండా, సొసైటీ ఉప నియమాల ప్రకారం తీసుకున్న నిర్ణయాన్ని అధికరణం 226 కింద పిటిషన్ ఎలా వేస్తారో వివరించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. పిటిషనర్‌కు రెండు వారాలు గడువు ఇస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీఒR లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులను జారీ చేసింది. వర్కింగ్ జర్నలిస్టు తాడూరు కరుణాకర్ దాఖలు చేసిన పిటిషన్‌లో 2025 ఫిబ్రవరి 4న మీడియా అకాడమీ పాలక మండలిని ఏర్పాటు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుతో పాటు, 2026 ఫిబ్రవరి 25న శ్రీనివాస్ రెడ్డిని అకాడమీ చైర్మన్‌గా మరో రెండేళ్లు కొనసాగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేశారు. ఈ రెండు ఉత్తర్వులు అకాడమీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. చట్టబద్ధమైన అధికారం లేకుండా జారీ చేశారన్నారు.విచారణ సందర్భంగా, సొసైటీస్ యాక్ట్ కింద నమోదు చట్టం కింద నమోదైన అకాడమీ వ్యవహారంపై పిటిషన్ ఏవిధంగా చెల్లుబాటు అవుతుందని హైకోర్టు ప్రశ్నించింది. సొసైటీ యాక్ట్ వ్యవహారాలకు సంబంధించిన కేసులను విచారించే కింది కోర్టును ఆశ్రయించాలని వ్యాఖ్యానించింది. రిట్ పిటిషన్ నిర్వహణ యోగ్యతపై వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పారు. మీడియా అకాడమీ చైర్మన్‌తో పాటు సిబ్బంది వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తోందని రికార్డులను చూపించారు. పిటిషన్‌ను సవరించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇందుకు హైకోర్టు రెండు వారాల పాటు గడువు మంజూరు చేసింది.

# బడ్జెట్ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సమీకరణపై పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణ అంశంపైన అధికారులతో హైదరాబాద్ లోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో బోధి ఫెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఎండిఎ, టిజిఐఐసి ఆదాయ సమీకరణ పట్ల దృష్టి సారించాలని ఆదేశించారు. కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్, మైనింగ్‌తో పాటు ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలన్నారు. అనుకుంటున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖల వారీగా డిపార్ట్ మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. ఎఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను డిబిటికి అనుసంధానం చేసుకోవాలని, ఊహాజనిత బడ్జెట్ కాదని, వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# ప్రతి కుటుంబానికీ ఇల్లు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన భారీ ధర్నా కార్యక్రమంలో పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఐ(ఎం), న్యూడెమోక్రసీ, మాస్‌లైన్ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమకొండ, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో కార్యకర్తలను అరెస్టు చేయడం జరిగింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ముట్టడి కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. శ్రీనివాసరావు, కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, పెదపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణ శంకర్, ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, నాగర్‌కర్నూలు కలెక్టర్ కార్యాలయం వద్ద ఎం. బాలనర్సింహులు పాల్గొన్నారు. ముట్టడి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న వామపక్షాల నాయకులకు, కార్యకర్తలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలియజేశారు.

**గూడు కల్పించేంత దాకా పాలకులకు కునుకులేకుండా చేస్తాం : కూనంనేని**

సిపిఐ సిపిఎం న్యూడెమోక్రసీ మాస్‌లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వామపక్షాల నాయకులు కార్యకర్తలు ఇండ్లులేని వేలాది మంది పేదలు భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చి నాలుగు గంటల పాటు ఉధృతంగా ధర్నా కొనసాగించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ పేదకు గూడు కల్పించేంత వరకు పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేస్తామన్నారు. నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో సాగే ఈ ప్రజా ఉద్యమం ఎంతమాత్రం ఆగదని స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని జిఓ నెం 76ను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేసి అర్హులైన పేదలందరికీ పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అదే విధంగా పాల్వంచ పరిధిలోని జిఓ నెంబర్లు 444,999,817,727,410లో దశాబ్దాకాలంగా ఉన్న స్థలాలను తక్షణమే రెగ్యులర్ చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎం సాయిబాబు మాట్లాడుతూ పేదలు ఎంతోకష్టపడి నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేత చర్యలను తక్షణమే మానుకోవాలని, ప్రభుత్వ నిరంకుశ కూల్చివేతలను పేద ప్రజలంతా ఐఖ్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లాకార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలు నిర్మించుకున్న ఇండ్లకు వెంటనే ఇంటినెంబర్లు జారీ చేయాలని తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. న్యూడెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు, మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలుపుకుని పేదకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు కార్పొరేటర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

**భూ పోరాటాలు తీవ్రం చేస్తాం : తక్కళ్లపల్లి**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాలు భారీ పికెటింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికారులను, సిబ్బందిని కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఉదయం నుంచే పికెటింగ్ నిర్వహించడం ప్రధాన రోడ్డు పైనే వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు ప్రభుత్వం, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేది రాష్ట్రంలో వామపక్షాలేనని అన్నారు. భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం పికెటింగ్ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా వామపక్ష పార్టీల కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో సహా వామపక్షాల నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్,నాయకులు కర్రె లక్ష్మణ్, ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్, ఎన్. రాజమౌళి, సిపిఎం జిల్లా నాయకులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, వీరన్న, టి. ఉప్పలయ్య, మంద సంపత్,గుమ్మడి రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బద్లావ్ జరూరీ హై

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్రలకు రామ్ లీలా మైదానంలో జరగబోయే ర్యాలీలో ముగింపు పలకబోతోంది. ప్రచారోద్యమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది.

**ఎరుపెక్కిన హజారీబాగ్**

హుల్ దివస్‌ను పురస్కరించుకొని జార్ఖండ్‌లోని హజారీబాగ్ అరుణశోభను సంతరించుకుంది. వేలాది మంది సిపిఐ కార్యకర్తలు, మద్దతుదారులు ఎర్ర జెండాలతో కదం తొక్కారు. హజారీబాగ్ టౌన్ హాల్ వద్ద కార్మిక సదస్సు వేదిక వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జల్, జంగిల్, జమీన్ (నీరు, అడవి, భూమి) పరిరక్షణకు తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. కార్పొరేట్ లూటీకి వ్యతిరేకంగా ప్రల తరపున పోరాటాలను ఉధృతం చేస్తామని సంకల్పించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరయ్యారు. కార్యదర్శులు సంతోశ్ కుమార్, జార్ఖండ్ రాష్ట్ర కార్యదర్శి మహేంద్ర పాఠక్, మాజీ ఎంపీ భువనేశ్ ప్రసాద్ మెహతా తదితరులు పాల్గొన్నారు. హుల్ దివస్ సందర్భంగా నిర్వహించిన సభలో డి.రాజా ప్రసంగిస్తూ దిగిరాని ధరలు, పెరుగుతున్న నిరుద్యోగం, మతోన్మాదం, జార్ఖండ్ సహజ వనరుల దోపిడీ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఐక్య పోరాటాలకు పిలుపునిచ్చారు. కార్మికులు, కర్షకులు, దళితులు, ఆదివాసీల సమస్యలపై బలమైన పోరాటాలకు సీపీఐ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు.

**నేడు శ్రీలంకకు డి.రాజా**

సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. అక్కడి కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం మేరకు ఆయన ఈనెల 2 నుంచి 7వ తేదీ వరకు శ్రీలంకలో పర్యటిస్తారు. శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ 83వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా కమ్యూనిస్టు అగ్ర నాయకత్వంతో పాటు కమ్యూనిస్టు శ్రేణులు, మేధావులు సహా కార్మిక వర్గంతో డి.రాజా వేర్వేరుగా భేటీలు నిర్వహిస్తారు. కొలంబో, కాండీ, అనురాధాపురా, జాఫ్నాలో పర్యటిస్తారు. మత్స్యకారులతో సమావేశమవుతారు. జాఫ్నా ప్రజాగ్రంధాలయాన్ని డి.రాజా సందర్శిస్తారు. 7వ తేదీన భారత్‌కు తిరిగొస్తారు.

# 'బాబ్లీ' గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగా బుధవారం ప్రాజెక్టు మొత్తం 14 గేట్లను ఎత్తివేసి నీటిని గోదావరి నదిలోకి వదిలిపెట్టారు. కేంద్ర జల సంఘం (సెంట్రల్ వాటర్ కమీషన్) ఉన్నతాధికారులతో పాటు మూడు రాష్ట్రాలకు చెందిన నీటి పారుదల శాఖ అధికారులు ఉమ్మడిగా హాజరుకాగా గేట్లు ఎత్తివేత క్రతువును పూర్తి చేశారు. బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎగువ నుంచి గోదావరి జలాలు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వైపు పరుగులు తీస్తున్నాయి. నాలుగు నెలల పాటు ఈ నీటి విడుదల నిరంతరాయంగా కొనసాగనుండటంతో దిగవ ప్రాంతాల రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

# విద్యాసంస్థల బంద్ (మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని వామపక్ష విద్యార్థి సంఘాలు (ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎఐడిఎస్ఓ, పిడిఎస్‌యు, ఎఐఎఫ్‌డిఎస్, ఎఐఎస్‌బి, ఎఐపిఎస్‌యు) రాష్ట్ర కమిటీలు విమర్శించాయి. తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జూలై 10వ తేదీన కెజి నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని, ఈ బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజలు, తల్లిదండ్రులు, మేధావులు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ముగ్ధూం భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు(ఎస్ఎఫ్ఐ), కె.మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్(ఎఐఎస్ఎఫ్), పొదపంగి నాగరాజు(పిడిఎస్‌యు), ఎస్.అనిల్(పిడిఎస్‌యు),పల్లె మురళి, గడ్డం నాగర్జున(ఎఐఎఫ్‌డిఎస్), నీతీష్ (ఎఐడిఎస్ఓ), మన్నె కుమార్ (ఎఐపిఎస్‌యు), హాఖీమ్ నవీద్(ఎఐఎస్‌బి) లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. మహిళా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రతి విద్యాసంస్థలో ఐసిసి కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించడంతో పాటు కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని
# వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి


హైదరాబాద్..


జగిత్యాల, కోరుట్ల..


సూర్యాపేట...


సంగారెడ్డి...


భువనగిరి..


జనగాం..


మహబూబాబాద్..


నిర్మల్..


రంగారెడ్డి, షాబాద్..

జిల్లాల నుంచి 'ప్రజాపక్షం' విలేకరులు

అర్హులైన వారందరికీ భూ పట్టాలు, పక్కా ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎంసిపిఐయు, ఎస్‌యుసిఐ(సి) నేతృత్వంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాలో హైదరాబాద్ జిల్లా సిపిఐ కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వేలాది మంది పేద కుటుంబాలకు ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని, కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారికి ప్లాట్లు, ఇళ్ల మంజూరు చేపట్టాలని కోరారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్, ఎం.శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు కె.ఎస్.ప్రదీప్, ఎస్‌యుసిఐ(సి) హైదరాబాద్ జిల్లా కార్యదర్శి తేజ, సిపిఐ నాయకులు బి వెంకటేశ్వ, జి చంద్రమోహన్ గౌడ్, నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, మామిడిచెట్ల వెంకటస్వామి, వామపక్ష నేతలు ఆర్.వెంకటేష్, నారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

**ఖమ్మం :** పేదలను వంచిస్తే ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు హెచ్చరించారు. నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నాయకులు మాదినేని రమేష్, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్‌సలాం, బిజి క్లైమెంట్, సిపిఐ, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, మాచర్ల భారతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావిశివరామకృష్ణ, సిహెచ్.సీతామహాలక్ష్మి , పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, యంగల ఆనందరావు, శ్రీనివాసరావు, తాటి నిర్మల, నర్సింహారావు, ఇటికాల రామకృష్ణ, శ్రవణ్, చింతల రమేష్, మోహన్‌రావు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

**నిర్మల్ రూరల్ :** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్మల్‌లో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్య రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, నివాసం లేని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దుర్గె ఆనంతరావు, షబీనాబేగం, బాబూలాల్, ఆరిప్ ఖాన్ పాల్గొన్నారు.

**వికారాబాద్ :** సిపిఐ వికారాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరుపేదలకు ఇల్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి షేర్ మహమ్మద్, నాయకులు అనంతయ్య, వెంకటేష్, అబ్దుల్లా, సురేష్, మునీర్ అహ్మద్, బాబు, పుష్ప, ఖదర్, సావిత్రి, విమలమ్మ, అచారీ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ :** పట్టణంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి బొల్లూరి నర్సింహ, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి, సహాయ కార్యదర్శి వి.లెనిన్, కనగల్ మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, ముత్యాలు, అక్కలయ్య, సుజాత, కౌసల్య, విజయ, రాములమ్మ పాల్గొన్నారు.

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ట్రాక్టర్‌పై గుడిసె వేసి ఇంటి నమూనాలతో వినూత్న రీతిలో ఆందోళన నిర్వహించారు. పోలీసులు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, అజయ్‌సారథిరెడ్డితో పాటు పలువురు నేతలను ఈడ్చుకుంటూ పోలీసు వ్యాన్‌లో ఎక్కించారు. తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో 40 మంది సిపిఐ నేతలను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు, తండా సందీప్, నరా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, తురక రమేష్, సమ్మయ్య, ఆబోతు అశోక్, మహమూద్, చిరంజీవి, పాల్, వెంకటరెడ్డి, చిర్ర సత్యనారాయణ,భూక్య హరి, అన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

**భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణంలోని సర్వే నంబర్280లో గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న భగత్ సింగ్ కాలనీ నిరుపేదలకు ఇంటి నంబర్లతో పాటు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భగత్ సింగ్ కాలనీ వాసులతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసఫ్, ఎండి యాకుబ్ పాషా, గోలి లావణ్య, గోనెల తిరుపతి, పీక రవికాంత్, ఉల్లెరావు బన్నీ, రమ్య చారి, పల్లెల రజిత, గంప శ్రావణి, ఇటుకల శ్రీలత, పెద్దమాముల సంధ్య, గడ్డం స్వరూప పోతుగంటి స్వప్న, వాసం రజిత, పాండవుల రాజేశ్వరి, కట్టెకోళ్ల భారతి సంపత్, కంకల గట్టయ్య, బట్టు శ్రీనివాస్, వంగరి రాంబాబు, యాతం మల్లేష్, దుర్గయ్య రాజు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ :** అర్హులైన పేద ప్రజలకు ఇంటి జాగాతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ్మ డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎంల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.కేశవులుగౌడ్, సిపిఐ, సిపిఎం నాయకులు ఆర్.శ్రీను, దేశానాయక్, కందికొండ గీత, ఈ.నరసింహ, ఈ.చంద్రమౌళి, ఆర్.ఇందిరా, శంకర్‌గౌడ్, బొల్లెద్దుల శ్రీనివాసులు, బండి లక్ష్మీ పతి, శివశంకర్, శ్రీనివాసులు, నరసింహ, ఆంజనేయులు, రామయ్య, బాలస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు టి.మల్లయ్య, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పరిపాలన అధికారి విజయలక్ష్మి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, జిల్లా నాయకులు ఎం.తాజోద్దీన్, ఎండి.షఫీ అహ్మద్, దత్తురెడ్డి, శివశంకర్‌రప్పా, సాదాక్ అలీ, బుజ్జమ్మ, వరలత, రజియాబేగం, నీరడి నిర్మల, బిపాషా, శాంత, లక్ష్మి , సతీష్, అశోక్, గడ్డం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట కలెక్టరేట్ :** ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు.కార్యక్రమంలో సిపిఐనాయకులు దూళిపాళ ధనుంజయ నాయుడు, ఉస్తెల సృజన, మేకల శ్రీనివాస్, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, బత్తినేని హనుమంతరావు, కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లీశ్వరి, రెమిడాల రాజు, అనంతుల మల్లీశ్వరి, కడియాల అప్పయ్య, ఖమ్మంపాటి రాము, గుగులోతు రాజారాం, చామల అశోక్ కుమార్, చిలక రాజు శ్రీను, జడ శ్రీనివాస్, రేగట్టి లింగయ్య, ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పెంద్ర కృష్ణ, ఐలాపురం లక్ష్మి , పొదిలి వెంకటమ్మ పాల్గొన్నారు.

**భువనగిరి :**అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వందలాది మందితో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర, జిల్లానాయకులు గోద శ్రీరాములు, కళ్లెం కృష్ణ, ఎండి.ఇమ్రాన్, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, పెరబోయిన మహేందర్, చిగుర్ల లింగం, ఏశాల అశోక్, ఉప్పల ముత్యాలు, కురిమిద్ద శ్రీనివాస్, పల్లె శేఖర్‌రెడ్డి, కొల్లూరి రాజయ్య, దుబ్బాక భాస్కర్, అన్నెమైన వెంకటేష్ గాదెగాని మాణిక్యం, కల్లేపల్లి మహేందర్, మారుపాక వెంకటేష్, దాసరి లక్ష్మయ్య, గుర్రం రాజమణి, చిలువేరు అంజయ్య కలకొండ సంజీవ, జెల్ది రాములు, సామల శోభన్ బాబు, గనబోయిన వెంకటేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు గోశిక మోహన్ గౌతమ్, గోవర్ధన్, కనకరాజ్, సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, కోడం స్వామి, లెనిన్, శేఖర్, ఎల్లయ్య, సాయి, తిరుమల, పెద్దపల్లి మండల పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, మనోజ్ కుమార్, రాజయ్య, మోహన్, తోడుపునూరి రమేష్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి :** నిరుపేలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేవెళ్లలో ర్యాలీ నిర్వహించి ఆర్‌డిఒ కార్యాలయాన్ని ముట్టడించారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్, చేవెళ్ల, మొహినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లో నిరుపేదలకు ఇంటి స్థలం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ రామస్వామి, నాయకులు ప్రభులింగం, వడ్ల సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, సుధీర్, సుధాకర్ గౌడ్, మక్బూల్, వడ్ల మంజుల, అంజయ్య, మధు, రఘురాం, లలిత, రుక్కయ్య, బాబురావు, శ్రీను, జలీల్, వెంకటయ్య పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్‌డిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డి, మండల కార్యదర్శి కావలి సురేష్, కావలి నర్సింహ్మ, ఓరుగంటి యాదయ్యగౌడ్, కొంతం మాధవ రెడ్డి, పి.నీలమ్మ, అరుణ, శేఖర్ రెడ్డి, శ్రీదేవి, సిపిఎం నాయులు బి.సామేల్, జంగయ్య, అరుణ్‌కుమార్, బుగ్గరాములు పాల్గొన్నారు.

**నిజామాబాద్ :** అర్హులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ భుజంగరావుకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో వామపక్ష నాయకులు పి.సుధాకర్, ఎం.సుధాకర్, రమేష్‌బాబు, వరదయ్య, రాములు మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు ఓమయ్య, రఘురాం, ఇమ్రాన్‌అలీ, ఫిరోజ్, రంజిత్, రాధాకుమార్, అమర్, కిషోర్, లింగం, విఠల్, పెద్ది వెంకట్రాములు, సుజాత, శివరాజ్, గంగారెడ్డి, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ :** వామపక్షాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పికెటింగ్ నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యూ), సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలోహనుమకొండ ఏకశిలా పార్కు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ధర్నాలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, న్యూడెమక్రసి జిల్లా నాయకులు గంగుల దయాకర్, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు. ధర్నాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, నాయకులు బుస్సా రవీందర్, సంగి ఎలేందర్, గుండె బద్రి, కందిక చెన్నకేశవులు, ల్యాదెళ్ల శరత్, చింతకింది కుమారస్వామి, వామపక్షనాయకులు సింగారపు బాబు, నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, మాలోతు సాగర్, నర్రా ప్రతాప్, ముక్కెర రామస్వామి, కన్నం వెంకన్న, సంధ్య, వనపాక ఓదెలు, రాచర్ల బాలరాజు, ఎండి.అక్బర్, ఓర్సు రాజు, తాళ్లపల్లి జాన్ పాల్, సాంబమూర్తి, యాకాంబ్రాచారి, సుధీర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ :** పేదలందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వయించారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, నాయకులు కావటి యాదగిరి, చెల్లోజు మల్లేశం, రావుల సదానందం, మోటే శ్రీశైలం, ఎండి యూనస్, కందుకూరి మల్లేశం, పిట్టల కుమార్, ఐలయ్య, దయా నగేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాద లక్ష్మి , ఎండి యాకూబ్‌పాష సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల :** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వామపక్షాల పిలుపు మేరకు కోరుట్ల ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి జిల్లా నేత చింత భూమేశ్వర్, సిపిఎం నేతలు కొంచెం శంకర్, గుమ్మడి రమేష్, తిరుపతి నాయక్, మునుగొండ గంగాధర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్నెల రాధా, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎండి ముక్రం, మల్లాపూర్ రాజన్న, అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, ఎండి గని, సుశీల పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు.


**మేడ్చల్ మల్కాజిగిరి :** నిరుపేదలకు ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డిఆర్‌ఒ మాలతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, ధర్మేంద్ర, రచ్చ కిషన్, సత్యప్రసాద్, నిమ్మల నర్సింలు, వామపక్ష నాయకులు నాయకులు శివన్నారాయణ, అనురాధ, ప్రవీణ్, నరేష్, శివబాబు, శ్యాం, జయసుధ, సురేష్, ఫాతిమా, లక్ష్మీ బాయి, కనకమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మం...


వికారాబాద్...


వరంగల్...


ఇబ్రహీంపట్నం...


మేడ్చల్...


నల్లగొండ...


నాగర్‌కర్నూల్...


నిజామాబాద్...


మహబూబాబాద్...


భూపాలపల్లి...


పెద్దపల్లి...



## ఐదేళ్ల తర్వాత మళ్లీ తెరచుకున్న గంగారం తండా ప్రభుత్వ పాఠశాల

**ప్రజాపక్షం/కారేపల్లి :** ఐదేళ్లుగా మూతబడిన సింగరేణి మండలంలోని గంగారం తండా ప్రభుత్వ పాఠశాల మళ్లీ విద్యార్థుల కిలకిలారావాలతో సందడి చేసింది. మండల విద్యాశాఖ అధికారి డి.జయరాజు ప్రత్యేక చొరవతో, స్థానిక సర్పంచ్ నూనావత్ కిరణ్ కుమార్ సహకారంతో పాఠశాలను సోమవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి డి.జయరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలలు మూతపడకుండా, ప్రతి విద్యార్థి విద్యకు దూరం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ నూనావత్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల పునః ప్రారంభం సాధ్యమైందని, ఇకపై గంగారం తండా చిన్నారులంతా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించేలా కృషి చేస్తామని చెప్పారు. ఇదేళ్లుగా మూతబడిన పాఠశాల తిరిగి ప్రారంభం కావడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు విస్తరణకు మార్కింగ్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని సంభాని నగర్‌లో రోడ్డు విస్తరణకు కార్పొరేషన్ అధికారులు మార్కింగ్ చేపట్టారు. బుధవారం సంభాని నగర్‌లో మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రతిపాదిత 60 అడుగుల రోడ్డు విస్తరణ కోసం అధికారులు మార్కింగ్ చేపట్టారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన సరిహద్దులను కొలతల ఆధారంగా గుర్తించి మార్కింగ్ నిర్వహించారు. స్థానిక ప్రజలకు మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టనున్న రోడ్డు విస్తరణ వివరాలను వివరించారు. భవిష్యత్తులో ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.




## సర్ ప్రక్రియలో బిఎల్ఎలు పాల్గొనాలి

### బిఎల్‌వోలు, బిఎల్ఎలు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్ఏ)లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 15 రోజులు కీలకమని ప్రక్రియ విజయవంతానికి సహకరించాలన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసి బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్‌డిసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## బోనకల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉద్రిక్తత

### ఎస్ఓ, వంట సిబ్బంది వివాదంతో నిలిచిన వంట

**ప్రజాపక్షం/బోనకల్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ సక్కుబాయి, పాఠశాల వంట సిబ్బంది మధ్య కొనసాగుతున్న వివాదం బుధవారం తీవ్ర స్థాయికి చేరింది. ఎస్‌వో వ్యవహారశైలికి నిరసనగా వంట సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో పాఠశాలలో వంట పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఉదయం విద్యార్థినిలకు అందాల్సిన అల్పాహారం అందక సుమారు 300 మంది విద్యార్థినిలు ఆకలితో ఇబ్బందులు పడ్డారు. వసతి గృహంలోనే ఉండి చదువుకుంటున్న విద్యార్థినిలకు సకాలంలో ఆహారం అందకపోవడంతో వారు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పాఠశాల యాజమాన్యం, వంట సిబ్బంది మధ్య నెలకొన్న విభేదాల ప్రభావం నేరుగా విద్యార్థులపై పడడంతో తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిల సంక్షేమం కంటే అంతర్గత విభేదాలే ప్రాధాన్యంగా మారడం దురదృష్టకరమని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. విద్యార్థినిల భోజన ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పోరాటాల గడ్డగా మారుతున్న సింగరేణి అడ్డా

### జెఎసి ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ ముట్టడి విజయవంతం

### కార్మికుల సహనాన్ని బలహీనతగా భావిస్తే పరిణామాలు తప్పవు

### కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి గడ్డ కొత్తగూడెం కార్మికుల పోరాటాల అడ్డాగా మారుతోంది. గత కొంతకాలంగా సింగరేణిలో నెలకొన్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ కార్మికులు పోరుబాట పట్టారు. ఇందులో భాగంగా బుధవారం కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించగా, ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి వేలాదిమంది కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు తరలివచ్చి ఉద్యమానికి తమవంతు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు చేసిన నినాదాలతో హెడ్ ఆఫీస్ ప్రాంతం మార్మోగింది. హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కార్మికుల సహనాన్ని యాజమాన్యం, ప్రభుత్వాలు బలహీనతగా భావిస్తే పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సంపదను సృష్టిస్తున్న కార్మికులకు రావాల్సిన న్యాయమైన హక్కులను కేంద్రప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కాలరాస్తున్నాయని విమర్శించారు. 12వ వేతన సవరణ ప్రక్రియను పూర్తిచేయాలని, నాలుగు లేబర్‌కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పట్టించుకోకుంటే దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుడు, ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్ కుమార్, జనక్ ప్రసాద్, మంద నర్సింహారావు, కృష్ణ ప్రసాద్‌లు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల శ్రమతో సంస్థ కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తోందని, అయినప్పటికీ కార్మికుల హక్కులను నిరాకరించడం బాధాకరమన్నారు. 12వ వేజ్ బోర్డు ఏర్పాటులో కొనసాగుతున్న జాప్యాన్ని వెంటనే మానుకోవాలని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే పనులను ఊరుకోబోమని, అవసరమైతే ఉద్యమాలు, నిరసనలు, ముట్టడి ద్వారా యాజమాన్యాం, ప్రభుత్వం దిగొచ్చేలా చేస్తామని హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల నెరవేరేంత వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ ప్రధాన కార్యదర్శులు కె.సారయ్య, వీరభద్రయ్య, వంగా వెంకట్, బ్రాంచ్ కార్యదర్శులు మల్లిఖార్జున్, రమణ మూర్తి, నజీర్, మేకల ఈశ్వర్, సుధాకర్, గట్టయ్య, ఐఎన్‌టియుసి నాయకులు జనక్ ప్రసాద్, త్యాగరాజన్, లక్ష్మారెడ్డి, ఆల్బర్ట్, పీతంబరం, రజాక్, సిఐటియు నాయకులు రాజిరెడ్డి, విజయగిరి శ్రీనివాస హెచ్ఎంఎస్ నాయకులు ఆంజనేయులు, ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి :ఎఐటియుసి

### మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** తమ న్యాయమైన డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం కోరుతూ ఖమ్మం జిల్లా మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఖమ్మం జిల్లా విద్యాధికారి, జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జి డిఇఒ సదానందంకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యుడు నిమ్మటూరి రామ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను జిల్లా ఇన్‌చార్జి డిఇఒకు వివరించటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్లో నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం గత సంవత్సరం క్రితం పెంచిన మెను చార్జీలు మాత్రమే అమలు చేస్తుందని, తక్షణమే వంటకు కావలసిన సరుకులు, కూరగాయలు, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వంట కార్మికులను కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు అందించాలని, వారికి కనీసవేతనం పరిధిలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఇఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు తాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు షేక్ రహిమునిస్సా, జిల్లా కమిటీ సభ్యులు వెంకటమ్మ, సాయమ్మ, సత్యవతి, మంగమ్మ, పారేపల్లి, సత్యవతి, లక్ష్మి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి పాఠశాలలో మోగని బడిగంట

### విద్యార్థులు లేక మూతపడిన మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల




**ప్రజాపక్షం/ఏన్కూరు :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తున్న నేపథ్యంలో ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మాత్రం విద్యార్థుల లేమితో మూతపడిన పరిస్థితి నెలకొంది. గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో ఐదో తరగతిలో కేవలం ఒకే ఒక విద్యార్థి మాత్రమే చదువుతున్నాడు.

ఆ విద్యార్థి ఆరవ తరగతికి ప్రమోట్ కావడంతో, పాఠశాలలో విద్యార్థులు లేకుండా పోయారు. దీంతో విద్యాశాఖ అధికారులు పాఠశాలను మూసివేసినట్లు సమాచారం. పాఠశాలలో పనిచేస్తున్న ఒకే ఒక్క ఉపాధ్యాయురాలిని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటేషన్‌పై స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు బదిలీ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విద్యావ్యవస్థ పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయని చెప్పుకుంటున్నా, కొన్ని గ్రామాల్లో విద్యార్థుల లేమితో పాఠశాలలు మూతపడుతున్న వాస్తవం వెలుగులోకి వచ్చింది.

## రంగాపురం-మణుగూరు బస్సులో నరకయాతన

### 180 మందితో కిక్కిరిసి, టైమ్‌కు రాని బస్సు



**ప్రజాపక్షం/కరకగూడెం :** కరగూడెం మండల ప్రజలు, గిరిజన ప్రాంతవాసులు రంగాపురం నుండి మణుగూరు వెళ్లే టిఎస్ ఆర్‌టిసి బస్సులో తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. 52 సీట్ల కెపాసిటీ ఉన్న ఆర్డినరీ బస్సులో దాదాపు 180 మంది ప్రయాణికులు కిక్కిరిసిపోయి నిలబడేందుకుకూడా స్థలం లేకుండా అవస్థలు పడుతున్నారు. కరకగూడెం మండలంలోని రంగాపురం, కరకగూడెం, పినపాక, బయ్యారం సహా చాలా గిరిజన గ్రామాలకు మణుగూరు వెళ్లడానికి ఇదొక్కటే బస్సు సౌకర్యం. ఉదయం 10:00 గంటలకు రంగాపురం నుండి బయలుదేరాల్సిన బస్సు 10:30 అయినా రావడంలేదు. మణుగూరు చేరేసరికి మధ్యాహ్నం 12:00 నుండి 12:30 అవుతోంది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారు. బస్సు లోపల మహిళలు, విద్యార్థులు ఒకరిపై ఒకరు పడుతూ, రాడ్లు పట్టుకొని వేలాడుతున్నారు. కాలు పెట్టడానికి కూడా చోటు లేదు. గిరిజన మహిళలు పిల్లలతో సహా గంటల తరబడి నిలబడి వెళ్తున్నారు. 10 గంటల బస్సు 10:30కి వస్తుంది. పినపాక కాలేజీకి11:30కి చేరుతాం. ఫస్ట్ క్లాస్ మిస్ అవుతున్నాం అని ఇంటర్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరకగూడెం మండల గిరిజన ప్రాంత ప్రజల కోసం తక్షణమే రంగాపురం– మణుగూరు రూట్‌లో ఉదయం 11:00 గంటలకు అదనపు బస్సు నడపాలని, ఉన్న బస్సును సకాలంలో 10:00 గంటలకు నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# రెండో చోట ఓటు ఉంటే క్రిమినల్ చర్యలు

### రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ అడిషనల్ సిఇఒ వాసం

### సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన స్టేట్ ఎలక్షన్ కమిషన్ అడిషనల్ ఇఇఒ



**ప్రజాపక్షం/కొణిజర్ల :** రాష్ట్రంలో ఓటర్ల జాబితాను పకడ్బందీగా, పారదర్శకంగా రూపొందించడానికి చేపట్టిన సమగ్ర ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అడిషనల్ సిఇఒ వాసం వెంకటేశ్వర్లు మండల పరిధిలోని తనికెళ్లలో పరిశీలించారు. గ్రామంలో పర్యటించి బిఎల్ఓ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫారం ఎలా నింపుతున్నారు, మీకు తెలియకపోతే బిఎల్ఓ అర్థమయ్యేటట్లు చెపుతున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యోగులు కాని ఇతర ప్రదేశాల్లో ప్రయివేటు ఉద్యోగం కోసం వలస వెళ్లి అక్కడ కూడా ఓటు నమోదు అయి ఉంటే, ఎక్కడయినా ఒకే చోట ఓటు ఉండే విధంగా చూసుకోవాలని రెండో చోట కూడా ఓటు ఉంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఒక్కచోటే ఓటు హక్కును ఉండే విధంగా చూసుకొని రెండో ఓటు ఉన్న చోట తొలగించుకునేందుకు ఓటరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని తెలిపారు. ఫారం పూర్తి చేసిన తర్వాత ఓటరు సంతకం తప్పకుండా చేయాలని అన్నారు. ఓటు నమోదు కార్యక్రమంలో బిఎల్ఓలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఇఆర్ఓ పి.శ్రీజ, తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి, కొణిజర్ల తహసీల్దార్ ఎన్.అరుణకుమారి, ఆర్ఐలు నరేష్, సురేష్, బిఎల్ఓ సూపర్‌వైజర్ సిహెచ్.రమేష్, బిఎల్ఓ బి.రామచందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామస్థులు గడల భాస్కర్‌రావు, యాసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన అదనపు సిఇఒ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఇవిఎం) గోడౌన్‌ను రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వరరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. గోడౌన్‌లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాలు భద్రపర్చిన గదుల సీళ్లను పరిశీలించారు. గోడౌన్ భద్రతకు సంబంధించిన నమోదు పుస్తకాన్ని తనిఖీ చేసి విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించి 24 గంటల పాటు నిఘా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ అలారం వ్యవస్థ, అగ్నిమాపక యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. ఈవిఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్‌డిసి సదానందం, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ప్రజాపక్షం/ఖమ్మం :** కల్లు గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత వృత్తిలో నిమగ్నమై చెట్టుపై నుండి పడి మరణించిన కుటుంబాలకు, క్షతగాత్రులైన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా మంజూరైన ఇప్పటికీ చెల్లించకపోవడం సరైంది కాదని తక్షణం వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. బుధవారం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన గీత పనివార్ల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో దండి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లు గీత వృత్తిదారుల కుటుంబాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. అర్హులైన గీత వృత్తిదారులకు గుర్తింపు కార్డులు, పెండింగ్‌లో ఉన్న కొత్త సొసైటీలు టిఎఫ్‌ల లైసెన్స్‌లు ఇవ్వాలన్నారు. అనంతరం గీత పనివార్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా చేబ్రోలు ఇంద్రసేనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, గీత పనివార్ల సంఘం జిల్లా కార్యదర్శి దూసరి శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, నాయకులు వేములకొండ రమేష్, అంజయ్య, తిరుపతిరావు, నాగయ్య, పార్థసారధి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికలు

### ఎన్‌డిఆర్ఎఫ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్‌డిఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే స్పందించేలా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం, పోలీస్ , అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్‌కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ బిటన్ సింగ్, కానిస్టేబుల్స్, సందీప్‌రెడ్డి, ఆంజనేయులు నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో పెన్షనర్లకు వైద్య సేవలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎంప్లాయీస్ హెల్త్ స్కీం (ఇహెచ్ఎస్) ద్వారా పెన్షనర్లకు వైద్య సేవలు త్వరలో సాకారం అవుతుందని ఇహెచ్‌సిటి సభ్యులు, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు తెలిపారు. ఆసుపత్రులు, వివిధ వ్యాధులకు సంబంధించి ప్యాకేజీ నిర్ణయించాల్సి ఉందని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఎటి) జిల్లా కార్యాలయం కృషి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సైదులు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల చిరకాల కోరిక అని అది త్వరలోనే అమల్లోకి వస్తుందన్నారు. హెల్త్ స్కీం ప్రీమియం గురించి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి. మేరీ ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు పెదమాళ్ల సత్యనారాయణ, కార్యదర్శి తాడి అంజలి, కనపర్తి నాగప్రసాద్, వై.కమల, చిదిరాల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, హమీద్, సుధాకర్, అబ్దుల్ షరీఫ్ పాల్గొన్నారు.

## క్లస్టర్ సూపర్‌వైజర్ విధానాన్ని రద్దు చేయాలి

### డిసిసిబి బ్యాంకు ఎదుట ఉద్యోగులు ధర్నా

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** క్లస్టర్ సూపర్‌వైజర్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని కోరుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. క్లస్టర్ విధానానికి వ్యతిరేకంగా ఎఐబిఇఎ అనుబంధ తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టిసిసిబిఈఏ) ఆధ్వర్యంలో వారం రోజులుగా మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన తెలిపారు. అందులో భాగంగా బుధవారం బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ ఎక్కడలేనివిధంగా ఖమ్మం డిసిసిబిలోనే క్లస్టర్ విధానాన్ని అమలు చేయడం తగదన్నారు. దీని వల్ల సూపర్‌వైజర్లకు పనిభారం పెరుగుతుందని తెలిపారు. వెంటనే క్లస్టర్ సూపర్‌వైజర్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. బ్యాంకు ఉద్యోగుల ధర్నాకు సిపిఐ తరుపున సంపూర్ణ మద్దతు తెలిపారు. వెంటనే పాత విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఈఏ రాష్ట్ర నాయకులు కనకం జనార్ధన్, టిసిసిబిఈఏ జిల్లా నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ధర్నా నేపథ్యంలో బ్యాంకు సిఈవో ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి ప్రస్తుతం 20 మందికి కేటాయించిన క్లస్టర్ సూపర్‌వైజర్ల సంఖ్యను 31కు పెంచుతామని తెలిపినట్లు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు.

ప్రజాపక్షం
Telugu National Daily
ఖమ్మం
గురువారం
02-07-2026
www.prajapaksham.in

"రావు బహదూర్' చిత్రం జులై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకం ఇది. 'మునుపెన్నడూ చూడని తెలుగు సినిమా' అని చెబుతున్నారు."





# 'రావు బహదూర్'తో కల నెరవేరింది

## హీరో సత్యదేవ్

రావు బహదూర్' చిత్రం జులై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకం ఇది. 'మునుపెన్నడూ చూడని తెలుగు సినిమా' అని చెబుతున్నారు. ఇదంతా మాకు సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకమే. కంప్లీట్ సైకాలజికల్ డ్రామా. మ్యాజికల్ రియలిజం, డార్క్ కామెడీ సబ్‌జానర్స్‌గా ఉంటాయి. ఏదైనా మెటాఫర్‌ను విజువల్‌గా చేసి చూపించడం మ్యాజికల్ రియలిజం. కాకపోతే, కొన్నిసార్లు ఇది హారర్‌లా అనిపించవచ్చు. టీజర్‌లో మీరు వేర్లు వెంటాడుతున్న విజువల్ ఒకటి చూసి ఉంటారు. మీరు థియేటర్‌లో చూస్తున్నప్పుడు అది ప్రేక్షకులకు చాలా క్లియర్‌గా అర్థమవుతుంది.ఈ కథ అనుకున్నప్పుడే మీ క్యారెక్టర్ మేకప్ ఇంత ఛాలెంజింగ్‌గా ఉంటుందని అనుకున్నారా? నిజానికి రావు బహదూర్‌లో రామప్ప క్యారెక్టర్‌కు ఎలాంటి రిఫరెన్స్ లేదు. రామప్ప వెరీ మ్యాడ క్యారెక్టర్. ఈ సినిమా చూసిన తర్వాత రామప్పలా చేయాలి అని ఒక రిఫరెన్స్ పాయింట్ ఏర్పడుతుంది. 1960–99 మధ్య జరిగే కథ. ఇందులో కథానాయకుడు దేశసంచారి. తను అలా సంచారం చేస్తూ మళ్లీ తన ప్యాలెస్ భవనాలయంకి వచ్చినప్పుడు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయనేది ఆసక్తికరం. ఇందులో ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఉంది. మహేష్ బాబుతో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమా చేశాను. కాకపోతే అందులో నా సీన్ కట్ అయింది. 'సమవర్తి' ఇప్పటివరకు నేను చేయని సినిమా. అది ఒక ఫారెస్ట్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది. ప్రస్తుతం ఒక కామెడీ సినిమా కూడా చేస్తున్నాను.

# 'నిమ్మకాయ.. నీకెందుకు భయం' షూటింగ్ షురూ



రాజేష్ భూపతి, స్వప్న రాజ్, అబిత హీరో హీరోయిన్‌లుగా, ప్రముఖ నటుడు సుమన్, ఆమని ప్రధాన పాత్రల్లో, బి.వి.సి ఫిలిమ్స్ బ్యానర్‌పై, 'Etlu' సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న రోశిరెడ్డి పందిళ్లపల్లి దర్శకుడిగా. విభిన్న కథా చిత్రం 'నిమ్మకాయ.. నీకెందుకు భయం' ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని అమీర్‌పేట సారథి స్టూడియోస్‌లో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ముహూర్తపు సన్నివేశానికి పిసిసి జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా క్లాప్ కొట్టారు. లయన్ వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేయాగా, తొలి షాట్ కు టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణ దర్శకత్వం వహించారు. పలువురు అతిథులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కథలో హారర్, థ్రిల్లర్ అంశాలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయి. కథ నాకు బాగా నచ్చింది. ఇందులో నటి ఆమనితో కలిసి నటించడం ఆనందంగా ఉంది. చిన్న నిర్మాతలను ప్రోత్సహించేలా ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు తీసుకురావాలి. చిన్న సినిమాలు నిలబడితేనే సినీ పరిశ్రమలో వేలాది మందికి ఉపాధి లభిస్తుంది' అని అన్నారు.

దర్శకుడు రోశిరెడ్డి పందిళ్లపల్లి మాట్లాడుతూ, 'ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. 'నిమ్మకాయ' చుట్టూ ఉన్న అపోహలను కథాంశంగా తీసుకుని వినోదాత్మకంగా, ఆలోచింపజేసేలా సినిమాను తెరకెక్కిస్తున్నాం. కథలో ఎక్కువ భాగం నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఉంటుంది. సుమన్, ఆమనీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు' అని తెలిపారు. హీరో రాజేష్ భూపతి మాట్లాడుతూ, 'ఇది నాకు తొలి చిత్రం. నిమ్మకాయను ఇప్పటికీ చాలామంది మూఢనమ్మకాలతో అనుసంధానించి చూస్తుంటారు. అలాంటి అంశాలను కొత్త కోణంలో నిజాలను చూపించే ప్రయత్నం ఈ సినిమా. ప్రతి ఒక్కరికి నచ్చుతుంది. నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతకు ధన్యవాదాలు' అన్నారు. పిసిసి జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.



# 'టాక్సిక్' పోస్టర్ రిలీజ్

రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ 'లేడీస్ & లేడీస్' పేరుతో ఓ పవర్‌ఫుల్ ప్రమోషనల్ వీడియోను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తిని పెంచారు. ఈ వీడియోలో టాక్సిక్ ప్రపంచాన్ని శాసించే మహిళా పాత్రలను పరిచయం చేస్తూ, కథలో వారి ప్రాధాన్యతను చూపించారు. నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషీ ఒక్కో ఫ్రేమ్‌లో తమ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. నయనతార పవర్ ఫుల్ పాత్రలో కనిపించగా, కియారా అద్వానీ మిస్టీరియస్, ఎమోషనల్ షేడ్స్‌తో మెస్మరైజ్ చేసింది. తారా సుతారియా తన స్టైలిష్ అటిట్యూడ్‌తో మెప్పించగా, రుక్మిణి వసంత్ ఇనెతన్స్ కూడిన పాత్రలో కనిపించింది. హుమా ఖురేషీ కూడా తన డాషింగ్ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళ కోణంలో సాగే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్ వీడియోకు మరింత మిస్టరీని జోడించింది. వీడియో ప్రారంభంలోనే 'పిల్లలు... దూరంగా ఉండండి. తల్లిదండ్రులు... మీ పిల్లలను దూరంగా ఉంచండి. తాతలు, బామ్మలు... మీ మనవళ్లను కూడా దూరంగా ఉంచండి. ముత్తాతలు... మీ సొంత రిస్క్‌పై చూడండి' అనే డిస్క్లమర్‌తో సినిమాకు ఉన్న బోల్డ్ టోన్‌ను ఆసక్తికరంగా పరిచయం చేశారు. న్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో కూడా విడుదల చేయనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది



# ఎఐ ఫీచర్ ఫిల్మ్‌గా 'అంబ'S రివెంజ్'

తెలుగు సినీ పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ 'అంబ'S రివెంజ్' చిత్రం ముస్తాబవుతోంది. నక్క తోక ఫిలిమ్స్ బ్యానర్‌పై యోగేంద్ర పొట్లూరి, రాణి మాడిసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, జయవర్ధన్ మడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఐ విజువల్ డిజైన్ & డెవలప్‌మెంట్‌ను 'కాలై విజువల్ స్టూడియోస్' అందిస్తోంది. పూర్తి స్థాయి కృత్రిమ మేధ (ఎఐ) సహకారంతో రూపొందుతున్న తొలి తెలుగు ఫీచర్ ఫిల్మ్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. భారత ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ స్ఫూర్తితో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పురాణ గాథను ఆధునిక దృక్పథంతో, అత్యాధునిక ఏఐ సాంకేతికతను మేళవించి వినూత్నంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా నిర్మాత యోగేంద్ర పొట్లూరి, దర్శకుడు జయవర్ధన్ మడి మాట్లాడుతూ, తెలుగు సినిమాకు ఇది ఒక కొత్త ప్రయోగాత్మక అధ్యాయానికి నాంది అని తెలిపారు. చిత్ర నిర్మాణంలోని పలు దశల్లో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, ముఖ్యంగా విజువల్ డిజైన్, పాత్రల రూపకల్పన, కథా రూపాంతరం వంటి అంశాల్లో ఆధునిక ఏఐ సాధనాలను ఉపయోగించడం ద్వారా వినూత్న కథనాన్ని ఆవిష్కరిస్తున్నామని చెప్పారు.

# సమ్మర్ హాలిడేస్ 'క్రష్' సాంగ్ లాంచ్

ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'సమ్మర్ హాలిడేస్' అనే చిల్డ్రన్ మూవీని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. 'సమ్మర్ హాలిడేస్' సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే 'సమ్మర్ హాలిడేస్' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి క్రష్ సాంగ్ ను హీరో ఆనంద్ దేవరకొండ, డైరెక్టర్ ఆదిత్య హాసన్, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ చేతుల మీదుగా హైదరాబాద్ లో లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైటర్ కొండల్ రావు మాట్లాడుతూ 'సమ్మర్ హాలిడేస్' సినిమాకు ఆరు నెలలు వర్క్ చేశాం. ఆ ఆరు నెలలు ఎలా గడిచిపోయాయో తెలియదు. అంత హ్యాపీగా టీమ్ అం తా ఈ మూవీకి పనిచేశాం. రీసెంట్‌గా టీజర్ రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పుడు క్రష్ సాంగ్ పెద్ద హిట్ అవుతుందనే వైబ్స్ కనిపిస్తున్నాయి. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూస్తున్నాం. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ మా మూవీ సాంగ్ లాంఛ్ చేసేందుకు వచ్చిన ఆనంద్, ఎస్‌కెఎన్, ఆదిత్య హాసన్‌కు థ్యాంక్స్. మా మూవీలో అన్ని సాంగ్స్ బాగా వచ్చాయి. పాట లే కాదు మూవీ కూడా చాలా బాగుంటుంది. డైరెక్టర్ శ్రీకర్. ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడారు.



# విష బీజం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టలపైన, విభజన హామీల అమలుపైన కేంద్రం తరఫున హామీనిస్తారని ఆశించామని, కానీ ఆయన తెలంగాణలో విష బీజం వేశారని దుయ్యబటారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అవకాశమే లేదని, పైగా ఆ పార్టీ అవసరమే తెలంగాణకు లేదని, కాంగ్రెస్ మినహా తెలంగాణ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకీ చోటు లేదని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని సంపన్న వర్గాల కోసమే కేంద్రంలోని బిజెపి పనిచేస్తోందని ఆరోపించారు. అయోధ్య దోపిడి గురించి బిజెపి జాతీయ అధ్యక్షుడు నబీన్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. బిజెపి ముసుగులో ఇతర రాజకీయ పార్టీలు రెచ్చగొట్టినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ఢోకాలేదన్నారు. పేద ప్రజలకు మోదీ ప్రభుత్వం ఇచ్చింది ఏమీలేదని, 90 శాతం ప్రతిపక్ష నాయకులపైన సిబిఐ, ఇడితో దాడులు చేయించారని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెబుతున్న 'వికసిత్ భారత్'లో తెలంగాణ రాష్ట్రం లేదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతిపైన కేంద్రంలోని బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని, 'కాళేశ్వరం సిబిఐ'కేసు విషయంలో ఎందుకు స్పందించలేదన్నారు. తెలంగాణలో మత వైషమ్యాలకు తావులేదని, మత చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తే సాధ్యం కాదని సూచించారు. బిజెపి నాయకులు ఓట్ల దొంగలని, బిహార్‌లో ఓటు దొంగిలించారని, మీనాక్షి నటరాజన్ సీటును కూడా చోరీ చేశారని ఆయన పునరుద్ఘాటించారు. 'బిజెపి ముక్త్ భారత్' కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, వేలాది మంది ప్రాణ త్యాగం వల్ల, సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ ప్రజలా గుండెల్లో కాంగ్రెస్ పార్టీ శాశ్వతంగా ఉన్నదని,..

**ఫామ్‌హౌస్‌కే కెసిఆర్ పరిమితం..**

కెసిఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదాను కల్పిస్తే, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారనిమహేష్ కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు. బావ,బామ్మర్ధులు కాంగ్రెస్ ప్రభుత్వంపైన విష ప్రచారం చేస్తున్నారన్నారు.

# ఎక్కడైనా సిద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంఎల్‌ఎ కె.పి.వివేకానంద తదితరులతో కలిసి కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలన వైఫల్యాలు, రైతుల దుస్థితి,వ్యవసాయ సంక్షోభం, ప్రభుత్వ వైఫల్యాలపైన చర్చించేందుకు తాము సిద్ధమన్నారు. వీటిపైన చర్చించేందుకు శాసనసభ, లేదా ఎంసిహెచ్‌ఆర్‌డి బొది పెవిలియన్, ప్రెస్‌క్లబ్‌లో ఎక్కడికి రావాలని ఆయన సిఎంను ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న ప్రతి స్కీములో స్కాములు ఉన్నాయని ఆరోపించారు. సిఎం, ఆయన కుటుంబం, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపిడి వల్లనే తెలంగాణ దివాళ తీస్తున్నదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంపైన విషం చిమ్ముతున్నారని, ఎంత దివాలాకోరు మనిషి అయినా, తాను దివాలా తీశానని చెప్పి, మెడలో బోర్డు వేసుకుని తిరుగుతారా? అని ఎద్దేవా చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రం గురించి ఇంత నీచంగా మాట్లాడే ముఖ్యమంత్రి దేశంలో ఎవ్వరూ లేరని, ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదని చెప్పుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డి, అసలు ఎందుకు ఢిల్లీకి వెళ్ళారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీకి వెళ్లకుండా తెలంగాణలోనే ఉండి పరిపాలన చేసి తన నిబద్ధతను చాటుకోవాలని సూచించారు. ధనిక రాష్ట్రాన్ని పట్టుకుని సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు అడ్డగోలుగా మాట్లాడుతున్నారో తెలియదన్నారు. తెలంగాణ రాష్ట్ర అప్పులు కేవలం రూ 2,70 వేల కోట్లు మాత్రమేనని కేంద్రం స్పష్టం చేసినప్పటికీ, సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం రూ. 6 , రూ 7, రూ 8 లక్షల కోట్లు అంటూ రోజుకొక మాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేవలం ఒక్క రాష్ట్ర రైతాంగానికే లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఎగ్గొట్టిందని, రైతు బంధు ఇవ్వకుండా, సంపూర్ణ రుణ హామీని అమలు చేయకుండా, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తామని చెప్పిన ఆర్థిక సహాయం చేయకుండా పూర్తిగా లక్షా 13 వేల కోట్ల రూపాయలను ఎగ్గొట్టారని వివరించారు. సిఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో మద్య పానాన్ని నిషేధించాలని సూచించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా రాష్ట్రం గురించి మాట్లాడటం, రాష్ట్ర ప్రజల ఆత్మస్థైర్యాన్ని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడవద్దని సిఎంకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

# రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ విడతలో 26.50 లక్షల ఎకరాల సాగుభూమికి రైతుభరోసా సాయం అందినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విడతల వారీగా నిధులను విడుదల చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంత్రి వివరాల ప్రకారం, తొలి విడతలో 2 ఎకరాల వరకు భూమి కలిగిన 44.27 లక్షల మంది రైతులకు రూ.2,482.02 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో 2 నుంచి 3 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు నిధులు జమ చేయడంతో, ఇప్పటివరకు 54.96 లక్షల మంది రైతులకు మొత్తం రూ.4,072.04 కోట్ల రైతుభరోసా సాయం అందినట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా సాయం చేరేలా చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.





# వార్షికోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)


ఏంగెల్స్ విగ్రహాలు, విప్లవపోరాటకాలంనాటి మహానేత చిత్రాలు, వారి పోరాట ఘట్టాలు వంటివన్నీ వందలమంది సందర్శకులను ఆకట్టుకున్నాయి. షాంఘైలోని చైనా కమ్యూనిస్టుపార్టీ మొదటి జాతీయ కాంగ్రెస్ స్మారక మందిరంలో పార్టీ 105వ వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరణ తర్వాత పార్టీ చరిత్రను తెలియజేయడంతోపాటు పార్టీ ఇచ్చిన స్ఫూర్తి గాథల ఉపన్యాసాలు కూడా నిర్వహించారు. చైనా కమ్యూనిస్టుపార్టీలో మొట్టమొదటి సభ్యులు హె షుహెంగ్, డాంగ్ బివు, చెన్ టాన్‌క్యూల చిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ ముగ్గురు సభ్యులు 1921లో జరిగిన మొదటి సిపిసి జాతీయ కాంగ్రెస్‌కు ప్రతినిధులుగా హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్‌ను మంగళవారం ప్రారంభించారు.


కాలానికీ ప్రదేశానికి అతీతంగా చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రతి ఖండానికీ విస్తరించి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని డాక్టర్ అలవీ షాబాన్ స్వాబరీ పేర్కొన్నారు. 2.537 మిలియన్లమంది విద్యార్థులు కూడా పార్టీ సభ్యులుగా ఉన్నారు.ఇదిలా ఉండగా, 105వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యత గణాంకాలను కూడా విడుదల చేశారు. చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 11 కోట్లకు (101 మిలియన్లు) చేరుకుంది. వీరిలో రైతులు, జాలరులు 26.068 మిలియన్లమంది సభ్యులుగా ఉన్నారు. 6.718 మిలియన్ల నైపుణ్యంగల కార్మికులు సభ్యులుగా ఉన్నారు. వృత్తినిపుణులు, సాంకేతిక నిపుణులు, వ్యాపారులు, ప్రభుత్వ సంస్థలు, సోషల్ ఆర్గనైజేషన్స్‌కు చెందినవారు 16.692 మిలియన్ల మంది సభ్యులుగా ఉన్నారు.

ఖచ్చితమైన గణాంకాలు చెప్పాలంటే, 2025 డిసెంబరు 31వ తేదీ నాటికి చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 101.286 మిలియన్లుగా నమోదైంది. 2024 నుండి చూసినప్పుడు ఈ సభ్యత్వం అభివృద్ధి ఏడాదికాలంలో 1.015 (ఒకశాతం) మిలియన్లు వృద్ధి సాధించింది. 2025 చివరి నాటికి ప్రైమరీ లెవెల్ ఆర్గనైజేషన్స్‌లో 5.431 మిలియన్ల సభ్యత్వం నమోదైంది. ఏడాది కాలంలో ఈ సభ్యత్వం 3.4 వృద్ధి సాధించింది. ఇక కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం చూస్తే 30 ఏళ్ళ లోపువయసు గల వారు 12.094 మిలియన్ల మంది ఉన్నారు. 31–35 మధ్య వయస్కులు 10.115 మిలియన్లు, 36–40 మధ్య వయసుగలవారు 12.191 మిలియన్లు, 41–45 మధ్య వయసుగలవారు 9.927 మిలియన్లు, 46–50 మధ్య వయసుగలవారు 9.047 మిలియన్లు, 51–56 మధ్య వయసులో ఉన్నవారు 9.46 మిలియన్లు, 56 –60 మధ్య వయస్కులు 8.538 మిలియన్లు, 61ఏళ్ళు వయసు పైబడిన పార్టీ సభ్యులు 29.914 మిలియన్లు చైనాలో ఉన్నారని సిపిసి విడుదల చేసిన గణాంకాలు పేర్కొన్నాయి.









Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com